



గురువులు


ఆదిశంకరాచార్య

ఆదిశంకరుల ప్రకరణాలు









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం మహానుభావులైన **తెలుగు భక్తి** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **తెలుగు భక్తి** వారి వెబ్ సైట్: http://www.telugubhakti.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

తెలుగు భక్తి వారి వెబ్ సైట్:

http://www.telugubhakti.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014



Sankara Vaangmayamu

Sri Sri Sri Bhagawaan Aadi Sankaraachaarya

Prakaranaalu

Introduction given by



Sri B Nageswara Singh Garu

Meanings written by



Sri Bhagavathula Sreenivasa Rao Garu

Prakaranas

Anathmasri Vigarhana
Atma Pooja
Atma Shatkam
Bhaja Govindam
Brahma Jnanavali Mala
Ekasloka Prakaranam
Gurvastakam
Hastamalakam
Kaupeena Panchakam
Kevaloham
Laghu Vakya Vritti
Maya Panchakam
Manisha Panchakam
Niranjanastakam
Nirvanastakam
Nirvana Dasakam
Nirvana Manjari
Prasnottarimanimala
Pratahsmaranam
Sadhana Panchakam
Saaratatvoapdesa
Swaroopaanusandaanam
Tattva Bodha
Upadesapanchakam
Vaakya Vritti
Vedanta Dimdima I
Vedanta Dimdima II
Vedanta Dimdima III
Vedanta Dimdima IV
Vedanta Dimdima V
Vedanta Dimdima VI
Vedanta Dimdima VII
Vedanta Dimdima VIII
Vedanta Dimdima IX
Vignana Nouka

అనాత్మశ్రీ విగర్హణ ప్రకరణమ్

లబ్ధావిద్యా రాజమాన్యా తతః కిం

ప్రాప్తా సంపత్ ప్రాభవాఢ్యా తతః కిమ్,

భుక్తా నారీసుందరాంగీ తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్కృతోఽభూత్. 1

రాచమర్యదలుపొందే విధ్య లభించింది, ఫలమేమి? ప్రభుశక్తితో కూడిన సంపదను పొందినను ఫలమేమి? సుందరాంగితో భోగము సంభవించినను ఫలములేదు? ఆత్మసాక్షాత్కారము లభించనప్పుడు ఇవన్నీ వ్యర్థములే.

కేయూరాద్యైర్భూషితో వా తతః కిం

కౌశేయాద్యైరావృతో వా తతః కిమ్,

తృప్తో మిష్టాన్నాదినా వా తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్క ృతోఽభూత్. 2

ఆత్మసాక్షాత్కారము లభించనప్పుడు, కేయూరాది అలంకాభూషితుడైనను, పట్టుపీతాంభరములు కట్టినా, మధురాన్నాదులను భుజించినా ఏమి ఫలమేమి?

దృష్టా నానా చారుదేశా స్తతః కిం

పుష్టాశ్చేష్టా బంధువర్గాస్తతః కిమ్,

నష్టం దారిద్ర్యాదిదుఃఖం తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్క ృతోఽభూత్. 3

మనోహరమగు అనేక దేశములను ధర్శించాడు. ప్రియబంధువులను పోషించాడు. దారిద్ర్యమును రూపుమాపాడు. ఆత్మసాక్షాత్కారము లభించనప్పుడు అన్నీ వ్యర్థములే.

స్నాతం తీర్థే జహ్ను జాదౌతతః కిం

దానం దత్తం ద్వ్యష్టసంఖ్యం తతఃకిమ్,

జప్తా మన్త్రాః కోటిశో వా తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్క ృతోఽభూత్. 4

ఎవరికి ఆత్మస్వరూపము అవగతమవలేదో, అతడు గంగాతీర్థముల స్నానమాడినా, షోడశదానముల నొనర్చినా, కోటిమంత్రజపమాచరించినా ఫలములేదు.

గోత్రం సమ్యగ్ భూషితం వా తతః కిం

గాత్రం భస్మాచ్ఛాదితం వా తతఃకిమ్,

రుద్రాక్షాదిః సుధృతో వా తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్కృతో௨భూత్. 5

మంచి వంశమున పుట్టినా, నిత్యం కంఠమునకు విభూతి పూసినా, రుద్రాక్షలు చక్కగా ధరించినా ఆత్మానుభవము కానియెడల ఫలమేమి?

అన్నైర్విప్రాస్తర్పితా వా తతః కిం

య జ్ఞైర్దేవాస్తోషితా వా తతః కిమ్,

కీర్త్యా వ్యాప్తాః సర్వలోకాస్తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్కృతో௨భూత్. 6

ఆత్మసాక్షాత్కారమునందనివాడు బ్రాహ్మణలను అన్నపానాదులతో తృప్తిపరిచినా, యజ్ఞ యాగాదులతో దేవతలను ప్రీతినొందిచినా, సర్వలోకములందు కీర్తి వ్యాపింజేసికొన్నా ఫలములేదు?

కాయః క్లిష్టశ్చోపవాసై స్తతః కిం

లబ్ధాః పుత్రాః స్వీయపత్న్యాస్తతః కిమ్,

ప్రాణాయామః సాధితో వా తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్కృతో௨భూత్. 7

ఆత్మసాక్షాత్కారమునందనివాడు, ఉపవాసములు చేసినా, కాయక్లేశమొనర్చినా, స్వభార్యవలన పుత్రులను బడసినా, ప్రాణయామమును సాధించినా లాభమేమి?

యుద్ధే శత్రుర్నిర్జితో వా తతః కిం

భూయో మిత్రైః పూరితో వా తతః కిమ్,

యోగైః ప్రాప్తాః సిద్ధయో వా తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్కృతోఽభూత్. 8

ఆత్మసాక్షాత్కారమునందనివాడు, యుద్ధములో శత్రువులను సంహరించినా, మిత్రులతో నిండియున్నను, యొగసిద్ధులను పొందినా లాభమేమి?

అబ్ధిః పద్భ్యాంలంఘితో వా తతః కిం
వాయుః కుంభే స్థాపితో వా తతః కిమ్,
మేరుః పాణావుద్ధృతో వా తతః కిం
యేన స్వాత్మానైవ సాక్షాత్కృతోఽభూత్. 9

సముద్రమును అడుగులతో దాటినా, వాయువును కుంభిచినా మేరుపర్వతమును చేతితో నెత్తినా ఆత్మసాక్షాత్కారము లభ్యముకానియెడల లాభమేమి?

క్ష్వేళః పీతో దుగ్ధవద్ వా తతః కిం
వహ్నిర్జగ్ధో లాజవద్ వా తతః కిమ్,
ప్రాప్తశ్చారః పక్షివత్ ఖే తతః కిం
యేన స్వాత్మానైవ సాక్షాత్కృతోఽభూత్. 10

విషమును పాలవలె త్రాగగలడు, నిప్పులను పేలాలవలే తినగలడు. పక్షివలె ఆకాశమున సంచరించగలడు, అంజనాదుల వలన ధననిక్షేపములు సమకూర్చుకోగలడు, ఆత్మసాక్షాత్కారము మాత్రము కలుగలేదు లాభమేమి.

బద్ధాః సమ్యక్ పావకాద్యాస్తతః కిం
సాక్షాద్ విద్ధా లోహవర్యాస్తతః కిమ్,
లబ్ధో నిక్షేపోఽఞ్జనాద్యైస్తతః కిం
యేన స్వాత్మానైవ సాక్షాత్కృతోఽభూత్. 11

అగ్న్యాదులను లోబరచుకొనిను, సుదృఢలోహములను విరచినను, అంజనాదులవలన ధననిక్షేపములను బడసినను, ఆత్మసాక్షాత్కార లేకుండినచో ఇవన్నియు వ్యర్థములు.

భూపేన్ద్రత్వం ప్రాప్తముర్వ్యాం తతః కిం

దేవేన్ద్రత్వం చోపలబ్ధం తతః కిం,

మునీన్ద్రత్వం చోపలబ్ధం తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్క్ృతోఽభూత్. 12

ఆత్మసాక్షాత్కారముకానప్పుడు, భూతలమందు చక్రవర్తిత్వం, సర్గమందు దేవేంద్రత్వం, వన మందు యతీంద్రత్వము లభించినా ఫలములేదు?

మన్త్రైః సర్వః స్తమ్భితో వా తతః కిం

బాణైర్లక్ష్యో భేదితో వా తతః కిమ్,

కాలాజ్ఞానం చాపి లబ్ధం తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్క్ృతోఽభూత్. 13

మంత్రశక్తితో సమస్తము స్తంభింపచేసినా, బాణములతో లక్ష్యమును భేధించినను, కాలజ్ఞాన మును బడసినను ఆత్మసాక్షాత్కారమొక్కటిలేకుండినచో మిగిలివన్ని వృధా.

కామాతంకః ఖణ్డితో వా తతః కిం

కోపావేశః కుణ్ఠితో వా తతః కిమ్,

లోభాశ్లేషో వర్జితో వా తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్క్ృతోఽభూత్. 14

కామావేశము ఖండింపబడినది. కోపావేశము కుంటుబడింది. లోభమోహాలు మాటుమాయమయ్యాయి. అయిననూ ఆత్మసాక్షాత్కారము కాలేదు ఫలితమేమి?

మోహధ్వాన్తః పేషితో వా తతః కిం

జాతో భూమౌ నిర్మదో వా తతః కిమ్,

మాత్సర్యార్తి ర్మీలితా వా తతః కిం

యేన స్వాత్మానైవ సాక్షాత్క్ృతోఽభూత్. 15

మోహాంధకారము పారద్రోలబడింది. ఇలలో గర్వరహితుడయ్యాడు. మాత్సర్యపీడ మాయ మయింది. అయిననూ ఆత్మసాక్షాత్కారము కాలేదు ఫలితమేమి?

ధాతుర్లోకః సాధితో వా తతః కిం

విష్ణోర్లోకో వీక్షితో వా తతః కిమ్,

శమ్భోర్లోకః శాసితో వా తతః కిం

యేన స్వాత్మా నైవ సాక్షాత్కృతోऽభూత్. 16

బ్రహ్మలోకముసాధించినా, విష్ణులోకము వీక్షించినా, శివాలోకమును శాసించగలిగినా, ఆత్మసాక్షాత్కారము కాలేదు ఫలితమేమి?

యస్యేదం హృదయే సమ్యగనాత్మశ్రీవిగర్హణమ్,

సదోదేతి స ఏవాత్మసాక్షాత్కారస్య భాజనమ్. 17

ఎవరి హృదయమందు పరిపూర్ణముగా ఈ విధమైన అనాత్మవస్తుసౌందర్యనింద సదా జరుగుతుందో అతడే ఆత్మసాక్షాత్కారమునకు అర్హుడు.

అన్యేతు మాయిక జగత్ భ్రాన్తివ్యామోహమోహితాః

న తేషాం జాయతే క్యాపి స్వాత్మసాక్షాత్కృతిర్భువి. 18

మిగిలినవారు జగత్ బ్రాంతి అనే వ్యామోహమును మోహించుచున్నారు. అట్టివారికి ఆత్మసాక్షాత్కారము సంభవించదు.

ఇతి శ్రీశంకర భగవత్పూజ్యపాదవిరచిత అనాత్మశ్రీవిగర్హణ ప్రకరణమ్.

ఆ త్మ పూ జా
(వా, ప రా పూ జా)

అఖండే సచ్చిదానందే నిర్వికల్పైకరూపిణి,
స్థితే ఽ ద్వితీయభావేఽ స్మిఁకథం పూజా విధీయతే. 1

అఖండము, సచ్చిదానందము, నిర్వికల్పము, ఏకరూపియు, అద్వితీయమునగు సచ్చిదానంద పరబ్రహ్మను పూజించడమెలా?

పూర్ణ స్యావాహనం కుత్ర సర్వాధారస్య చాసనమ్,
స్వచ్ఛస్య పాద్యమర్ఘ్యం చ శుద్ధస్యాచమనం కుతః. 2

సంపూర్ణవస్తువుకు స్వాగతంపలకడమెట్లా? సర్వాధారమైన దానికి ఆసనం ఎలా సమకూర్చడం? నిర్మలమైనదానికి అర్ఘ్య పాదములెందుకు, నిత్యశుద్ధమైన బ్రహ్మపధార్ధనముకు ఆచమన మెందుకు?

నిర్మలస్య కుతః స్నానం వస్త్రం విశ్వోదరస్య చ,
అగోత్రస్య త్వవర్ణస్య కుతస్తస్యోపవీతకమ్. 3

నిర్మలం, పునీతమైనదానికి స్నానమెందుకు? విశ్వమే ఉదర ముగా వున్న వానికి వస్త్రమెలా యివ్వగలం? గోత్రమూ, కులమూ లేని వానికి ఉపవీతమెందుకు?

నిర్లేపస్య కుతో గన్ధః పుష్పం నిర్వాసనస్య చ,
నిర్విశేషస్య కా భూషా కోలాంకారో నిరాకృతేః. 4

నిర్లేపునకు గంధమెలా అలమగలము? గంధమేలేనివానికి పుష్పాలెందుకు? నిర్విశేషునకు ఆభరణాలెందుకు? నిరాకారునకు అలంకారములెలా చేయగలం?

నిరంజనస్య కిం ధూపైర్దీపై ర్వా సర్వసాక్షిణః,
నిజానందైకతృప్తస్య నైవేద్యం కిం భవేదిహ. 5
నిరంజనునకు ధూపమెందుకు? సర్వసాక్షికి దీపమేమిటి? నిజానందతృపప్తునకు నైవేద్యమా?

విశ్వానందయితు స్తస్య కిం తాంబూలం ప్రకల్ప్యతే,
స్వయంప్రకాశచిద్రూపోయోఽ సావర్కాదిభాసకః. 6

సమస్త విశ్వానికి ఆనందానిచ్చే వానికి తాంబులమిచ్చి యేమి సంతోషింప చేయగలము? స్వయంప్రకాశచిద్రూపునికి, సూర్యచంద్రులను ప్రకాశింపచేయువానికి హారతేమిటి?

ప్రదక్షిణా హ్యనంతస్య హ్యద్వయస్య కుతో నతిః,
వేదవాక్యైక వేద్యస్య కుతః స్తోత్రం విధీయతే. 7

అంతములేని వానికెలా ప్రదక్షిణ చేయడం? అద్వయునకు ప్రణామమెలా చేయడం? వేదవేద్యుని ఏ స్తోత్రంతో కొనియాడగలం?

స్వయం ప్రకాశమానస్య కుతో నీరాజనం విభోః
అంతర్బహిశ్చ పూర్ణస్య కథముద్వాసనం భవేత్. 8
స్వయంప్రకాశునకు నీరాజనమెట్లు సమర్పించగలము? లోపల,

వెలుపల అంతటనిండిన వానికి ఉద్వాసనమేమిటి?

ఏవమేవ పరాపూజా సర్వావస్థాసు సర్వదా,
ఏకబుద్ధ్యా తు దేవేశే విధేయా బ్రహ్మవిత్తమైః. 9

బ్రహ్మజ్ఞానము తెలిసినవారీవిధముగా సర్వదా సర్వావస్థ లందు పరమేశ్వరుని పరా పూజచేయతగును.

దేహో దేవాలయః ప్రోక్తో జీవో దేవః సదాశివః,
త్యజేదజ్ఞాననిర్మాల్యం సోఽహంభావేన పూజయేత్. 10

శరీరమే దేవాలయము, జీవుడే శివుడు. అజ్ఞాన నిర్మాల్య మును తొలగించి సోహంభావపూజలో మగ్నముకావలెను.

తుభ్యం మహ్యమనన్తాయ మహ్యం తుభ్యంశివాత్మనే,
నమో దేవాదిదేవాయ పరాయ పరమాత్మనే. 11

నీవూ, నేనూ అనంతస్వరూపులమే, మనమిద్దరం శివస్వరూప లమే. దేవాది దేవుడు, శ్రేష్టుడగు పరమాత్మకునమస్కారము.

యోగీ దేహాభిమానీ స్యాద్ భోగీ కర్మణి తత్పరః,
జ్ఞానీ మోక్షాభిలాషీ చ తత్త్వజ్ఞే నాభిమానితా. 12

యోగి దేహాబిమానియగును. భోగి కర్మతత్పరుడగును. జ్ఞాని మోక్షగామి యగును.

కిం కరోమిక్వ గచ్ఛామి కిం గృహ్ణామి త్యజామి కిమ్
ఆత్మనా పూరితం సర్వం మహాకల్పాంబునా యథా. 13

మహా ప్రళయములోని జలము వలే సర్వము ఆత్మతో నిండి వున్నది. ఎక్కడికి వెళతారు? దేనిని త్యజిస్తారు.

ఆత్మాత్వం గిరిజా మతిః సహచరాఃప్రాణాః శరీరంగృహం
పూజా తే వివిధోపభోగరచనా నిద్రా సమాధిస్థితిః, 14

నీవే ఆత్మవు, గిరిజ బుద్ధి, పంచప్రాణములు నీ సహచరులు. శరీరమే నీ గృహం. భోగములే నీపూజ. నిద్రయే సమాధి.

సంచారస్తు పదోః ప్రదక్షిణవిధిః స్తోత్రాణి సర్వా గిరో
యద్యద్కర్మ కరోమితత్తదఖిలం శంభోతవారాధనమ్. 15

సంచారమే ప్రదక్షిణలు. నేనొర్చే ప్రతికార్యమూ నీ ఆరాధనగా స్వీకరించు స్వామీ!

ఇతి శ్రీశంకరభగవత్పూజ్యపాద విరచితా ఆత్మపూజా

ఆత్మషట్కమ్

(ఆత్మపఞ్చకమ్, అద్వైతపఞ్చకమ్, నిర్వాణపఞ్చకమ్)

నాహం దేహో నేన్ద్రియాణ్యన్తరఙ్గః

నాహంకారః ప్రాణవర్గో న బుద్ధిః,

దారాపత్య క్షేత్ర విత్తాదిదూరః

సాక్షీ నిత్యః ప్రత్యగాత్మా శివోఽహమ్. 1

రజ్జ్వజ్ఞానాద్ భాతి రజ్జౌ యథాఽహిః

స్వాత్మాజ్ఞానాదాత్మనో జీవభావః,

ఆప్తోక్త్యాఽహిభ్రాన్తినాశే స రజ్జుః

జీవో నాహం దేశికోక్త్యా శివోఽహమ్, 2

మత్తోనాన్యత్ కించిదత్రాస్తి విశ్వం

సత్యం బాహ్యం వస్తుమాయోపక్లుప్తమ్,

ఆదర్శాన్తర్భాసమానస్య తుల్యం

మయ్యద్వైతే భాతి తస్మాచ్ఛివోఽహమ్.3

ఆభాతీదం విశ్వమాత్మన్యసత్యం

సత్యజ్ఞానానన్దరూపే విమోహాత్,

నిద్రామోహాత్ స్వప్నవత్ తన్న సత్యం

శుద్ధః పూర్ణో నిత్య ఏకః శివోఽహమ్. 4

నాహం జాతో న ప్రవృద్ధో న నష్టో

దేహస్యోక్తాః ప్రాకృతాః సర్వధర్మాః,

కర్తృ త్వాదిశ్చిన్మయస్యాస్తి నాహం

కారస్యైవ హ్యాత్మనో మే శివోఽహమ్. 5

నాహం దేహో జన్మమృత్యుః కుతో మే

నాహం ప్రాణో క్షుత్పిపాసా కుతో మే

నాహం చిత్తం శోకమోహౌ కుతో మే

నాహం కర్తా బన్ధమోక్షౌ కుతోమే. 6

ఇతి శ్రీశంకరభగవత్పూజ్యపాదవిరచిత ఆత్మషట్కమ్.

నేను శరీరము,ఇంద్రియములు,అంతరంగము (అనగా అహంకారము, పంచప్రాణములు మరియు బుద్ధి), పుత్ర, కళత్ర, క్షేత్ర, విత్తములు కాను. నేను సర్వసాక్షిని, నిత్యుడను, ప్రత్యక్కును శివస్వరూపుడనని తెలిసికొంటిని.

త్రాడు పాముగా గోచరించినట్లుగా స్వాత్మాజ్ఞానమువలననే జీవభావము కలుగుచున్నది. ఆప్తులైనవారి బోధవల్ల సర్పభ్రాంతితొలగి త్రాడు త్రాడుగా కనపడుచున్నది. ఈ మాదిరిగా సద్గురూపదేశము వల్ల నేను జీవుడనుకానని శివుడనని తెలుసుకొంటిని.

ఈ విశ్వములో నాకన్నభిన్నమైనదేది లేదు.బాహ్యవస్తువులు అద్దములో ప్రతిబింబితమైనట్లుగా, సత్యము మాయచే ఆవరించబడి అద్వైతరూపుడనగు నాయందు ప్రకాశించుచున్నది. కనుక నేనే శివుడను.

నిద్రయందు అజ్ఞానముచే స్వప్నవస్తువు నిజమైనదిగా కనిపించుచున్నది.సత్యజ్ఞానానందరూపుడనగు నాయందు అజ్ఞానప్రభావమువల్ల ఈ జగత్తు గోచరించుచున్నది. ఇది కేవలము మిథ్య. నేను నిత్యుడను,శుద్ధుడను, పూర్ణుడను, అద్వితీయుడను, శివస్వరూపుడను.

చావు, పుట్టుక, పెరుగుదల అనునవి నాకు లేవు. ఇవి ప్రకృతివలన ఏర్పడిన శారీరకధర్మములు మాత్రమే. చిన్మయుడనైన నాకు కర్తృత్వ భోక్తృత్వములు లేవు. ఇవి అహం వృత్తులు. నేను శివస్వరూపుడను.

నేను శరీరమునుకానప్పుడు జనన మరణములు నాకెందుకుంటాయి? నేను ప్రాణమును కానప్పుడు నాకు ఆకలిదప్పులెందుకుంటాయి? నేను చిత్తమునుకానప్పుడు శోకమోహములు నాకెందుకుంటాయి? నేను కర్తను కానప్పుడు నాకు బంధములేదు, మోక్షమూలేదు.

ఇది ఆత్మషట్కము

***

భజగోవింద స్తోత్రమ్

భజ గోవిందం భజ గోవిందం గోవిందం భజ మూఢమతే !

సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షతి డుకృజఞ్ కరణే . ॥భజ॥ 1

అగ్రే వహ్నిః పృష్ఠే భానూ రాత్రౌ చిబుకసమర్పిత జానుః,

కరతల భిక్షా తరుతలవాసః తదపి న ముంచత్యాశాపాశః. ॥భజ॥ 2

యావద్విత్తోపార్జనసక్తః తావన్నిజపరివారో రక్తః,

పశ్చాజ్జీవతి జర్జరదేహే వార్తాం కో ఽ పి న పృచ్ఛతి గేహే. ॥భజ॥ 3

జటిలో ముండీ లుంచితకేశః కాషాయాంబరబహుకృతవేషః,

పశ్యన్నపి చ నపశ్యతి మూఢో హ్యుదరనిమిత్తం బహుకృతవేషః ॥భజ॥ 4

భగవద్గీతా కించిదధీతా గంగాజలలవ కణికా పీతా,

సకృదపి యేన మురారిసమర్చా క్రియతే తస్య యమేన న చర్చా. ॥భజ॥ 5

దినమపి రజనీ సాయం ప్రాతః శిశిరవసంతౌ పునరాయాతః,

కాలః క్రీడతి గచ్ఛత్యాయుః తదపి న ముంచత్యాశావాయుః. ॥భజ॥ 6

అంగం గళితం పలితం ముండం దశనవిహీనం జాతం తుండమ్,

వృద్ధో యాతి గృహీత్వా దండం తదపి న ముంచత్యాశాపిండమ్. ॥భజ॥ 7

బాలస్తావత్ క్రీడాసక్తః తరుణస్తావత్ తరుణీసక్తః,

వృద్ధస్తావచ్చింతాసక్తః పరమే బ్రహ్మణి కో ఽ పి న సక్తః. ॥భజ॥ 8

పునరపి జననం పునరపి మరణం పునరపి జననీజఠరే శయనమ్,

ఇహ సంసారే ఖలు దుస్తారే కృపయాపారే పాహి మురారే! ॥భజ॥ 9

పునరపి రజనీ పునరపి దివసః పునరపి పక్షః పునరపి మాసః,

పునరప్యయనం పునరపి వర్షం తదపి నముంచత్యాశామర్షమ్. ॥భజ॥ 10

వయసి గతే కః కామవికారః శుష్కే నీరే కః కాసారః,

క్షీణే విత్తే కః పరివారో జ్ఞాతే తత్త్వే కః సంసారః ॥భజ॥ 11

నారీస్తనభరనాభీదేశం దృష్ట్వా మా గా మోహావేశమ్,

ఏతన్మాంసవసాదివికారం మనసి విచింతయ వారం వారమ్. ॥భజ॥ 12

కస్త్వం కో హం కుత ఆయాతః కా మే జననీ కో మే తాతః,

ఇతి పరిభావయ సర్వమసారం విశ్వం త్యక్త్వా స్వప్నవిచారమ్. ॥భజ॥ 13

గేయం గీతానామసహస్రం ధ్యేయం శ్రీపతిరూప మజస్రమ్,

నేయం సజ్జన సంగే చిత్తం దేయం దీన జనాయ చ విత్తమ్. ॥భజ॥ 14

యావత్ పవనో నివసతి దేహే తావత్ పృచ్ఛతి కుశలం గేహే,

గతవతి వాయౌ దేహాపాయే భార్యా బిభ్యతి తస్మిన్ కాయే. ॥భజ॥ 15

సుఖతః క్రియతే రామాభోగః పశ్చాద్ధన్త! శరీరే రోగః

యద్యపి లోకే మరణం శరణం తదపి న ముంచతి పాపాచరణమ్. ॥భజ॥ 16

రథ్యాచర్పట విరచితకంథః పుణ్యాపుణ్యవివర్జిత పంథః

నా హం న త్వం నా యం లోకః తదపి కిమర్థం క్రియతే శోకః. ॥భజ॥ 17

కురుతే గంగాసాగరగమనం వ్రతపరిపాలనమథవాదానమ్,

జ్ఞానవిహీనః సర్వమతేన ముక్తిం న భజతి జన్మశతేన. ॥భజ॥ 18

మూఢ! జహీహి ధనాగమతృష్ణాం కురు సద్బుద్ధిం మనసి వితృష్ణామ్,

యల్లభసే నిజకర్మోపాత్తం విత్తం తేన వినోదయ చిత్తమ్. ॥భజ॥ 19

అర్థమనర్థం భావయ నిత్యం నాస్తి తతస్సుఖలేశః సత్యమ్,

పుత్రాదపి ధనభాజాం భీతిః సర్వత్రైషా విహితా రీతిః. ॥భజ॥ 20

కా తే కాంతా కస్తే పుత్రః సంసారో యమతీవ విచిత్రః,

కస్య త్వం కః కుత ఆయాతః తత్త్వం చింతయ యదిదం భ్రాతః. ॥భజ॥ 21

మా కురు ధనజనయౌవనగర్వం హరతి నిమేషాత్ కాలః సర్వమ్,

మాయామయమిదమఖిలం హిత్వా బ్రహ్మపదం త్వం ప్రవిశ విదిత్వా. ॥భజ॥ 22

కామం క్రోధం లోభం మోహం త్యక్త్వాత్మానం భావయ కో హమ్,

ఆత్మజ్ఞానవిహీనా మూఢాః తే పచ్యంతే నరకనిగూఢాః. ॥భజ॥ 23

సురమందిర తరుమూలనివాసః శయ్యాభూతల మజినం వాసః,

సర్వపరిగ్రహభోగత్యాగః కస్య సుఖం న కరోతి విరాగః. ॥భజ॥ 24

శత్రౌ మిత్రే పుత్రే బంధౌ మా కురు యత్నం విగ్రహ సంధౌ,

భవ సమచిత్తః సర్వత్ర త్వం వాంఛస్యచిరాద్యది విష్ణుత్వమ్. ॥భజ॥ 25

త్వయి మయి చాన్యత్రైకో విష్ణుః వ్యర్థం కుప్యసి మయ్యసహిష్ణుః,

సర్వస్మిన్నపి పశ్యాత్మానం సర్వత్రోత్సృజ భేదజ్ఞానమ్. ॥భజ॥ 26

ప్రాణాయామం ప్రత్యాహారం, నిత్యానిత్య వివేక విచారమ్,

జాప్యసమేత సమాధి విధానం, కుర్వవధానం మహదవధానమ్. ॥భజ॥ 27

నళినీదళగతసలిలం తరళం తద్వజ్జీవితమతిశయచపలమ్,

విద్ధి వ్యాధ్యభిమానగ్రస్తం లోకం శోకహతం చ సమస్తమ్. ॥భజ॥ 28

కా తే ష్టాదశదేశే చింతా వాతుల కిం తవ నాస్తి నియంతా,

యస్త్వాం హస్తే సుదృఢనిబద్ధం భోధయతి ప్రభవాది విరుద్ధమ్. ॥భజ॥ 29

గురుచరణాంబుజనిర్భరభక్తః సంసారాదచిరాద్భవముక్తః,

సేంద్రియమానసనియమాదేవం ద్రక్ష్యసి నిజహృదయస్థం దేవమ్. ॥భజ॥ 30

ఇతి శ్రీమచ్ఛంకరాచార్య విరచితం భజగోవిందస్తోత్రం సంపూర్ణమ్

బ్రహ్మ జ్ఞానావలీమాలా

1. సకృత్, శ్రవణమాత్రేణ బ్రహ్మజ్ఞానం యతోభవేత్

బ్రహ్మజ్ఞానావలీమాలా సర్వేషాం ముక్తి సిద్ధమే ।

బ్రహ్మజ్ఞానమును వినిపించుట మాత్రమునే మోక్షసిద్ధి కలిగించగల ఈ బ్రహ్మజ్ఞానావలీమాల చెప్పుచున్నాము.

2. అసంగోऽహం అసంగోऽహం అసంగోऽహం పునః పునః

సచ్చిదానందరూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

నేను ఎవరితోను, వేటితోను, ఎటువంటి సన్నిహితసంబంధ బాంధావ్యాలు లేని అసంగుడనని దృఢముగా మరల మరల చెప్పగలను. నేను సత్యనిత్య స్వరూపుడను, జ్ఞాన స్వరూపుడను, ఆనంద స్వరూపుడను, మార్పు, నాశము లేని ఆత్మస్వరూపుడను నేనే.

3. నిత్యశుద్ధవిముక్తః అహం నిరాకారః అహం అక్షరః

భూమానంద స్వరూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

నేను నిత్యశుద్ధుడను, నిత్యముక్తుడను, నిరాకారుడను, నాశనము లేని వాడిని, నిత్యానంద స్వరూపుడను, మార్పు, నాశము లేని ఆత్మస్వరూపుడను.

4. నిత్యః అహం నిరవధ్యః అహం నిరాకారహ అహం అచ్యుతః

పరమానంద రూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

నాకు దోషములూ లేవు, ఆకారమూ లేదు. అందుచే నాకు క్షీణించుట అనునది లేదు. నాది పరమానంద స్వరూపము . నేను మార్పు, నాశములేని ఆత్మ స్వరూపమును.

5. శుద్ధ చైతన్య రూపః అహం ఆత్మారామః అహం ఏవచ

అఖండానందరూపః అహం అహం ఏవ అహం అవ్యయః ॥

నేను శుద్ధ చైతన్య స్వరూపమును. ఆత్మారాముడను నేను. అఖండమైన ఆనంద స్వరూపము నాది. మార్పు, నాశములేని ఆనంద స్వరూపము నేను.

6. స్వయం ప్రకాశ రూపం అహం చిన్మయః అహం పరోऽస్మ్యహం

అద్వైతానంద రూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

నేను స్వయముగా ప్రకాశింపగలను. నేను జ్ఞానస్వరూపమును, పరమాత్మను. అద్వైతానంద రూపము నాది. మార్పు, నాశము లేని ఆత్మ స్వరూపమును నేను.

7. ప్రత్యక్ చైతన్యరూపః అహం శాంతః అహం ప్రకృతే పరః

శాశ్వత ఆనంద రూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

నేను ప్రత్యక్ - చైతన్య స్వరూపమైన అంతరాత్మను. నేను శాంత స్వరూపమును. ప్రకృతికి అతీతుడను, శాశ్వతమైనట్టి ఆనంద స్వరూపమును, మార్పు, నాశము లేని ఆత్మస్వరూపమును నేను.

8. తత్త్వాతీతః పరాత్మః అహం మధ్యాతీతః పరః శివః

మాయాతీతః పరం జ్యోతిః అహం ఏవ అహం అవ్యయః ॥

నేను తత్త్వాలకు అతీతుడను. పరాత్మను. మధ్యాతీతుడను అనగా శరీరాతీతుడగు పరమశివుడను. మాయతీతుడను. పరంజ్యోతి స్వరూపమును నేను.మార్పు నాశములేని ఆత్మ స్వరూపమును నేను.

9. నామరూప వ్యతీతః అహం చిదాకారః అహం అచ్యుతః

సుఖ ప్రకాశ రూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

నాకు నామరూపములు లేవు. జ్ఞానమూర్తిని నేను. నాకు క్షయము లేదు. సుఖ స్వరూపుడను, ప్రకాశ స్వరూపుడను. నేను మార్పు నాశములేని ఆత్మస్వరూపమును నేను.

10. మాయ తత్కార్యదేహాది మమ నాస్త్యేవ సర్వదా

స్వప్రకాశైక రూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

నేను మాయను కాదు. మాయ కార్యమైన దేహాదులనూ ఎన్నటికిని కాను. స్వప్రకాశమైన ఏకైక (అద్వైత) స్వరూపము నాది. మార్పు, నాశనము లేని ఆత్మస్వరూపమును నేను.

11. గుణత్రయ వ్యతీతః అహం బ్రహ్మాదీనాం చ సాక్షిః అహమ్

అనంతానంద రూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

సత్వరజస్తమో గుణాలకు నేను అతీతము. బ్రహ్మాది దేవతలకు కూడా సాక్షిని నేను. అనంతమైన ఆనంద స్వరూపము నాది. మార్పు, నాశములేని ఆత్మ స్వరూపమును నేను.

12. అంతర్యామి స్వరూపః అహం కూటస్థః సర్వగోऽస్మ్యహమ్

పరమాత్మ స్వరూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

నేను సర్వాంతర్యామిని,కూటస్థుడను(కూటస్థమునందు బ్రహ్మానుదర్శించువాడిని), స్వర్వగతుడను. పరమాత్మ స్వరూపుడను. మార్పు , నాశము లేని ఆత్మస్వరూపమును నేను.

13. ద్వందాది సాక్షిరూపః అహం అచలః అహం సనాతనః

సర్వసాక్షి స్వరూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

నేను ద్వందాదులకు సాక్షిని. (చలి వేడి, కోపము శాంతము మొదలగునవి) చల నము లేని స్థిరస్వరూపము నాది. సర్వమునకు సాక్షిని నేను. మార్పు నాశము లేని ఆత్మ స్వరూపమును నేను.

14. ప్రజ్ఞాన ఘన ఏవ అహం విజ్ఞాన ఘన ఏవచ

అకర్తాహం అభోక్తాహం అహం ఏవ అహం అవ్యయః ॥

ప్రజ్ఞాన ఘనమూ, విజ్ఞాన ఘనమూ నేను, అనగా పరబ్రహ్మ స్వరూపమును నేను. కర్తనుగాని భోక్తను గాని కాను నేను. మార్పు నాశము లేని ఆత్మస్వరూపమును నేను.

15. నిరాధార స్వరూపః అహం సర్వధారః అహమ్ ఏవచ

ఆప్తకామ స్వరూపః అహం, అహం ఏవ అహం అవ్యయః ॥

నిరాధార స్వరూపమైన నేను సర్వమునకు ఆధార భూతమును. ఆప్తకామ స్వరూపు డను కూడా. మార్పు, నాశము లేని ఆత్మస్వరూపమును నేను.

16. తాపత్రయ వినిర్ముక్తః దేహత్రయ విలక్షణః

అవస్థాత్రయ సాక్షి అస్మిచ అహం ఏవ అహం అవ్యయః ॥

సంసారాది తాపత్రయములనుండి విముక్తుడను. స్థూలసూక్ష్మకారణ శరీర త్రయ ములకు భిన్నమైనట్టి నేను, జాగ్రత్, సుషుప్తి, స్వప్న అవస్థలు మూడింటికిని సాక్షిని మార్పు నాశములేని ఆత్మస్వరూపమును నేను.

17. దృగ్ దృశ్యౌ ద్వౌ పదార్థౌః స్తః పరస్పర విలక్షణౌః
దృగ్ బ్రహ్మ దృశ్యం మాయేతి సర్వవేదాంత డిండి మః ॥

దృక్ దృశ్య మను రెండు పరస్పర విరుద్ధ పదార్థములు కలవు. దృక్ అనగా చూచునది. అదే బ్రహ్మచైతన్యము, దృశ్యమనగా చూడబడునది, అదేమాయ, ఇదే వేదాంతముఘోషించునది.

18. అహం సాక్షి ఇతి యోవిద్యాద్ వివిచ్చేవం పునః పునః
స ఏవ ముక్తః స విద్వాన్ ఇతి వేదాంత డిండిమః ॥

నేను సాక్షి స్వరూపమును అనే జ్ఞానమును మరల మరల మనస్సునందు గ్రహించుకొనిన వాడు, జ్ఞాననిష్ఠ పొందినవాడు, వాడే విద్వాంసుడు, అతడే ముక్తుడు అని వేదాంతము ఘోషించుచున్నది

19. ఘటకుడ్యాదికం సర్వం మృత్తికా మాత్రమేవ చ
తద్వద్ బ్రహ్మ జగత్ సర్వం ఇతి వేదాంత డిండిమః ॥

కుండ, మట్టి గోడల అసలు రూపము మట్టియే. అదే విధముగా సర్వజగత్తు యొక్క నిజస్వరూపము బ్రహ్మమేనని వేదాంతము చాటి చెప్పుచున్నది.

20. బ్రహ్మ సత్యం జగత్ మిథ్యా జీవః బ్రహ్మైవ నా పరః
అనేనవేద్యం సచ్ఛాస్త్రం ఇతి వేదాంత డిండిమః ॥

బ్రహ్మం సత్యం జగత్ మిథ్యా, జీవాత్మ బ్రహ్మేగాని మరొకటి గాదు అనే సత్యాన్ని, సత్య శాస్త్రమైన, వేదాంతము ఘోషిస్తున్నది.

21. అంతర్జ్యోతిః బహిర్జ్యోతిః ప్రత్యగ్ జ్యోతిః పరాత్పరః
జ్యోతిర్జ్యోతిః స్వయం జ్యోతిః ఆత్మజ్యోతిః శివోస్మ్యహమ్ ॥

అంతఃకరణమందలి చైతన్య ప్రకాశమగుటచే అంతర్జ్యోతిగా పిలవబడునట్టి జ్యోతి, బాహ్యప్రపంచమునందలి చైతన్య ప్రకాశము కూడా నగుటచే బహ్యిర్జ్యోతిగా పిలవబడు నట్టిజ్యోతి, జీవాత్మగా ప్రకాశించు నట్టిజ్యోతి, పరమాత్మగా ప్రకాశించునట్టి జ్యోతి, సూర్య చంద్రులు, అగ్ని వంటి జ్యోతుల ప్రకాశమునకు కారణ భూతమైనట్టి స్వయముగా జ్యోతి ప్రదమైన ఆత్మజ్యోతి, ఆ ఏకైక జ్యోతిని నేనే.

ఇతి శీమత్పరమహంస పరివ్రాజకాచారస్య శ్రీ గోవింద భగవత్పూజ్యపాద శిష్యస్య శ్రీ మచ్ఛంకర భగవతః కృతా బ్రహ్మజ్ఞానావలీమాలా సంపూర్ణము.

శ్రీ మహా గణాధిపతయే నమః । శ్రీ గురుభ్యో నమః । హరిః ఓం.

శ్రీమాత్రే నమః ।

శ్రీ విష్ణు రూపాయ నమః శివాయ ।

శ్రీ శంకరాచార్యకృత ఏకశ్లోక ప్రకరణం ।

వ్యాఖ్యానం : శ్రీ భాగవతుల శ్రీనివాసరావు

శ్లో ॥ కిం జ్యోతి స్తవ ? భానుమా నహని మే రాత్రౌ ప్రదీపాదికం,

స్యాదేవం రవిదీప దర్శనవిధౌ కిం జ్యోతి రాఖ్యాహి ? మే ।

చక్షు, స్తస్య నిమీలనాది సమయే కిం ? ధీ, ర్ధియోదర్శనే

కిం ? తత్రాహ, మతో భవాన్పరమకం జ్యోతి, స్తదస్మి ప్రభో ! ॥

తా ॥ సద్గురువు శిష్యునికి తత్త్వబోధ చేయు సందర్భమున గురు - శిష్య సంవాదము :

గు : నాయనా ! ఏ వెలుగు వలన నీవు విషయాలను తెలుసుకో గలుగుతున్నావు ?

శి : స్వామీ ! పగలు సూర్యకాంతి వలన, రాత్రి దీపపు వెలుగు వలన .

గు : సరే . సూర్యుని, దీపాన్ని కూడ దేనితో చూస్తున్నావు ?

శి : నా కంటితో చూస్తున్నాను స్వామీ !

గు : కన్నులు మూసుకున్నప్పుడుకూడ గోచరమయ్యే విషయాలను దేనివలన తెలుసుకుంటున్నావు?

శి : మనస్సు - బుద్ధి వలన స్వామీ !

గు : మరి, బుద్ధిలో కలిగే ఆలోచనలను, నిశ్చయానిశ్చయాలను దేనితో తెలుసుకుంటున్నావు?

శి : గురువర్యా ! బుద్ధికి పైన వేరొక సాధనమేదీ కానరావటం లేదు . బుద్ధిని చూసేచోట సాక్షాత్తు నేనే ఉన్నాను . సరాసరి నాకే తెలుస్తోంది .

గు : వత్సా !చూడబడేది చూచేవానికన్న వేరుగా ఉండితీరాలనే న్యాయం నీకు తెలుసును గదా !

నీచే చూడబడుతున్న బుద్ధి, నీకంటె భిన్నమయి తీరాలిగదా ! అజ్ఞానం వలన నీవు ఇంతవరకూ, దేహేంద్రియ-మనోబుద్ధులను అన్నిటిని కలగలుపుకుని ' నేను ' అని వ్యవ హరిస్తూ వస్తున్నావు . కాని నీ నిజస్వరూపం మాత్రం బుద్ధిసాక్షియై, ఆంతర-తమమై, స్వయంప్రకాశమైన అఖండ చైతన్య జ్యోతియే !

శి : మహాప్రభూ ! తమ పరిపూర్ణ అనుగ్రహం వలన నేనే ఆ అఖండ చైతన్యాన్ని అనే అనుభవం కలిగింది .

ధన్యోఽస్మి ప్రభూ ! ధన్యోఽస్మి !

గుర్వష్టకమ్

శరీరం సురూపం తథా వా కళత్రం
యశ శ్చారు చిత్రం ధనం మేరుతుల్యమ్ ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

మనస్సు గురుపాదపద్మములయందు లయము కానప్పుడు, సుందరమైన శరీరము, రూపవతియగు భార్య, ఉన్నతమైన యశస్సు, మేరుపర్వతమంత ధనమున్నను లాభమేమిటి?

కళత్రం ధనం పుత్రపౌత్రాది సర్వం
గృహం బాంధవాః సర్వమేతద్ధి జాతమ్ ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

మనస్సు గురుపాదపద్మములయందు లయము కానప్పుడు – భార్య, ధనము, పుత్రపౌత్రాదులు, గృహము, బంధుబలము అన్నివున్నను ప్రయోజనమేమిటి?

షడఙ్గాదివేదో ముఖే శాస్త్రవిద్యా
కవిత్వాది గద్యం సుపద్యం కరోతి ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

శిక్షా, కల్ప, వ్యాకరణ, నిరుక్త, ఛన్దో జ్యోతిషము అనే ఆరు అంగములతో కూడిన చతుర్వేదములు, తదితర శాస్త్రవిద్యలు కంఠస్థము లైనవి. కవిత్వము, గద్యపద్యములు చెప్పగల సామర్థ్యము కలదు. అయినను మనస్సు గురుపాదపద్మములయందు లయము కానప్పుడుప్రయోజనమేమిటి?

విదేశేషు మాన్యః స్వదేశేషు ధన్యః
సదాచారవృత్తేషు మత్తో న చాన్యః ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

మనస్సు గురుపాదపద్మములయందు లయము కానప్పుడు - విదేశములందు సన్మానించ బడినను, స్వదేశములో ఖ్యాతిగడించినను, తనకంటే సదాచారుడు లేడను తలపుకలిగినను ఫలమేమిటి?

క్షమామణ్డలే భూప భూపాలబృన్దైః
సదా సేవితం యస్య పాదారవిన్దమ్ ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

మనస్సు గురుపాదపద్మములయందు లయము కానప్పుడు - పృధ్విపై రాజులు, రారాజులు పాదాక్రాంతులైనను ఫలమేమిటి?

యశో మే గతం దిక్షు దానప్రతాపాత్
జగద్వస్తు సర్వం కరే యత్ ప్రసాదాత్ ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

దానవీరుడుగా పేరు దిగంతాలు నిండినా, ఈ విశ్వములో పొందదగిన వస్తువులన్ని సమకూరినా ఇవి యంతయు ఎవ్వరి ప్రసాదమువల్ల లభించాయో, అట్టి గురుదేవుని పాదపద్మములపై భక్తి నిలుపనిచో ఫలమేముంది?

న భోగో న యోగో న వా వాజిరాజౌ
న కాన్తాసుఖే నైవ విత్తేషు చిత్తమ్ ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

యోగ భోగములు లేవు. రాజ్య రథ గజ తురగాదులు కావాలనే కోర్కెలులేవు. కాంతాధ్యాస లేదు. అయినప్పటికి, శ్రీ గురుదేవుని పాదపద్మములపై మనస్సు లగ్నము చేయనిచో ఫలమేముంది?

అరణ్యేన వా స్వస్య గేహే న కార్యో
న దేహే మనో వర్తతే మే త్వనర్ఘ్యే ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

'గార్హస్థ్య , వానప్రస్థముల కోర్కెలేదు. ఏ పనియందు అభిలాషలేదు. శరీరకోరికలులేవు. అమూల్యమైన దానిని పొందగోరుచున్నాను' అనే దంభాచారి మనస్సు గురుదేవుని పాదపద్మములపై లగ్నము కానిచో లాభమేమిటి?

అనర్ఘ్యాణి రత్నాని భుక్తాని సమ్యక్
సమాలిఙ్గితా కామినీ యామినీషు ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

వెలకట్టలేని రత్నములు సమకూరాయి. రాత్రులందు కామినీ సమాగమసుఖము లభించింది. అయినప్పటికి మనస్సు గురుదేవుని పాదపద్మములపై లగ్నము కానిచో లాభమేమిటి?

గురోరష్టకం యః పఠేత్ పుణ్యదేహీ
యతి ర్భూపతి ర్బ్రహ్మచారీ చ గేహీ ।
లభేత్ వాఞ్ఛితార్థం పరం బ్రహ్మసంజ్ఞః
గురోరుక్తవాక్యే మనో యస్య లగ్నమ్ ॥

యతి, రాజు, బ్రహ్మచారి, గృహస్థు ఎవరైనా ఈ గురు అష్టకాన్ని చదివితే పునీతుడు అవుతాడు. గురువాక్యమును విశ్వసించువాడు బ్రహ్మతత్వమును పొందుతాడు.

ఇతి శ్రీశంకర భగవత్పూజ్యపాద విరచితా గుర్వష్టకమ్ ॥

హస్తామలకమ్

కస్త్వం శిశో! కస్య కుతోఽసి గన్తా
కిం నామ తే త్వం కుత ఆగతోఽసి।
ఏతద్ వద త్వం మమ సుప్రసిద్ధం
మత్ప్రీతయే ప్రీతివర్ధనోఽసి॥

ఓ శిశువా ! నీ వెవరవు ? ఎవరివాడవు?

నాహం మనుష్యో న చ దేవ యక్షా
న బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాః।
న బ్రహ్మచారీ న గృహీ వనస్థో
భిక్షు ర్న చాహం నిజబోధరూపః ॥

నేను మానవుడను కాను, దేవతనుకాను, యక్షుడనుకాను. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర జాతులకు చెందనివాడను. నేను బ్రహ్మచారిని కాను, గృహస్థుడను కాను, వానప్రస్థుడను కాను, సన్యాసినికాను. నేను నిజబోధస్వరూపుడను.

నిమిత్తం మనశ్చ క్షురాది ప్రవృత్తౌ
నిరస్తాఖిలోపాధి రాకాశకల్పః।
రవిర్లోక చేష్టా నిమిత్తం యథా యః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

ఉపాధిరహితమై, ఆకాశమువలె వెలయుచు, సూర్యుడు లోకయాత్రార్థము తోడ్పడునట్లు, మనస్సుయును, నేత్రాది - ఇంద్రియములును స్వకార్య

ప్రవృత్తములగుటకుగాను నిమిత్తమాత్రముగనుండి తోడ్పడునదియును, నిత్య ఉపలబ్ధిస్వరూపమగు ఆత్మయే నేను.

యమగ్న్యుష్ణవ న్నిత్య బోధస్వరూపం
మనచక్షురాదీ న్యబోధాత్మకాని।
ప్రవర్తన్త ఆశ్రిత్య నిష్కమ్ప మేకం
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

అగ్నికి ఉష్ణము మాదిరి నిత్యజ్ఞానమెవరి స్వరూపమో, నిశ్చలమును, అద్వితీయమును అగు దేనిని ఆశ్రయించి జడములగు మనశ్చక్షురాదికములు తమ తమ పనులలో తిరుగుచున్నవో, ఆ నిత్యబోధాత్మను నేనే.

ముఖాభాసకో దర్పణే దృశ్యమానో
ముఖత్వాత్ పృథక్త్వేన నైవాస్తి వస్తు।
చిదాభాసకో ధీషు జీవోఽపి తద్వత్
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

అద్దమున ప్రతిబింబించు ముఖము, వాస్తవమగు ముఖమునుండి వేరుగానట్లు, చిదాభాసుడై తోచు జీవుడుకూడ ఏ నిత్యోపలబ్ధి స్వరూపమగు ఆత్మనుండి వేరుకాదో ఆ ఆత్మను నేనే.

యథాదర్పణాభావ ఆభాసహానౌ
ముఖం విద్య తేకల్పనాహీన మేకం।
తథా ధీవియోగే నిరాభాసకో యః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

అద్దము తీసివేసిన ప్రతిబింబకల్పనలేని ముఖమొక్కటియే వెలయుమాదిరి

బుద్ధి విలీనతపొందిన అద్వయకల్పనయును, దానిని ప్రకాశింపచేయు కార్యమును లేకుండ ఏ అద్వితీయవస్తువు తానొక్కటి వెలయుచున్నదో, ఆ నిత్య బోధాత్మయే నేను.

మనశ్చక్షురాదే ర్వియుక్తః స్వయం యో
మనశ్చక్షురాదే ర్మనశ్చక్షురాదిః।
మనశ్చక్షురాదే రగమ్యస్వరూపః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

బాహ్యాంతరేంద్రియ రహితము మనస్సుకు మనస్సు, నేత్రమునకు నేత్రము అయి ఆయా ఇంద్రియయములకు అగమ్యమగు ఏ నిత్యబోధాత్మస్వరూము కలదో, అదియే నేను.

య ఏకో విభాతి స్వతః శుద్ధచేతాః
ప్రకాశస్వరూపోఽపి నానేవ ధీషు।
శరావోదకస్థో యథా భానురేకః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

ఏది శుద్ధ చైతన్యస్వరూపమై అద్వితీమై ప్రకాశస్వరూమై వెలయచు, విభిన్న జలపాత్రలలో ఒకే సూర్యుడు ప్రకాశించునట్లు, విభిన్న బుద్ధ్యుపాధుల యందు పెక్కులుగా తోచుచుండెడు ఏ ఏ నిత్యబోధ స్వరూపము కలదో, ఆ ఆత్మయే నేను.

యదాఽనేక చక్షుః ప్రకాశో రవి ర్న
క్రమేణ ప్రకాశీకరోతి ప్రకాశ్యమ్
అనేకా ధియో య స్తథైక ప్రబోధః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

సూర్యుడు అనేక నేత్రాలను క్రమముగ ఒకదాని తరువాత ఒకటిగ గాక, ఒకే సమయమున ప్రకాశింపచేయుచున్నట్లు, ఏ నిత్యబోధ స్వరూపము తాను ఒక్కటియే అయ్యును, అనేక బుద్ధులను ఉద్భాసిత మొనర్చు చున్నదో, ఆ ఆత్మనే నేను.

వివస్వత్ ప్రభాతం యదా రూప మక్షం
ప్రగృహ్ణాతి నాభాతమేవం వివస్వాన్
యధా భాత ఆభాసయత్యక్ష మేకం
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

సూర్యుడు ప్రకాశింపచేసిన వస్తువులను నేత్రేంద్రియము గ్రహించుచున్నదే కాని, తదప్రకాశితమగు వస్తువులను గ్రహింపలేదు. అట్టి సూర్యుడుకూడ దేనివలన వెలుగునుబొంది, నేత్రాది - ఇంద్రియములను ప్రకాశింపజేయు చున్నాడో, ఆ నిత్యబోధ స్వరూపమే నేను.

యధా సూర్య ఏకోఽ ప్స్వనేకశ్చలాసు
స్థిరా స్వప్యనన్వగ్ని భావ్యస్వరూపః
చలాసు ప్రభిన్నాసు ధీష్వేవ మేకః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

ఆకాశమున తానొక్కడే వెలుగుచుండియును కదలుచుండిన నీళ్ళలో పెక్కు లుగా తోచు సూర్యునివలె, చంచలమగు బుద్ధులలో తానొక్కటియే అయినా అనేకముగ తోచుచుండెడు ఏ నిత్యజ్ఞానస్వరూపము కలదో, ఆ ఆత్మయే నేను.

ఘనచ్ఛన్న దృష్టి ర్ఘనచ్ఛన్న మర్కం
యధా నిష్ప్రభం మన్యతే చాతిమూఢః
తథా బద్ధవద్భాతి యో మూఢదృష్టేః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

అజ్ఞాని దృష్టిని మేఘములు కప్పివేయగా, సుర్యుడే మేఘముల వలన కప్ప
బడి తన తేజస్సును పోగట్టుకొనినాడని తలచినట్లు, అజ్ఞాని దృష్టికి బద్ధుని
వలె భాసించే ఏ నిత్యోపలబ్ధిస్వరూపమగు ఆత్మకలదో అదియే నేను.

సమస్తేషు వస్తుష్వనుస్యూత మేకం
సమస్తాని వస్తూని యంన స్పృశన్తి।
వియద్వత్ సదా శుద్ధ మచ్ఛస్వరూపం
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

సమస్త వస్తువులలోగూడ అనుస్యూతమగుచు, సమస్త వస్తువులవలన
స్పృశింపబడక, ఆకాశమువలె శుద్ధనిర్మలస్వరూపమై ఏ నిత్యజ్ఞానస్వరూ
పాత్మ వెలయుచున్నదో, అదియే నేను.

ఉపాధౌ యథా భేదతా సన్మణీనాం
తథా భేదతా బుద్ధిభేదేషు తేఽపి।
యథా చంద్రికాణాం జలే చంచలత్వం
తథా చంచలత్వం తవాపీహ విష్ణో॥

శుద్ధస్ఫటికమణి, ఉపాధివశమున వర్ణభేదము దాల్చునట్లు నీయందే విభిన్న
ములగు బుద్ధులవలన భేదము కల్పింపబడుచున్నది. జలతరంగములలో
చంద్రకిరణములు కదలుతున్నట్లుగా, బుద్ధిచాంచల్యముకూడ నీ యందే
ప్రకల్పితమై ఉన్నది.

కౌపీనపఞ్చకమ్ (యతిపఞ్చకమ్)

వేదాన్తవాక్యేషు సదా రమన్తో
భిక్షాన్నమాత్రేణ చ తుష్టిమన్తః,
అశోక మన్తఃకరణే చరన్తః
కౌపీనవన్త ఖలు భాగ్యవన్తః.

సదా వేదాంతవాక్యములను చింతించుచు, భిక్షాటనవల్ల లభించిన దానితో తృప్తిచెందేవారు, శోకంలేని అంతఃకరణతో చరించే కౌపీనధారులు అదృష్టవంతులు.

మూలం తరోః కేవలమాశ్రయన్తః
పాణిద్వయం భోక్తు మమన్త్రయన్తః
కన్థామివ శ్రీమపికుత్సయన్తః
కౌపీనవన్త ఖలు భాగ్యవన్తః.

చెట్టునీడనే ఆశ్రయంగా చేసుకుని, రెండు చేతులను భోజనపాత్రగాచేసుకుని, ఐశ్వర్యమనిన విముఖతతో వుండే కౌపీనధారులు భాగ్యవంతులు.

స్వానన్దభావే పరితుష్టిమన్తః
సుశాన్త సర్వేన్ద్రియవృత్తిమన్తః
అహర్నిశం బ్రహ్మసుఖే రమన్తః
కౌపీనవన్త ఖలు భాగ్యవన్తః.

ఆత్మానంద పరితృప్తులు, జితేంద్రియులు, అహర్నిశము బ్రహ్మానందమున క్రీడించే, కౌపీనధారులు భాగ్యవంతులు.

దేహాదిభావం పరివర్తయన్తః,
స్వాత్మాన మాత్మన్యవలోకయన్తః,
నాన్తం న మధ్యం న బహిః స్మరన్తః
కౌపీనవన్త ఖలు భాగ్యవన్తః.

దేహాత్మభావము తొలగించువారు, ఆత్మను వీక్షంచువారు, బయట, లోపల, మధ్యగల వస్తువులధ్యాస లేని కౌపీనధారులు భాగ్యవంతులు.

బ్రహ్మాక్షరం పావన ముచ్చరన్తో
బ్రహ్మాఽహమస్మీతి విభావయన్తః,

(పఞ్చాక్షరం పావనముచ్చరన్తో
పతిం పశూనాం హృది భావయన్తః)
భిక్షాశినో దిక్షు పరిభ్రమన్తః
కౌపీనవన్త ఖలు భాగ్యవన్తః.

పవిత్రమైన ఓంకారమును ఉచ్చరించేవారు, అహం బ్రహ్మాస్మి అని బోధించువారు. (పావనమైన పంచాక్షరమహామంత్రమును ఉచ్చరించేవారు, పశుపతినాథుని పరమశివుని ధ్యానించే వారు) భిక్షాన్నము తినుచు నలుదిశలు చరించే కౌపీనధారులు అగు యతులే భాగ్యవంతులు.

కేవలోహమ్

విశోక ఆనన్దమయో విపశ్చిత్
స్వయం కుతశ్చిన్న బిభేతి కశ్చిత్,
నాన్యోஉస్తి పన్థా భవబన్ధ ముక్త్యై
వినా స్వతత్త్వావగమం సుసూక్ష్మకమ్.

శోకములేనివాడు, ఆనందమయుడైన విద్వాంసుడు, ఏవిషయమునను భయము చెందడు. అత్యంతసూక్ష్మమగు ఆత్మజ్ఞానముగాక సంసారబంధము నుండి ముక్తినొసగే మార్గము వేరులేదు.

నిత్యం విభు సర్వగతం సుసూక్ష్మం
అన్తర్బహిః శూన్య మనన్య మాత్మనః,
విజ్ఞాయ సమ్యక్ నిజతత్త్వమేతత్
పుమాన్ విపాప్మా విరజో విమృత్యుః

నిత్యమును, సర్వాంతర్యామియును, సర్వగతమును, సుసూక్ష్మమును, భేదములేనిది అగు ఆత్మ స్వరూపమును చక్కగ తెలిసికొనిన పురుషుడు, పాపమును, రజస్సును వదలి మృత్యుంజయుడవుతాడు.

బ్రహ్మాభిన్నత్వవిజ్ఞానం భవమోక్షస్య కారణమ్,
యేనాద్వితీయమానన్దం బ్రహ్మ సమ్పద్యతే బుధైః

'అహం బ్రహ్మాస్మి' అనే జ్ఞానమే సంసారముక్తికి దోహదము చేస్తుంది. విజ్ఞులు ఈ జ్ఞానము వల్లనే అద్వితీయానందస్వరూపుడగు బ్రహ్మమును పొందుచున్నారు.

బ్రహ్మభూతస్తు సంసృత్యై విద్వాన్నావర్తతే పునః,
విజ్ఞాతవ్య మతః సమ్యగ్ బ్రహ్మాభిన్న త్వమాత్మనః

బ్రహ్మమునెరిగి బ్రహ్మమైనవాడు తిరిగి సంసారకూపమున పడడు. కనుక ఆత్మ, బ్రహ్మ రెండూ ఒకటే.

యదిదం సకలం విశ్వం నానారూపం ప్రతీత మజ్ఞానాత్,
తత్సర్వం బ్రహ్మైకం ప్రత్యక్షాశేషభావనాదోషమ్

అజ్ఞానాంధకారము వల్ల విశ్వమంతా నానారూపాలుగా కనబడుతుంది కాని యిది యంతయు బ్రహ్మమే. భేదభావనాదోషముచేత బ్రహ్మమే యిట్లు గోచరిస్తోంది.

మృత్ కార్యభూతోఽపి మృదోన భిన్నః
కుమ్భోఽస్తి సర్వత్ర తు మృత్ స్వరూపాత్,
న కుమ్భరూపం పృథగస్తి కుమ్భః
కుతో మృషాకల్పిత నామమాత్రః.

మట్టితో చేయబడిన వస్తువులు మట్టికంటే భిన్నమైనవికావు. సర్వావస్థల యందు మన్నుగాక కుండ యను మరొక వస్తువు లేదు. కనుక కుండ యను నది మిథ్య - మన్నుయందు కల్పించబడినది.

కేనాపి మృద్భిన్నతయా స్వరూపం
ఘటస్య సన్దర్శయితుం న శక్యతే,
అతో ఘటః కల్పిత ఏవ మోహాత్
మృ దేవ సత్యం పరమార్థభూతమ్.

మన్నుకంటే వేరైన కుండను దర్శింపలేము. అజ్ఞానవశముననే మట్టియందు కుండకల్పితమగుచున్నది. కుండ మిథ్య, మట్టియే సత్యమును, పరమార్థమును అగుచున్నది.

సద్ బ్రహ్మ కార్యం సకలం సదేవ
తన్మాత్రమేత న్న తతోఽన్యదస్తి,
అ స్తీతి యో వక్తి నతస్య మోహో
వినిర్గతో నిద్రితవత్ ప్రజల్పః.

బ్రహ్మము సద్రూపము, కార్యము బ్రహ్మస్వరూపము. బ్రహ్మముకంటే వేరైనదేది లేదు. బ్రహ్మముకంటే వేరగు సత్యవస్తువు వుందనే వానిమాటలు నిద్రితుని ప్రేలాపము వంటిది. అట్టి వానికి మోహమింకను తొలగనట్లే.

ఇతి శ్రీ శంకర భగవత్పూజ్యపాద విరచిత కేవలోఽహమ్ ॥

లఘు వాక్యవృత్తి

స్థూలోమాంసమయో దేహొసూక్ష్మః స్వాద్వాసనామయః
జ్ఞానకర్మేంద్రియైః సార్థం ధీప్రాణౌ తచ్ఛరీరగౌ. 1

మాంసమయము(అన్నమయము) స్థూల శరీరము; సూక్ష్మ శరీరము వాసనా మయము లేదా సంస్కారమయము, పంచ జ్ఞానేంద్రియములు,పంచకర్మేంద్రియములు, పంచప్రాణములు, మనస్సు, బుద్ధి, అహంకారము, చిత్తము అను నాలుగు అంతఃకరణలు కలిపి సూక్ష్మశరీరము.

అజ్ఞానం కారణం సాక్షీ బోధ స్తేషాం విభాసకః,
బోధాభాసో బుద్ధిగతః కర్తా స్యాత్ పుణ్యాపాపయోః 2

అజ్ఞానమే కారణశరీరము, సాక్షియగు చైతన్యమే ఈ మూడు శరీరములను ప్రకాశింపచేయునది. బుద్ధి - ప్రతిబింబితమగు బోధాభాసయే కర్తయై పాపపుణ్యముల నొనర్చుచున్నది.

స ఏవ సంసరేత్ కర్మవశా ల్లోకద్వయే సదా,
బోధాభాసాత్ శుద్ధబోధం వివిచ్యాదతియత్నతః. 3

బోధాభాసుడగు కర్తయే కర్మవశమున పద్నాలుగు లోకములు సంచరించుచున్నాడు. అత్యంత ప్రయత్నముతో ఈ బోధాభాసనుండి శుద్ధ బోధ వేరుచేయవలెను.

జాగరస్వప్నయో రేవ బోధాభాసవిడమ్బనా,

సుప్తౌతు తల్లయే బోధ శుద్ధో జాడ్యం ప్రకాశయేత్. 4

జాగ్రత్స్వప్నములందు ఈ బోధాభాసుని రూపము వ్యర్థప్రకాశము. సుషుప్తి యందు ఇతడు లీనమైపోవుచున్నాడు. అప్పుడు శుద్ధబోధయే జడత్వమును లేదా అజ్ఞానమును ప్రకాశింపజేయును.

జాగరేఽపిధియ సూష్ణీంభావః శుద్ధేన భాస్యతే,
ధీవ్యాపారాశ్చ చిద్భాస్యా శ్చిదాభాసేన సంయుతాః. 5

జాగ్రదవస్థయందుకూడ బుద్ధి నిశ్చలభావము శుద్ధబోధవల్లనే ప్రకాశిత మగును. చిదాభాసునితో గూడిన బుద్ధివ్యాపారములుకూడ సాక్షి చైతన్య మువలె ప్రకాశితములగును.

వహ్నితప్తజలం తాపయుక్తం దేహస్య తాపకమ్,
చిద్భాస్యాధీ స్తథాఽఽభాసయుక్తాన్యంభాసయేత్ తథా. 6

అగ్నితప్తజలము వేడితోగూడి శరీరమునకు తాపమొసగునట్లు, ఆభాసతో గూడిన బుద్ధి సాక్షిచైతన్యమువలన తాను ప్రకాశితమవటమే కాక ఇతర వస్తువులను కూడ ప్రకాశింపచేయుచున్నది.

రూపాదౌ గుణదోషాది వికల్పా బుద్ధిగాః క్రియాః,
తాః క్రియావిషయైః సార్థం భాసయన్తీ చితిర్మతా. 7

రూపరసాదులగు పంచేంద్రియ విషయముయందు గుణదోషములగు వికల్ప ములు బుద్ధిక్రియలు మాత్రమే. చైతన్యమే రూపాదులవిషయములతో గూడ ఆ క్రియల నన్నిటిని గూడ ప్రకాశింజేయుచున్నది.

రూపాచ్చ గుణదోషాభ్యాం వివిక్తా కేపలాచితిః,
సై వానువర్తతే రూపరసాదీనాం వికల్పనే 8

గుణదోషముల నుండియు, రూపాదులనుండియు చైతన్యము వేరు అయినను అదియే రూపరసాదుల వెంటనంటి ఆయా వికల్పనలనుగూడ ప్రకాశింప చేయుచున్నది.

క్షణే క్షణేఽన్యథాభూతా ధీవికల్పాశ్చితే ర్నతు.
ముక్తాసు సూత్రవద్బుద్ధికల్పేషు చిత్తిస్తథా. 9

బుద్ధి వికల్పములు క్షణక్షణము మారుచుండును. కాని చైతన్యములో మార్పు లేదు. ముత్యాలమాల యందలిముత్యములు వేరు వేరుగనున్నను, దారం ఒకటిగనే యుండునట్లు, బుద్ధివ్యాపారములు మారుచుండినను చైతన్యమేకముగనేయుండి, సర్వానుగతమై ఎట్టి మార్పుచెందక యుండును.

ముక్తాభిరావృత్తం సూత్రం ముక్తయో ర్మధ్య ~~ఈ~~క్ష్యతే,
తథా వృత్తివికల్పై శ్చితత్ స్పష్టా మధ్యే వికల్పయోః. 10

దారము ముత్యములతో ఆవరింపబడినను, ప్రతి రెండు ముత్యముల మధ్య కనిపించునే యుండును. అదే విధముగా ఆత్మచైతన్య బుద్ధివృత్తి - వికల్పముల నడుమ స్పష్టముగా తోచుచునే యుండును.

నష్టే పూర్వవికల్పే తు యావదన్యస్య నోదయః,
నిర్వికల్పకచైతన్యం స్పష్టం తావద్ విభాసతే. 11

ఒక వికల్పముతొలగి మరియొక వికల్పము ఉదయించు మధ్యకాలములో నిర్వికల్పక చైతన్యము స్పష్టముగా ప్రకాశించుచున్నది.

ఏకద్విత్రిక్షణేష్వేవం వికల్పస్య నిరోధనమ్
క్రమేణాభ్యస్యతాంయత్నాద్ బ్రహ్మానుభవకాంక్షిభిః 12

బ్రహానుభూతినొందగోరువారు ఈ రీతిగ ఒకటి, రెండు, లేక మూడు క్షణములు బుద్ధి - వృత్తివికల్పములను నిరోధింపవలెను.

సవికల్పక జీవోఽయం బ్రహ్మ తన్నిర్వికల్పకమ్,
అహం బ్రహ్మేతి వాక్యేన సోఽయమర్థోభిధీయతే 13

ఈ జీవుడు సవికల్పుడు, ఆ బ్రహ్మము నిర్వికల్పము. 'అహం బ్రహ్మాస్మి' - నేను బ్రహ్మమును అను వాక్యమున 'ఆ బ్రహ్మమే ఈ జీవుడు' అను అర్థము వ్యక్తమొనర్పబడినది.

సవికల్పక చిద్ యోఽహం బ్రహ్మైకం నిర్వికల్పకమ్,
స్వతః సిద్ధా వికల్పా స్తే నిరోద్ధవ్యాః ప్రయత్నతః 14

సవికల్పచైతన్యమగు నేనే నిర్వికల్పక బ్రహ్మమును, వికల్పములు స్వతఃసిద్ధములు, స్వాభావిక అవిద్యచే కల్పించబడినవి. ప్రయత్నముతో ఈ వికల్పములనన్నిటిని నిరోధింపవలెను.

శక్యః సర్వనిరోధేన సమాధి ర్యోగినాం ప్రియః,
తదశక్తౌ క్షణం రుద్ధా శ్రద్ధాలుర్బ్రహ్మతాఽఽత్మనః 15

సర్వవ్యాపారములను నిరోధించి యోగులకు ప్రియమగు సమాధిని పొందవచ్చును. అందులకు అసమర్థుడైన శ్రద్ధాళువు, ఒక్కక్షణకాలము నిరోధమొనర్చి ఆత్మను బ్రహ్మతో ఏకమొనర్చవలెను.

శ్రద్ధాలుర్ బ్రహ్మతాం స్వస్యచిన్త యేద్ బుద్ధివృత్తిభిః,
వాక్యవృత్త్యా యథాశక్తి జ్ఞాత్వాఽభ్యస్యతాం సదా. 16

శ్రద్ధాళువు బుద్ధివృత్తుల అవలంబనముననే, తన బ్రహ్మత్వమును నిధి ధ్యాసనము చేయవలెను. వాక్యవృత్తిని యథాశక్తి గ్రహించి, బ్రహ్మాభ్యాసమొనర్చవలెను.

తచ్చిన్తనం తత్కథన మన్యోన్యం తత్ ప్రభోధనమ్,
ఏతదేకపరత్వంచ బ్రహ్మాభ్యాసం విదుర్బుదాః 17

ఆత్మబ్రహ్మైక్యము గురించి సదా శ్రవణం, మననం, నిధి ధ్యాసలు చేయవలెను. ఆత్మబ్రహ్మైక్యమును చింతించుట, పలుకుట, పరస్పరము ప్రబోధించుకొనుట, అదియే పరమావధి యని తలచి తన్మయుడగుట బ్రహ్మాభ్యాసము.

దేహాత్మధీవద్బ్రహ్మాత్మధీదార్ఢ్య కృతకృత్యతా,
యాదా తదాయం మ్రియతాం ముక్తోఽసౌ నాత్ర సంశయః. 18

దేహాత్మ బుద్ధివలె బ్రహ్మాత్మ బుద్ధి ధృఢమయినప్పుడు కృతకృత్యుడై
జీవన్ముక్తుడగును.అప్పుడాతడు మృతినందినను ముక్తుడేయగును.
సందేహము లేదు.
ఇతి శ్రీ శంకర భగవత్పాదవిరచితా - లఘువాక్యవృత్తిః ॥

మాయాపంచకమ్

నిరుపమనిత్యనిరంశకేऽప్యఖణ్డే
మయి చితి సర్వవికల్పనాదిశూన్యే,
ఘటయతి జగదీశ జీవభేదం
త్వఘటిత ఘటనాపటీయసీ మాయా .

శ్రుతిశతనిగమాన్తశోధకా న
ప్యహహ! ధనాదిదర్శనేన సద్యః,
కలుషయతి చతుష్పదాద్యభిన్నాన్
త్వఘటిత ఘటనాపటీయసీ మాయా .

సుఖచిదఖణ్డబోధ మద్వితీయం
వియదనలాది వినిర్మితే నియోజ్య,
భ్రమయతి భ్రమసాగరే నితాన్తం
త్వఘటిత ఘటనాపటీయసీ మాయా .

నిత్యుడను, నిరుపముడను, అంశములేనివాడను, అఖండుడను, జ్ఞానస్వరూపుడను అగు నాయందు మాయ - జగత్తు, ఈశ్వరుడు, జీవుడు అను భేదమును కలుగజేయుచున్నది. ఈ మాయ జరగనివానిని జరిగేవానిగా చూపడంలో ఎంత సమర్ధవంతమైనది!

వేదవాక్యములతో, ఉపనిషత్సూక్తులతో ప్రభోధమొనర్చి, పశుతుల్యులగు మానవులను సంస్కరించిననూ, అహా! ఈ మాయ వారికి భోగభాగ్యములు సమకూర్చి వారిని కలుషితము చేయుచున్నది. ఈ మాయ అసత్యమును సత్య మని చూపడంలో ఎంత సమర్ధవంతంగావుంది!

అఖండసచ్చిదానంద సుఖబోధస్వరూపమగు ఆత్మను ఈ మాయ - భూమి, ఆకాశము, వాయువు, అగ్ని, నీరు అనే పంచభూతాలతో నిర్మించ బడిన సంసారసాగరములోనికి బడవైచి, నిరంతరము కొట్టుకొనునట్లు చేయుచున్నది! ఈ మాయ అసత్యమును సత్యమని చూపడంలో ఎంత సమర్ధవంతంగావుంది!

అపగతగుణజాతివర్ణ భేదే
సుఖచితి విప్ర విశా ద్యహఙ్కృతిం చ,

స్ఫుటయతి సుతదారగేహ మోహం
త్వఘటిత ఘటనాపటీయసీ మాయా .

విధిహరహరివిభేదమప్యఖణ్డే
బత విరచయ్య బుధానపి ప్రకామమ్
,భ్రమయతి హరిహర భేదభావా
నఘటిత ఘటనాపటీయసీ మాయా .

ఈ మాయ గుణవర్ణజాతిభేదరహితుడును, సుఖచిత్స్వరూపుడును నగు ఆత్మయందు బ్రాహ్మణవైశ్యాదిరూపమగు అహంకారమును, వీరు నా పుత్రులు, భార్య, ఇది నా గృహము అనే మోహమును కలుగచేస్తోంది. ఈ మాయ అసత్యమును సత్యమనిచూపడంలో ఎంతసమర్ధవంతంగావుంది!

ఈ మాయ అఖండస్వరూపానికి ఇది బ్రహ్మ, ఇది విష్ణువు, ఇది శివుడు అనే భేదములను నిర్మించి, పండిత శ్రేష్ఠులగు వారినిగూడ వీరు శైవులు వీరు వైష్ణవులు అనే భ్రమకలిగిస్తోంది. ఈ మాయ అసత్యమును సత్యమనిచూపడంలో ఎంతసమర్ధవంతంగావుంది!

ఇది శంకర భగవత్పాద విరచిత మాయాపంచకము ।

మనీషా పంచకమ్

సత్యాచార్యస్య గమనే కదాచి న్ముక్తిదాయకమ్,
కాశీక్షేత్రం ప్రతి సహ గౌర్యా మార్గే తు శంకరమ్,
అన్త్యవేషధరం దృష్ట్వా గచ్ఛ గచ్ఛేతి చాబ్రవీత్,
శంకరం సోఽపి చండాలన్తం పునః ప్రాహ శంకరమ్.

అన్నమయా దన్నమయ మథవా చైతన్య మేవ చైతన్యాత్
ద్విజవర దూరీకర్తుం వాంఛసి కిం బ్రూహి గచ్ఛ గచ్ఛేతి.

కిం గంగాంబుని బింబితోఽంబరమణౌ చండాలవాటీపయః
పూరేచాంతర మస్తి కాంచన ఘటీ మృత్కుంభయోర్వాఽంబరే
ప్రత్యగ్వస్తుని నిస్తరంగసహజానందావబోధాంబుధౌ
విప్రోఽయం శ్వపచోఽయ మిత్యపి మహాన్ కోఽయం విభేదభ్రమః.

సత్యాచారియైన ఆదిశంకరుడు ఒకప్పుడు ముక్తినొసగే కాశీక్షేత్రము ను దర్శించబోవుచుండెను. మార్గమధ్యములో గౌరీశంకరుడు చండాలునివేషము లో అడ్డుగా వచ్చెను. వానిని జూచి శంకరయతీంద్రులు 'తొలగుము, తొలగుము' అనిరి.

అప్పడా కైలాసపతి ఇట్లనెను. ఓ ద్విజోత్తమా! నీవు అన్నమయ శరీ మునుండి శరీరమును తొలగమనుచున్నావా? లేక చైతన్యమునుండి చైతన్యము ను తొలగమనుచున్నావా? (నీవు శరీరము గూర్చి చెప్పినచో రెంటికిని సార్థక్యము లేదు. కాదేని అందరిలోని చైతన్యమొకటే కావున ఎట్లుతొలగగలదు?) గంగాజల

మున గాని చండాలు నింటి ముందర జలాశయమున గాని ప్రతిబింబించిన సూర్యుని, యందు ఏమైనాతేడా వుందా? నిస్తరంగ - సహజానంద -జ్ఞానసముద్రమగు ఆత్మదృష్ట్యా 'ఇతడు చండాలుడు, ఇతడు బ్రాహ్మణుడు' అను భేదభావము నీకెలా కలిగినది? '

జాగ్రత్స్వప్నసుషుప్తిషు స్ఫుటతరా యా యాసంవిసదుజ్జృంభతే
యాబ్రహ్మాది పిపీలికాంతతనుషు ప్రోత్సా జగత్సాక్షిణీ,
సై వాహం న చ దృశ్యవస్త్వితి దృఢప్రజ్ఞాఽపి యస్యాస్తిచేత్
చండాలోఽస్తు స తుద్విజోఽస్తు గురురిత్యేషా మనీషా మమ

బ్రహ్మైవాహమిదం జగచ్ఛ సకలం చిన్మాత్రవిస్తారితం
సర్వం చైత దవిద్యయా త్రిగుణయా శేషం మయా కల్పితమ్,
ఇత్థం యస్య దృఢా మతిః సుఖతరే నిత్యే పరే నిర్మలే
చండాలోఽస్తు సతుద్విజోఽస్తు గురురిత్యేషా మనీషా మమ.

శశ్వన్నశ్వరమేవ విశ్వమఖిలం నిశ్చత్య వాచా గురో
ర్నిత్యం బ్రహ్మ నిరన్తరం విమృశతా నిర్వాజ్యశాన్తాత్మ,
భూతం భావి చ దుష్కృతం ప్రదహతా సంవిన్మయే పావకే
ప్రారబ్ధాయ సమర్పితం స్వవపు రిత్యేషా మనీషా మమ.

జాగ్రత్స్వప్న సుషుప్తులయందు ఏ చైతన్యము చాలచక్కగా ప్రకాశిస్తున్నదో, ఏది బ్రహ్మమొదలు చిన్నచీమ వరకు సర్వప్రదేశముల సాక్షియైయున్నదో, నేనా చైతన్య స్వరూపాన్ని. నేను జడత్వాన్నిగాను - అను నిశ్చితజ్ఞానమెవరికి గలదో, అతడు చండాలుడైనను, బ్రాహ్మణుడైనను! అతడు నాకు గురువు. ఇది తథ్యము.

నేను బ్రహ్మస్వరూపుడను, ఈ ప్రపంచం కేవలమాత్రమైన చైతన్యంతో దేదీప్యంగావెలుగుతోంది. త్రిగుణాత్మకమగు అవిద్యవల్ల నాయందు కల్పితమైయున్నది -అను దృఢబుద్ధిచే ఎవనికి సచ్చిదానందరూపమును, నిష్కళంకరూపమును, నిత్యమును అగు పరబ్రహ్మమున నిలచినదో, అతడు చండాల విప్రులలోనెవడైనను నాకు పూజనీయుడే. యిది నిశ్చయము.

గురువాక్యమునందు శ్రద్ధావిశ్వాసములనుంచి విశ్వమనంతమని అనిత్య మని నిశ్చయించి కపటములేని చిత్తముతో నిరంతరము నిత్యమగు బ్రహ్మమును ధ్యానించుచు, గతించిన, ప్రస్తుత, భవిష్యత్ కాలములందు నేనుచేసిన చేయబో యే చెడుపనులను దగ్ధం చేసితిని. ఇక సంవిన్మయాగ్నియందు ప్రారబ్ధ భోగమొనర్ప ఈ శరీరము నర్పించితిని. ఇదియే నిశ్చయము.

యా తిర్యజ్ వరదేవతాభిరహ మిత్యన్తః స్ఫుటా గృహ్యతే
యద్భాసాహృదయాక్ష దేహవిషయాభా న్తిస్వతోఽచేతనాః,
తాంభాస్యైః పిహితార్కమండల నిభాంస్ఫూర్తింసదాభావయన్
యోగీ నిర్వృతమానసో హి గురురిత్యేషా మనీషా మమ.

యత్ సౌఖ్యాంబుధిలేశలేశత ఇమే శక్రాదయా నిర్వృతాః
యచ్చిత్తే నితరాం ప్రశాన్తకలనే లబ్ధ్వా మునిర్ని ర్వృతః,
యస్మిన్నిత్యసుధాంబుధౌ గలిత ధీర్బ్రహ్మైవ న బ్రహ్మవిద్
యః కశ్చిత్ స సురేంద్రవంది పదో నూనం మనీషా మమ.

దేనిని దేవ, మానవ, మృగాదులు 'నేను' అని అంతఃకరణమున అత్యంత స్పష్టముగ గ్రహించుచున్నవో, ఏది సూర్యుని వలన ప్రకాశింపబడు మేఘము వల్ల కప్పబడిన సూర్యమండలమును బోలుచు స్వయంప్రకాశమై యున్నదో, ఆ చైతన్యమునే ఏ యోగిపుంగవుడు సదా చింతించుచు శాంతచిత్తుడైయుం డునో, అతడే గురువు. ఇది నిశ్చయము.

ఏ సుఖసముద్రకణలేశమును బొంది ఇంద్రాదిదేవతలు ఆనందమునుపొం దుచున్నారో, ప్రశాంతచిత్తుడై ముని స్వచిత్తమున దేనిని బొంది ఆనందించుచు న్నాడో, ఆ నిత్యసుధాసముద్రమున ఎవని చిత్తము కరిగి పోయినదో, అతడు బ్రహ్మ వేత్తకాడు, బ్రహ్మయే. అట్టి మహాపురుషుని పాదములకు దేవేంద్రుడుకూడ నమ స్కరించును-అని నా నిశ్చితాభిప్రాయము.

ఇది మనీషా పంచకము

నిరంజనాష్టకమ్

స్థానం న మానం న చ నాద బిన్దు
రూపం న రేఖా న చ ధాతువర్ణమ్,
ద్రష్టా న దృశ్యం శ్రవణం న శ్రావ్యం
తస్మై నమో బ్రహ్మనిరంజనాయ. 1

స్థానమానములు లేక, నాదము మరియు బిందువు గాక, రూపురేఖలులేక, ధాతువు మరియువర్ణములేక, దృక్ మరియుదృశ్యములుగాక, శ్రవణము శబ్ద ముగాక వెలయు నిరంజనబ్రహ్మమునకు నమస్కారము.

వేదో న శాస్త్రం న చ శౌచ సన్ధ్యే
మన్త్రో న జాప్యం న చ ధాన - ధేయమ్
హోమో న యజ్ఞో న చ దేవపూజా
తస్మై నమో బ్రహ్మనిరంజనాయ. 2

వేదశాస్త్రములుగాక, శుచి, సంధ్యలుగాక, మంత్రజపములుగాక, ఆధారము, అధేయములుగాక, హోమ యజ్ఞములుగాక, దైవపూజయునుగాక, వెలయు చుండు నిరంజనబ్రహ్మమునకు నమస్కారము.

వృక్షో న మూలం న చ బీజమూలం
శాఖా న పత్రం వల్లిపల్లవమ్,
పుష్పం న గన్ధో న ఫలం న ఛాయా
తస్మై నమో బ్రహ్మనిరంజనాయ. 3

చెట్టు -విత్తనము గాక, బోదె మరియు కొమ్మలును, ఆకులును, తీగెలును, చిగుళ్ళును గాక, పూవులును, తావియునుగాక, కాయను పండును గాక, నీడయు గాక విరాజిల్లు నిరంజనబ్రహ్మమునకు నమస్కారము.

అథో న చోర్ధ్వం న శివో న శక్తిః
పుమా న నారీ న చ లింగమూర్తిః,
బ్రహ్మా న విష్ణు ర్న చ దేవ రుద్ర
స్తస్మై నమో బ్రహ్మనిరంజనాయ. 4

ఊర్ధ్వ, అధోదేశములుగాక, శివశక్తులుగాక, స్త్రీపురుషులుగాక, లింగమూర్తి గాక, బ్రహ్మవిష్ణురుద్రులలో నెవ్వరునుగాక విరాజిల్లే నిరంజనబ్రహ్మమునకు నమస్కారము.

అఖణ్డదణ్డం న చ దణ్డదణ్డ్యం
కాలో౭ పి జీవో న గురు ర్న శిష్యః,
గ్రహో న తారా న చ మేఘమాలా
తస్మై నమో బ్రహ్మనిరంజనాయ. 5

ఖండములు అఖండములు గాక, దండ దండనీయములు గాక, కాలము గాక, జీవుడుగాక, గురువును శిష్యుడును గాక, గ్రహములు నక్షత్రములుగాక,

మేఘములగుంపుగాక శోభిల్లే నిరంజనబ్రహ్మమునకు నమస్కారము.

శ్వేతం న పీతం న చ రక్తరేతో
హైమం న రౌప్యం న చ వర్ణవర్ణమ్,
చంద్రార్కవహ్నోదురయో న చాస్తం
తస్మై నమో బ్రహ్మనిరంజనాయ. 6

తెలుపు పసుపులుగాక, రక్తవీర్యములుగాక, సువర్ణము, రజితము గాక, బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు గాక, కీర్తిగాక, సూర్యచంద్రాగ్నులుగాక, సూర్యోదయము, సూర్యాస్తముయముగాక, ఒప్పు నిరంజనబ్రహ్మమునకు నమస్కారము.

స్వర్గే మర్త్యే నగరే న సత్రే
జాతే రతీతం న చ భేదభిన్నమ్,
నాహం న తత్త్వం న పృథక్ పృథక్ త్వాత్
తస్మై నమో బ్రహ్మనిరంజనాయ. 7

స్వర్గ నరకములుగాక, నగర సత్రములుగాక, జన్మముగాక, భేదభిన్నత్వములు గాక, 'నేను-నాది' అనే తత్వములుగాక, పృథక్తత్వములుగాక శోభిల్లే నిరంజన బ్రహ్మమునకు నమస్కారము.

గంభీరధీరం న ఘనం న శూన్యం
సంసారసారం న చ పాపపుణ్యమ్,
వ్యక్తం న చావ్యక్తమభేదభిన్నం
తస్మై నమో బ్రహ్మనిరంజనాయ. 8

ధీర గాంభీర్యములుగాక, శూన్యము, ఘనముగాక, సంసారము - సంసారసార మునుగాక, పాపము, పుణ్యములుగాక, వ్యక్తము అవ్యక్తముగాక, అభేదభిన్న త్వములు గాక విరాజిల్లే నిరంజనబ్రహ్మమునకు నమస్కారము.

ఇతి శ్రీ శంకర భగవత్పూజ్యపాదవిరచిత నిరంజనాష్టకమ్ ।

నిర్వాణషట్కమ్

మనోబుద్ధ్యహఙ్కారచిత్తాని నాహం
నశ్రోత్రం నజిహ్వా న చ ఘ్రాణనేత్రమ్,
నచ వ్యోమ భూమిర్న తేజో న వాయు
శ్చిదానన్దరూపః శివోఽహం శివోఽహమ్.

మనస్సు, బుద్ధి, అహంకారము, చిత్తము నేను కాను. చెవి, నాలుక, ముక్కు, కన్ను ఇవేవి నేను కాను. నేను పంచభూతములను కాను. కర్మేంద్రియములను, జ్ఞానేంద్రియములను కాను. నేను చిదానందరూపుడను. శివుడను, నేనే శివుడను.

న చ ప్రాణసజ్ఞో నవైపఞ్చవాయు
ర్నవా సప్తధాతు ర్న వాపఞ్చకోశః,
నవాక్ పాణిపాదౌ న చోపస్థపాయూ
చిదానన్దరూపః శివోఽహం శివోఽహమ్.

నేను ప్రాణమును కాను. పంచవాయువులును కాను. రక్తము, మాంసము, మేదస్సు మొదలైన సప్తధాతువులను కాను. అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ,ఆనంద మయము లనబడు పంచకోశములను కూడ నేను కాను. నేను వాక్కు ను కాను. కాళ్ళు, చేతులు కాను. పాయూపస్థలుకూడ నేను కాదు.నేను చిదానందరూపుడను. శివుడను, నేనే శివుడను.

న మే ద్వేషరాగౌ న మే లోభమోహౌ
మదో నైవ మే నైవ మాత్సర్యభావః,
న ధర్మో న చార్థో న కామో న మోక్ష
శ్చిదానన్దరూపః శివోఽహం శివోఽహమ్.

నాకురాగద్వేషములు, లోభమోహములు, మదమాత్సర్యములు, ధర్మార్థకామ మోక్షములు లేవు. నేను చిదానందరూపుడను. శివుడను, నేనే శివుడను.

న పుణ్యం న పాపం న సౌఖ్యం న దుఃఖం
న మన్త్రో న తీర్థం న వేదా న యజ్ఞాః,
అహం భోజనం నైవ భోజ్యం న భోక్తా
శ్చిదానన్దరూపః శివోఽహం శివోఽహమ్.

నాకు పాపపుణ్యములు, సుఖదుఃఖములు లేవు. మంత్రజపములు, తీర్థసేవలు, వేదయజ్ఞములు లేవు. భోజనపదార్థము, భోజనము, భోక్త నేను కాదు.నేను చిదానంద రూపుడను. శివుడను, నేనే శివుడను.

న మృత్యు ర్న శఙ్కా న మే జాతిభేదః
పితా నైవ మే నైవ మాతా న జన్మా,
న బన్ధు ర్న మిత్రం గురు ర్నైవ శిష్య
శ్చిదానన్దరూపః శివోఽహం శివోఽహమ్.

మృత్యువు, భయము, జాతిభేదము నాకు లేవు. నాకు తల్లి, తండ్రి, బంధుమిత్రులు, గురువు, శిష్యుడు లేరు.నేను చిదానందరూపుడను. శివుడను, నేనే శివుడను.

అహం నిర్వికల్పో నిరాకారరూపో
విభుత్వాచ్చ సర్వత్ర సర్వేన్ద్రియాణామ్,
న వా బన్ధనం నైవ ముక్తి ర్న బన్ధః
శ్చిదానన్దరూపః శివోఽహం శివోఽహమ్.

నేనునిర్వికల్పుడను, వికల్పములేనివాడిని. సర్వాంతర్యామియై నిరాకార రూపుడను సర్వేంద్రియములతో నాకు ఎప్పుడు సంబంధము లేదు. నాకు మోక్షబంధములు లేవు. నేను చిదానంద రూపుడను. శివుడను, నేనే శివుడను.

ఇతి శ్రీశఙ్కర భగవత్పూజ్యపాదవిరచిత నిర్వాణషట్కమ్

నిర్వాణ దశకమ్

న భూమి ర్న తోయం న తేజో న వాయు
ర్న ఖం నేన్ద్రియం వా న తేషాం సమూహః ।
అనైకాన్తికత్వాత్ సుషుప్త్యేక సిద్ధ
స్తదేకో ఽవశిష్టః శివః కేవలోఽహమ్ ॥

పంచభూతాలైన పృధ్వీ, తేజస్సు, వాయువు, నీరు, ఆకాశములను నేను కాను. నేను ఏ ఒక ఇంద్రియమును గాని వాటి సమిష్టిని గాని కాను. అనాత్మవస్తువులు కేవలములు కావు.నేను సుషుప్తికి ఏకమాత్రసాక్షిగ సదా సిద్ధుడనగుచున్నాను. నేను అద్వితీయుడను. సమస్త అనాత్మవస్తువులను ఇది కాదు ఇది కాదు అని త్రోసిపుచ్చగా అవశిష్టముగా మిగిలినది శివస్వరూపమును, పరమానందజ్ఞానస్వరూపమును అయియున్నది. అట్టి కేవల శివస్వరూపుడనే నేను.

న వర్ణా న వర్ణాశ్రమాచార ధర్మా
నమే ధారణా ధ్యాన యోగాదయోఽపి।
అనాత్మాశ్రయాహం మమాధ్యాసహానాత్
తదేకోఽవశిష్టః శివః కేవలోఽహమ్॥

ఆత్మస్వరూపినైన నాకు వర్ణాశ్రమాలు లేవు. నాకు ధ్యాన, ధారణా, యోగములు లేవు. ఆత్మవిరోధియగు అవిద్యకు(అనాత్మకు) ఆశ్రయమగు నా అధ్యాస తత్త్వజ్ఞానము తొలగిపోవుటవలన, నేను అద్వితీయమును, అవశిష్టమును శుద్ధమును అగు శివస్వరూపము, కేవలము శివుడనే.

న మాతా పితా వా న దేవా న లోకా
న వేదా న యజ్ఞా న తీర్థం బ్రువన్తి।
సుషుప్తౌ నిరస్తాతిశూన్యాత్మకత్వాత్
తదేకోఽవశిష్టః శివః కేవలోఽహమ్॥

సుషుప్తికాలమున నాకు తల్లిదండ్రులు, దేవతలు, లోకములు, వేదములు, యజ్ఞములు, తీర్థములు ఉండవు అని శ్రుతి వాక్యములన్ని ఘోషించుచు న్నవి. సుషుప్తికాలమున జీవభావము శూన్యమై తదతీతమైనదిగా సత్యంగా నిలచిన నేను అద్వితీయ - పరిశిష్ట- కేవల శివస్వరూపిని.

న సాంఖ్యం న శైవం న తత్ పాంచరాత్రం
న జైనం న మీమాంస కాదేర్మతం వా ।
విశిష్టానుభూత్యా విశుద్ధాత్మకత్వాత్
తదేకోఽవశిష్టః శివః కేవలోఽహమ్॥

సాంఖ్య, శైవ, పాంచరాత్ర, జైన, మీమాంస, తార్కికాది మతములు తత్ పద అర్ధమగు పరబ్రహ్మమును ప్రతిపాదింపకుండటవలన అవి యుక్తి యుక్తములుకావు. విశుద్ధాత్మస్వరూపత్వహేతు - విశిష్టమగుటవలన, అనగా సవికల్పానుభూతికంటె భిన్నమును, తత్త్వమస్యాది - జన్యమును అగు ఏ అఖండనిర్వికల్పానుభూతికలదో దానివలన నేను అద్వితీయ - పరిశిష్ట - శివస్వరూపుడను.

న చోర్ధ్వంన చాధో న చాన్తర్న బాహ్యం
న మధ్యం న తిర్యఙ్ న పూర్వాఽపరాదిక్।
వియద్వ్యాపకత్వా దఖండైకరూప
స్తదేకోఽవశిష్టః శివః కేవలోఽహమ్॥

క్రింద, మీద, లోపల, వెలుపల, సూటి, వంకర, తూర్పు, పడమర అను దేశ భేదములు ఆత్మభావమున లేవు.నేనే ఆకాశమునంతటిని వ్యాపించియున్నాను. కనుక నేనే అఖండాకృతిని, అద్వితీయమును, పరిశిష్టమును, కేవల శివస్వరూప మును.

న శుక్లం న కృష్ణం న రక్తం న పీతం
న కుబ్జం న పీనం న హ్రస్వం న దీర్ఘమ్।

అరూపం తథా జ్యోతి రాకార కత్వాత్
తదేకోఽవశిష్టః శివః కేవలోఽహమ్॥

ఆ బ్రహ్మమునకు తెలుపు, నలుపు, ఎరుపు, పసుపు వర్ణములులేవు. చిన్న,పెద్ద, పొడుగు, పొట్టి పరిమాణములు లేవు. అది అరూపము. అప్రమేయము. అది సూర్యచంద్రాదిజ్యోతులను ప్రకాశింపచేయునది కనుక దానినెవరు ప్రకాశింపజే యగలరు? ఇట్టి ఏ బ్రహ్మవస్తువు తానొక్కటిగామిగులుచున్నదో, అట్టి ఏకము, నిత్యము, సారము, సత్యము అయిన శివుడనే నేను.

న శాస్తాన శాస్త్రం న శిష్యో న శిక్షా
న చ త్వం న చాహం న చాయం ప్రపంచః।
స్వరూపావబోధో వికల్పాసహిష్ణుః
తదేకోఽవశిష్టః శివః కేవలోఽహమ్॥

నా స్వస్వరూపము సచ్చిదానందము. నాకు గురువులేడు, శాస్త్రములేదు, శిష్యు డు లేడు, శిక్షలేదు, ఉపదేశము లేదు, కర్తృత్వములేదు, కర్మలేదు, క్రియలేదు. సర్వమూ అదే అయినప్పుడు నీవు లేవు - నేనులేను శ్రోతలేడు, వక్త లేడు. బ్రహ్మస్వరూపజ్ఞానము ఈ వైకల్యములను సహింపలేదు. కనుక నేను ఆ అద్వితీయావశిష్ట - కేవల శివస్వరూపుడనగుచున్నాను.

న జాగ్రన్న మే స్వప్నకో వా సుషుప్తిః
న విశ్వో న వా తైజసః ప్రాజ్ఞకో వా।
అవిద్యాత్మకత్వాత్ త్రయాణాం తురీయః
తదేకోఽవశిష్టః శివః కేవలోఽహమ్॥

నాకు జాగ్రత్స్వప్న సుషుప్తులు లేవు.విశ్వ, తైజస, ప్రాజ్ఞులలో నేనెవడను గాను. ఈ త్రయము అవిద్యవల్ల ఏర్పడినది. కనుక నేను ఈ అవస్తా త్రయమునకు అతీతుడనగు తురీయుడను, అద్వితీయుడను, అవశిష్టుడను శివస్వరూపుడను, కేవలుడను.

అపి వ్యాపకత్వాద్ హితత్వ ప్రయోగాత్
స్వతః సిద్ధభావా దనన్యాశ్రయత్వాత్।
జగత్తుచ్ఛమేతత్ సమస్తం తదన్యత్
తదేకోఽవశిష్టః శివః కేవలోఽహమ్॥

వ్యాపకుడగుటవలన, అజ్ఞాతమగుటవలన, ప్రపంచబోధకుగాహ్యాము కాకుండుటవలన, ప్రియహిత్వోపదేశమువలన, స్వయంసిద్ధమగుటవలన, అనన్యాశ్రయమగుటవలన, సాక్షిగాక, మిగిలిన జగత్తంతయును తుచ్ఛము - మిథ్య. నేను అద్వితీయ, అవశిష్ట కేవలశివస్వరూపుడను.

న చైకం తదన్యద్ద్వితీయం కుతః స్యాత్
నవా కేవలత్వం న చా కేవలత్వమ్।
న శూన్యం న చాఽశూన్య మద్వైతకత్వాత్
కథం సర్వవేదాంత సిద్ధం బ్రవీమి॥

ఆత్మ అద్వైతస్వరూపమగుటవలన, ఏకత్వసంఖ్యావిశిష్టముకాదు కనుక తద్భిన్నమగు ద్వితీయవస్తువెచట నుండి వచ్చును? దానికి ఏకత్వముగాని, అనేకత్వముగాని లేవు అది శూన్యము గాదు. అశూన్యముగాదు. కనుక అట్టి వేదాంత సిద్ధమగు వస్తువు గురించి వాక్కులతో ఎట్లు వర్ణించగలను?

ఇతి శ్రీశంకర భగవత్ పూజ్యపాదవిరచిత నిర్వాణదశకమ్

***

నిర్వాణమంజరీ

అహం నామరో నైవ మర్త్యో న దైత్యో
న గంధర్వయక్షః పిశాచభేదః,
పుమాన్ నైవ న స్త్రీ తథా నైవ షణ్డః
ప్రకృష్టః ప్రకాశ స్వరూపః శివోఽహమ్.

నేను దేవతను గాను, మానవుడను గాను, దైత్య-గంధర్వ-యక్ష పిశాచ ములలో నెవ్వడను గాను స్త్రీ - పురుష నపుంసక - మూర్తిని గాను శ్రేష్ట ప్రకాశస్వరూపుడను శివుడను.

అహం నైవ బాలో యువా నైవ వృద్ధో
న వర్ణీ నచ బ్రహ్మచారీ గృహస్థః,
వనస్థోఽపి నాహం న సన్యస్తధర్మా
జగజ్జన్మనాశైక హేతుః శివోఽహమ్.

నేను బాలుడను, యువకుడను, వృద్ధుడను గాను. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణములు నాకు లేవు. నేను బ్రహ్మచారిని గాను, గృహస్థ ను గాను, వానప్రస్థుడను, సన్యాసిని గాను, నాకు ఆశ్రమ ధర్మములు లేవు. జగత్ - సృష్టి స్థితి లయమములకు ఏకమాత్రకారణమగుశివు డను.

అహం నైవ మేయ సిరోభూతమాయా
తథై వేక్షితుం మాం పృథజ్ నాస్త్యుపాయః,
సమాశ్లిష్టకాయత్రయోఽప్యద్వితీయః
సదాఽతీన్ద్రియః సర్వరూపః శివోఽహమ్.

నేను ఏ ప్రమాణమునకు విషయమును గాను, అప్రమేయుడను,

నా యందు, మాయగాని, మిథ్యగాని లేవు. నా యందు చూచువాడు, చూడబడినది అను తేడా లేదు. నన్ను ప్రత్యక్షముగా చూచు ఉపాయమే మియులేదు. నేను శరీరత్రయమునావరించు కొనియున్నను. అద్వితీయుడనే. సదా అతీంద్రుడను, సర్వరూపుడను, శివుడను.

అహం నైవ మన్తా న గన్తా న వక్తా
న కర్తా న భోక్తా న ముక్తాశ్రమస్థః,
యథాఽహం మనోవృత్తిభేదస్వరూపః
తథా సర్వవృత్తిప్రదీపః శివోఽహమ్.

నేను చింతించువాడను , నడచువాడను, వక్తను, కర్తను, భోక్తను గాను. ముక్త పురుషుడను అట్టి ఆశ్రమమునకే చెందువాడను. నేను అంతః కరణ వృత్తి స్వరూపమైనట్లు ఆ యా వృత్తులను ప్రకాశింపచేయు వాడను. శివుడను.

న మే లోక యాత్రాప్రవాహప్రవృత్తిః
న మే బద్ధబుద్ధ్యా దురీహానివృత్తిః
ప్రవృత్తేర్ని వృత్తస్య చిత్తస్య వృత్తిః
యతస్త్వహం తత్స్వరూపః శివోఽహమ్.

నాకు సంసారయాత్రా ప్రవాహమనిన ప్రవృత్తి లేదు. నన్ను బద్ధునిగా భావించుకొని, ఈ దుర్బుద్ధిని తొలగించుకొను ప్రయత్నమును ఆశ్రమమునకు చెందను. చిత్తవృత్తులు నివృత్తి నందినవి. నేను చిత్తవృత్తులను ప్రకాశింపజేయు పరమ శివుడను.

నిదానం యదజ్ఞానకార్యస్య కార్యం
వినా యస్య సత్త్వం స్వతో నైవ భాతి,
యదాద్యన్త మధ్యాన్తరాలా న్తరాల
ప్రకాశాత్మకం స్యాత్ తదేవాహమస్మి.

కార్యములేకుండ ఏ అజ్ఞానసత్త స్వయం ప్రకాశితము కాకుండునో, ఆ అజ్ఞానకార్యమగు సంసారమును ప్రకాశింపజేయునది, ఆద్యంతమధ్యాంతరాళముల హృదయము నేది ప్రకాశింపజేయుచున్నదో, అదియే నేను.

యతోఽహం న బుద్ధి ర్న మే కార్యసిద్ధిః
యతో నాహమంగం నమే లింగభంగమ్,
హృదాకాశవర్తీ గతాంగత్రయార్తిః
సదా సచ్చిదానందమూర్తిః శివోఽహమ్.

నేను బుద్ధిని కాను, కనుక కార్యసిద్ధిగురించి చింతలేదు. నేను శరీరమును కాను. నేను ఏ అవయవమును గాను. నేను హృదయాకాశవర్తిని. శరీరత్రయసంబంధమగు ఆర్తి నాకు లేదు. నేను సర్వదా సచ్చిదానంద స్వరూపమును. శివుడను.

యదాసీద్వరాసాద్ వికారం జగత్ యద్
వికారాశ్రయం నాద్వితీయత్వతః స్యాత్,
మనోబుద్ధిచిత్తాహమాకారవర్తిః
ప్రవృత్తిర్యతః స్యాత్ తదేవాహమస్మి.

అవిద్యావిలాసవికారమగు ఈ జగత్ మిథ్య. అద్వితీయతా హేతువు వలన జగత్తు బ్రహ్మమున ఆరోపించబడినదే గాని. బ్రహ్మము పరిణామము - వికారము కాదు. మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము దేనివలన ద్యోతకమగుచున్నదో అదియే నేను.

యదన్తర్బహిర్వ్యాపకం నిత్యశుద్ధం
యదేకం సదా సచ్చిదానన్దకన్దమ్,
యతః స్థూలసూక్ష్మ ప్రపంచస్య భాసం
యతఃసత్ ప్రసూతి స్తదేవాహమస్మి.

లోపల బయట అంతా వ్యాపించి, నిత్యశుద్ధమును, ఉనికికి మూల మైనది. స్థూల, సూక్ష్మ ప్రపంచముల ప్రకాశమునకు, ఉత్పత్తికి కారణమైనదేదియో అదియే నేను.

యదర్కేన్దువిద్యుత్ప్రభాజాలమాలా
విలాసాస్పదం యత్ స్వభేదాదిశూన్యమ్,
సమస్తం జగద్ యస్య పాదాత్మకం స్యాద్
యతః శక్తిభావం తదేవాహమస్మి.

సూర్య, చంద్ర, విద్యుత్ప్రభాసమూహవిలాసమున కేది ఆశ్రయమో, స్వజాతీయ, విజాతీయ, స్వగతభేదములు లేనిదేదియో, జగత్తు దేని చతుర్థాంశమో, దేనినుండి యీ శక్తంతా ప్రకాశితమవుతున్నదో అదియే నేను.

యతః కాలమృత్యుర్బిభేతి ప్రకామం
యతశ్చిత్తబుద్ధీన్ద్రియాణాం విలాసః
హరి బ్రహ్మ రుద్రేన్ద్ర చన్ద్రాదినామ
ప్రకాశో యతః స్యాత్ తదేవాహమస్మి.

ఎవనివలన, కాలరూపమగు మృత్యువు భీతినొందునో, దేనినుండి చిత్తమును, బుద్ధియును, ఇంద్రియములును వికాసమునొందునో, హరి, హర, బ్రహ్మేంద్ర చంద్రాది నామములు దేనివలన ప్రకాశమునొందుచున్నవో, అదియే నేను.

యదా కాశవత్ సర్వగం శాన్తరూపం
పరంజ్యోతిరాకారశూన్యం వరేణ్యమ్,
యదాద్యన్తశూన్యం పరం శంకరాఖ్యం

యద న్తర్విభావ్యం తదేవాహమస్మి.

ఆకాశమువలె సర్వవ్యాపియును, శాంతరూపమును, పరంజ్యోతియును, నిరాకారమును, వరణీయమును, ఆద్యంతరహితమును, హృదయాంతరమును, ధ్యానింపదగినదియును, శ్రేష్ఠమును అగు ఏ శంకరస్వరూపముకలదో, అదియే నేను.

ఇతి శ్రీశంకరభగవత్పూజ్యపాదవిరచిత నిర్వాణమంజరీ.

ప్రా తః స్మ ర ణ మ్.

వ్యాఖ్యానం : శ్రీ భాగవతుల శ్రీనివాసరావు

శ్లో॥ ప్రాతః స్మరామి హృది సంస్ఫుర దాత్మతత్త్వం
సచ్చిత్సుఖం పరమహంసగతిం తురీయమ్ ।
యః స్వప్న జాగర సుషుప్త మవైతి నిత్యం
తద్ బ్రహ్మ నిష్కల మహం న చ భూతసంఘః ॥ 1.

సత్-చిత్-ఆనన్ద స్వరూపమైనట్టియు, నిత్యము చక్రభ్రమణమువలె కలుగుచుండు జాగ్రత్-స్వప్న-సుషుప్తి అనే మూడు అవస్థలకు సాక్షిగా నుండుట వలన తురీయము (నాలుగవది) అని పిలువ బడునట్టియు, బుద్ధిగుహ యందు " నేను " , " నేను " అని అనుక్షణము స్ఫురించుచుండునట్టి ఆత్మతత్త్వమును - ప్రాతఃకాలముననే అనగా సుషుప్తి నుండి జాగ్రదవస్థ లోనికివచ్చిన (అనగా నిద్రనుండి లేచిన) వెంటనే - స్మరించుచున్నాను.

నేను - అఖండ చైతన్య స్వరూపమైన పరబ్రహ్మమునే గాని - పంచభూతాత్మకమైన అన్తఃకరణము నుండి దేహము వరకు గల భూతసంఘమును కాను !

శ్లో॥ ప్రాత ర్భజామి మనసో వచసా మగమ్యం
వాచో విభాన్తి నిఖిలా యదనుగ్రహేణ ।
యం నేతి-నేతి వచనై ర్నిగమా అవోచుః
తం దేవదేవ మజ మచ్యుత మాహురగ్ర్యమ్ ॥ 2.

ఎవరినైతే మాటలతో వర్ణించుటకుగానీ మనసుతో భావించుటకుగానీ సాధ్య పడదో, ఎవరి అనుగ్రహంవల్లనే అన్ని వాక్కులు ప్రకాశిస్తూ ఉన్నాయో, ఏ తత్త్వమును వేదములు " ఇది కాదు " , " ఇది కాదు " అనే మాటలతో తెలుపుతున్నాయో, జనన మరణములు లేక - సకల సృష్టికి పూర్వమే ఉన్నవానిగా - పలుకుతున్నాయో,
అట్టి ఆ దేవదేవుని పరతత్త్వమును ప్రాతఃకాలముననే భజించెదను !

శ్లో॥ ప్రాత ర్నమామి తమసః పర మర్కవర్ణం
పూర్ణం సనాతనపదం పురుషోత్తమాఖ్యమ్ ।
యస్మిన్నిదం జగదశేష మశేషమూర్తౌ
రజ్జ్వాం భుజంగమ ఇవ ప్రతిభాసితం వై ॥ 3.

మసక చీకటిలో, భ్రాంతి వలన త్రాడు యందు - పాము (గాని, నేల పగులు, నీటి చార, పూలదండ మొ. నవి గాని) - భాసించునట్లుగానే, అజ్ఞానము వలన - త్రికాలములలోను ఎన్నడును, ఎట్టి మార్పుకూడ ఉండనట్టి ఆ పరబ్రహ్మతత్త్వమందే - ఈ సకల జగత్తు భాసించుచున్నది.

తమస్సుకు (చీకటికి, నిద్రకు, అజ్ఞానానికి) సాక్షిగా సూర్యకాంతివలె నున్నట్టియు - దేశతః, కాలతః, వస్తుతః పరిమితులు లేకపోవటం వలన పరిపూర్ణమైనట్టియు - పురుషోత్తముడని పేర్కొనబడునట్టియు, సనాతనమైన సర్వశ్రేష్ఠమైన - అట్టి పరబ్రహ్మ తత్త్వమును గూర్చి - ప్రాతఃకాలముననే నమస్కరించెదను !

శ్లో ॥ శ్లోకత్రయ మిదం పుణ్యం లోకత్రయ-విభూషణమ్,
ప్రాతః కాలే పఠేద్యస్తు స గచ్ఛేత్ పరమం పదమ్ ॥ 4.

ముల్లోకాలకీ ఆభరణప్రాయమైనట్టిన్నీ, పుణ్యప్రదమైనట్టిన్నీ ఈ శ్లోకత్రయమును ఎవరైతే ప్రాతఃకాలమందు పఠిస్తారో (అనుసన్ధానం చేస్తారో) అట్టివారు మోక్షమనే పరమపదప్రాప్తిని పొందగలరు !

ఇతి శ్రీశంకరభగవత్పూజ్యపాదాచార్య విరచిత ప్రాతః స్మరణమ్ ॥

సారతత్త్వోపదేశః

వ్యాఖ్యానం : శ్రీ భాగవతుల శ్రీనివాసరావు

శ్లో ॥ గురుర్బ్రహ్మ స్వయం సాక్షాత్ సేవ్యో వన్ద్యో ముముక్షుభిః ।
నోద్వేజనీయ ఏవాయం కృతజ్ఞేన వివేకినా ॥ 1

సద్గురువు సాక్షాత్తు - త్రిమూర్తులకు కూడ మూలమైనట్టి - పరబ్రహ్మ స్వరూపుడు. మోక్షము కోరే జనులకు - గురువే నమస్కరించ దగినవాడు; సేవించదగినవాడు. కృతజ్ఞతాభావము, వివేకయుతబుద్ధి గలవారు గురువునందు అసూయ పడరాదు; ద్వేషించరాదు; అలాగే ఉద్వేగము కలిగించరాదు.

శ్లో ॥ యావదాయు స్త్రయో వన్ద్యో వేదాన్తో గురు రీశ్వరః ।
మనసా కర్మణా వాచా శ్రుతే రేవైష నిశ్చయః ॥ 2

వేదములయొక్క నిశ్చయము ఇదే - భారతీయులు ఎవరైనా సరే, జీవించి ఉన్నంత వరకు - వేదాన్తము (అనగా ఉపనిషత్సిద్ధాంతము), సద్గురువు, ఈశ్వరుడు అను ఈ ముగ్గురికినీ - మనస్సు వాక్కు దేహము అను త్రికరణముల చేత - శ్రద్ధాభక్తులతో కూడినవారై వందనములను అర్పిస్తూనే ఉండాలి .

శ్లో ॥ భావాద్వైతం సదా కుర్యాత్ క్రియా2ద్వైతం న కర్హిచిత్ ।
అద్వైతం త్రిషు లోకేషు నాద్వైతం గురుణా సహ ॥ 3

ఈ అద్వైతం అనగా " రెండవది లేదు " అనే సిద్ధాంతము. అనగా " జీవాత్మ పరమాత్మలకు తత్త్వతః భేదం లేదు; రెండూ సచ్చిదానంద స్వరూపములే ! అవి రెండు కావు; ఒకటియే - ఘటాకాశ మహాకాశముల వలె " ; " కాబట్టి నాకంటె వేరుగా రెండవది యేదీ లేదు " అనే సార్వాత్మ్యభావము. ఇది అందరికీ సహజ సిద్ధమైనదే అయినప్పటికీ, సిద్ధులకు మాత్రమే అనుభవం లోనికి వచ్చే నిరంతర - అఖండ - శాశ్వత - ఆనందానుభూతి ! ఇదియే కైవల్యమోక్ష స్థితి అని గురుపరంపరా వచనము. మరి, మన సహజసిద్ధ స్థితిని గురించి మనకు ఉన్న వ్యతిరేక భావనలను గుర్తించాలన్నా , పోగొట్టుకోవాలన్నా కూడ, ఆప్త-

వాక్యము, గురు-బోధ, స్వయం - సాధనలు అత్యావశ్యకములే గదా ! అందుకే జగద్గురువులు చెబుతున్నారు - సాధకులైనవారు అద్వైతాన్ని -మనసులో భావనాత్మ కంగా, ఒక దృక్పథంగా మాత్రమే - సాధన చెయ్యాలి; అంతేగాని లోకవ్యవహారంలో మాత్రం ఎక్కడా

క్రియాఽద్వైతమును పాటించరాదు. ఎందుకనగా - " స్వభావ విషమం జగత్ ! " అనగా - లోకంలో స్వభావసిద్ధంగానే సమత్వం లేదు. ఏ ఇద్దరి వ్రేలిముద్రలూ ఒకేలా ఉండవు; ఒకే చేతి ఐదు వ్రేళ్ళు సమానంగా ఉండవు; ఒకే తల్లిదండ్రుల బిడ్డలు - కవలలైనా సరే - వారి లక్షణాలు, గుణాలు ఒకేలా ఉండవు. కుంతీదేవి భీమునికి ఎక్కువ భోజనం పెట్టేది; అయినా పాండవులు అయిదుగురినీ సమానంగా చూసిం దనే పేరు తెచ్చుకుంది ! " సమానంగా చూడటం " అంటే అర్థం- ఎవరికి ఏది ఎప్పుడు ఎంత అవసరమో; ఎలా చేస్తే వారికి హితమో - ఆలాగే చేయటం; వారికి సమానమైన హితమును, తృప్తిని కలిగించటం ! - అంతేగాని, అందరికీ సమాన పరిమాణంలో భోజ్యములను అందించటమూ, ప్రియములను ఆచరించటమూ కానేకాదు ! అందుకే భగవంతుని " సర్వసముడు " అంటారు ! పైగా, " గుర్రాన్నీ గాడిదనూ ఒకే గాటన కట్టెయ్యటం " వ్యవహార కుశలత కాదుగదా ! లోకహితం కరులనీ - లోకకంటకులనీ; దేశభక్తులనీ - దేశద్రోహులనీ; మంచివారినీ - చెడ్డ వారినీ; బుద్ధిబలం ఉన్నవారినీ - లేనివారినీ; పండితులనూ - పామరులనూ; పని చేసేవారినీ - చేయనివారినీ; స్త్రీలనూ - పురుషులనూ; అందరినీ సమానంగా చూడటంవల్ల - లోకవ్యవహారమే అస్తవ్యస్తమవుతుంది గదా !

సారాంశం : భావాద్వైతమును ఎల్లప్పుడూ పాటించాలి; కాని క్రియాఽద్వైతమును మాత్రం పాటించరాదు. ముల్లోకములయందునూ అద్వైతమును పాటించవచ్చును గాని; గురువు విషయంలో మాత్రం అద్వైత ఆచరణ (ఉపేక్షాభావం) కృతఘ్నతయే - మహాపాపమే - అధోగతికి కారణమే - అవుతుంది !

ఇతి శ్రీ శంకరభగవత్పూజ్యపాదవిరచిత - సారతత్త్వోపదేశః ॥

విజ్ఞాన నౌకా

(స్వరూపానుసన్ధానమ్)

తపో యజ్ఞో దానాదిభిః శుద్ధబుద్ధిః
విరక్తో నృపాదౌ పదే తుచ్ఛ బుద్ధ్యా।
పరిత్యజ్య సర్వం యదాప్నోతి తత్త్వం
పరం బ్రహ్మ నిత్యం తదేవాహమస్మి॥

యజ్ఞ, దాన, తపశ్చర్యాది కర్మలవలన శుద్ధమైన అంతఃకరణకలవాడై, సార్వభౌమాది పదవులను తృణప్రాయముగ భావించి విరక్తుడై సర్వ సుఖములను త్యాగమొనర్చినవాడు, ఏ తత్త్వనిష్ఠలో ఆనందమును పొందుచున్నాడో ఆ నిత్యస్వరూపమగు పరబ్రహ్మమే నేను.

దయాలుం గురుం బ్రహ్మనిష్ఠం ప్రశాన్తం
సమారాధ్యా భక్త్యా విచార్య స్వరూపమ్।
యదాప్నోతి తత్త్వం నిధిధ్యాస విద్వాన్
పరం బ్రహ్మ నిత్యం తదేవాహమస్మి॥

బ్రహ్మవేత్తయును, ప్రశాంతుడును, కరుణామయుడును అగు గురువును భక్తితో పూజించి, స్వరూపవిచారమొనర్చి, తత్త్వమును నిధి, ధ్యాసన మొనర్చి విద్వాంసుడగువాడు దేనిని పొందుచున్నాడో, ఆ నిత్యస్వరూపమగు పరబ్రహ్మమే నేను.

యదానన్దరూపం ప్రకాశస్వరూపం
నిరస్తప్రపంచం పరిచ్ఛేదశూన్యమ్
అహం బ్రహ్మవృత్త్యైకమగ్యం తురీయం
పరం బ్రహ్మ నిత్యం తదేవాహమస్మి॥

ఆనందరూపమును, ప్రకాశరూపమును, ప్రపంచాతీతమును, పరిచ్ఛేద రహితమును, " అహం బ్రహ్మాస్మి - నేనే బ్రహ్మమును" అను అంతః కరణవృత్తి వలనే తెలియబడునదియును, తురీయమును అగున దేదియోఆ నిత్య స్వరూపమగు పరబ్రహ్మమే నేను.

యదజ్ఞానతో భాతి విశ్వం సమస్తం
వినష్టం చ నద్యో యదాత్మ ప్రబోధే।
మనోవాగతీతం విశుద్ధం విముక్తం
పరం బ్రహ్మ నిత్యం తదేవాహమస్మి॥

దేనిని అజ్ఞానమువల్ల జగత్ తోచుచున్నదో, దేనిని ఆత్మగా తెలుసుకోవడం వల్ల జగత్ వినష్టమైపోవుచున్నదో, ఏది అవాఙ్మానస గోచరమో, విశుద్ధమో, విముక్తమో అనిత్యస్వరూపమగు పరబ్రహ్మమేనేను.

నిషేధేకృతే నేతి నేతీతి వాక్యైః
సమాధిస్థితానాం యదాభాతి పూర్ణమ్॥
అవస్థాత్రయాతీతమేకం తురీయం
పరం బ్రహ్మ నిత్యం తదేవాహమస్మి॥

''ఇది ఆత్మకాదు. ఇది ఆత్మకాదు'' అను శ్రుతివాక్యములు ''నేతినేతీతి'' వాక్యములు: ఈ వాక్యవిచారణవలన సమస్తము అనాత్మ వస్తువుకాగా - సమాధిస్థితులగువారి హృదయమున ఏది పరిపూర్ణ స్వరూపమై ప్రకాశించుచున్నదో, ఏది అవస్థాత్రయమునకు అతీతమైన తురీయ తత్త్వమో, అనిత్యస్వరూపమగు పర బ్రహ్మమే నేను.

యదానన్దలేశైః సమానన్ది విశ్వం
యదాభాతి సత్త్వే తదాభాతి సర్వమ్।
యదాలోకేన రూపమన్యత్ సమస్తం
పరం బ్రహ్మ నిత్యం తదేవాహమస్మి॥

దేని ఆనందలేశము వలన విశ్వమంతయు దుఖఃభరితమగుచున్నదో, దేని సత్ప్రకాశమువలన సమస్తమును వెలుగొందు చున్నదో, దేనిని వీక్షించిన, నామరూపాత్మకమగు ప్రపంచము అన్యవిధముగ నిరీక్షితమగునో ఆ నిత్యస్వరూపమగు పరబ్రహ్మమే నేను.

అనన్తం విభుం సర్వంయోనిం నిరీహం
శివం సంగహీనం యదోంకారగమ్యమ్।
నిరాకార మత్యుజ్జ్వళం మృత్యుహీనం

పరం బ్రహ్మ నిత్యం తదేవాహమస్మి॥

అనంతమై, అపారమై, అఖిలజగాత్కారణమై , అచంచలమై, అసంగమై, శివ స్వరూపమై, ఓంకారవేద్యమై, నిరాకారమై, తేజోమయమై, అమృతస్వరూపమై ఏ వస్తువుకలదో, ఆ నిత్య స్వరూప పరబ్రహ్మమే నేను.

యదానన్దసిన్ధౌ నిమగ్నః పుమాన్ స్యాద్
అవిద్యావిలాసః సమస్తప్రపంచః।
తదా న స్ఫురత్యద్భుతం యన్నిమిత్తం
పరం బ్రహ్మ నిత్యం తదేవాహమస్మి॥

ఏ ఆనందసముద్రమున పురుషుడు నిమగ్నుడైన అవిద్యావిలాసమగు ప్రపంచము తోచకుండునో అట్టి దేనివలన అద్భుతమగు ఈ జగత్తు భాసించుచున్నదో, ఆ నిత్యస్వరూపమైన పరబ్రహ్మమే నేను.

ఇతి శ్రీశంకర భగవత్పాదవిరచిత విజ్ఞాననౌకా.

త త్త్వ బో ధ

శ్లో॥ వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్ ।

ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధో భిధీయతే ॥

తా : జ్ఞానదాత, యోగీంద్రుడు, సద్గురువు నగు వాసుదేవేంద్రుని నమస్కరించి ముముక్షువుల హితార్థమై 'తత్త్వబోధ' చెప్పఁబడుచున్నది.

మూ : సాధన చతుష్టయ సంపన్నాధికారిణామ్ మోక్షసాధన భూతం తత్త్వవివేక ప్రకారం వక్ష్యామః ।

తా : సాధన చతుష్టయసంపన్నులకు మోక్ష సాధన భూత మగు తత్త్వవివేకమును బోధించుచున్నాము.

మూ : ప్రశ్న - సాధన చతుష్టయం కిమ్ ?

సాధన చతుష్టయ మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - నిత్యానిత్య వివేక, ఇహాముత్రార్థ ఫలభోగ విరాగః, శమాదిషట్క సంపత్తి, ర్ముముక్షుత్వం చేతి ।

తా : 1) నిత్యానిత్య వస్తు వివేకము 2. ఇహాముత్రఫల భోగ విరాగము 3. శమాది షట్క సంపత్తి 4. ముముక్షుత్వము - ఈ నాల్గింటికి సాధన చతుష్టయ మని పేరు.

మూ. ప్రశ్న - నిత్యానిత్య వస్తు వివేకః కః ?

తా : నిత్యా నిత్య వస్తు వివేక మనఁగా నేమి ?

ఉత్తరము : నిత్యవస్త్వేకమ్ బ్రహ్మ। తద్వ్యతిరిక్తం సర్వ మనిత్యమ్ ।

అయ మేవ నిత్యానిత్య వస్తు వివేకః ॥

బ్రహ్మ మొక్కటే నిత్యమైన వస్తువు. బ్రహ్మము కంటె నితరమైన దంతయు ననిత్యము. దీనికే నిత్యానిత్య వస్తు వివేక మని పేరు.

మూ : ప్రశ్న - విరాగః కః ?

తా : విరాగ మనఁగా నేమి ?

ఉత్తరము : ఇహ స్వర్గభోగే ష్విచ్ఛారాహిత్యమ్ ।

తా : ఈ లోకమునందుఁ గాని, స్వర్గాది లోకములందుఁ గాని భోగములు పొందవలెననెడి కోరిక లేకుండుట విరాగము.

మూ : ప్రశ్న - శమాదిసాధన సంపత్తిః కా ?

తా : శమాదిసాధన సంపత్తి యనఁగా నేమి ?

మూ : ఉత్తరము - శమో దమ ఉపరమ స్తితిక్షా శ్రద్ధా సమాధానం చేతి ।

1) శమము 2) దమము 3) ఉపరమము 4) తితిక్ష 5) శ్రద్ధ 6) సమాధానము - ఈ యాఱింటికి శమాది సాధన సంపత్తి అని పేరు.

మూ : ప్రశ్న - శమః కః ?

తా : శమ మనఁగా నేమి ?

మూ : ఉత్తరము : మనో నిగ్రహః ।

తా : మనోనిగ్రహము శమము.

మూ : ప్రశ్న - దమః కః ?

తా : దమ మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - చక్షురాది బాహ్యేంద్రియ నిగ్రహః ।

తా : కన్ను మొదలగు బాహ్యేంద్రియముల నిగ్రహము దమము.

మూ : ప్రశ్న - ఉపరమః కః ?

తా : ఉపరమ మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - స్వధర్మానుష్ఠాన మేవ ।

తా : స్వధర్మాచరణము యుపరమము.

మూ : ప్రశ్న - తితిక్షా కా ?

తా : తితిక్ష యనఁగా నేమి ?

మూ : ఉత్తరము - శీతోష్ణ సుఖ దుఃఖాది సహిష్ణుత్వమ్ ।

తా : చలి - వేఁడి, సుఖము - దుఃఖము మొదలగు ద్వంద్వములను సహించుటయే తితిక్ష.

మూ : ప్రశ్న - శ్రద్ధా కీదృశీ ?

తా : శ్రద్ధ యనఁగా నేమి ?

మూ : ఉత్తరము - గురు వేదాంతవాక్యాదిషు విశ్వాసః శ్రద్ధా ।

తా : గురువాక్యములయందు, వేదాంత వాక్యముల యందు అత్యంత నమ్మకము కలిగియుండుట శ్రద్ధ.

మూ : ప్రశ్న - సమాధానం కిమ్ ?

తా : సమాధాన మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - చిత్తైకాగ్రతా ?

తా : చిత్తము యొక్క యేకాగ్రతయే సమాధానము.

మూ : ప్రశ్న - ముముక్షుత్వం కిమ్ ?

తా : ముముక్షుత్వ మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - మోక్షమ్ మే భూయాదితీచ్ఛా ।

తా : నాకు మోక్షము కలుగుఁగాక ! యనెడి కోరికయే ముముక్షుత్వము.

మూ : ఉత్తరము - ఏతత్ సాధన చతుష్టయమ్ ।

తా : ఇదియే సాధన చతుష్టయము.

మూ : ఉత్తరము - తత స్తత్త్వవివేక స్యాధికారిణో భవంతి ।

తా : సాధన చతుష్టయసంపన్నులు తత్త్వవివేకమున కధికారు లగుచున్నారు.

మూ : ప్రశ్న - తత్త్వ వివేకః కః ?

తా : తత్త్వవివేక మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - ఆత్మా సత్యస్తదన్యత్ సర్వమ్ మిథ్యేతి ।

తా : ఆత్మ యొక్కటియే సత్యమైనది. ఆత్మకంటె యితరమైన దంతయు మిథ్య యను వివేచనమే తత్త్వవివేకము.

మూ : ప్రశ్న - ఆత్మా కః ?

తా : ఆత్మ యనఁగా నేమి ?

మూ : ఉత్తరము - స్థూల సూక్ష్మ కారణ శరీరాద్ వ్యతిరిక్తః
పంచకోశాతీత స్స న్నవస్థా త్రయసాక్షీ సచ్చిదానంద
స్వరూపః సన్ య స్తిష్ఠతి స ఆత్మా ।

తా : 1) స్థూల శరీరము   2) సూక్ష్మ శరీరము   3) కారణ శరీరము నను మూఁడింటి కంటె భిన్నమైనది, పంచకోశములకు నతీతమైనది, యవస్థాత్రయమునకు సాక్షియైనది, సచ్చిదానంద స్వరూప మైనదిగా నేది యున్నదో యదియే యాత్మ.

మూ : ప్రశ్న - స్థూల శరీరం కిమ్ ?

తా : స్థూల శరీర మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - పంచీకృత పంచమహాభూతైః కృతం,

సత్కర్మజన్యం సుఖదుఃఖాదిభోగాయతనం శరీరమ్ । అస్తి జాయతే వర్ధతే విపరిణమతే పక్షీయతే వినశ్యతీతి షడ్వికారవత్ । ఏతత్ స్థూల శరీరమ్ ॥

తా : పంచీకృతము లగు పంచమహాభూతములచేఁ జేయఁబడినది, సత్కర్మముల వలనఁ బుట్టినది, సుఖము దుఃఖము మొదలగు భోగములకు స్థాన మైనది శరీరము ఉన్నది, పుట్టుచున్నది, పెరుగుచున్నది, మార్పు నొందుచున్నది, క్షీణించుచున్నది, నశించుచున్నది యను నాఱు వికారములు కల్గినది స్థూలశరీరము.

మూ : ప్రశ్న - సూక్ష్మ శరీరం కిమ్ ?

తా : సూక్ష్మ శరీర మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - అపంచీకృత సూక్ష్మమహాభూతైః కృతం సత్కర్మ జన్యం సుఖదుఃఖాది భోగసాధనమ్, జ్ఞానేంద్రియాణి, పంచకర్మేంద్రియాణి పంచ ప్రాణాదయో మనశ్చైకమ్ బుద్ధిశ్చైకా-ఏవం సప్త దశకలాభిః సహ యత్ తిష్ఠతి తత్ సూక్ష్మ శరీరమ్

తా : పంచీకృతములు కాని పంచసూక్ష్మభూతములచే నేర్పడునది, పూర్వజన్మ పుణ్యమునఁ గల్గునది, సుఖము దుఃఖము మొదలగు భోగములకు సాధన మైనది, యైదు జ్ఞానేంద్రియములు, నైదు కర్మేంద్రియములు, నైదు ప్రాణాదులు, మనస్సు బుద్ధి యను పదునేడు కళలతోఁ గూడినది సూక్ష్మ శరీరము.

మూ : శ్రోత్రం త్వక్ చక్షూ రసనా ఘ్రాణ మితి పంచ జ్ఞానేంద్రియాణి ।

తా : 1) చెవులు 2) చర్మము 3) కన్నులు 4) నాలుక

5) ముక్కు నను నైదును జ్ఞానేంద్రియములు.

మూ : శ్రోత్రస్య దిగ్దేవతా । త్వచో వాయుః । చక్షుషః సూర్యః । రసనాయా వరుణః । ఘ్రాణ స్యాశ్వినౌ । ఇతి జ్ఞానేంద్రియ దేవతాః ॥

తా : చెవులకు దిక్కు , చర్మమునకు వాయువు, కన్నులకు సూర్యుఁడు, నాలుకకు వరుణుఁడు, ముక్కునకశ్వినీ దేవతలు నధిష్ఠాన దేవతలు.

మూ : శ్రోత్రస్య విషయః శబ్దగ్రహణమ్ । త్వచో విషయః స్పర్శగ్రహణమ్ ।
చక్షుషో విషయో రూపగ్రహణమ్ । రసనాయా విషయో రస
గ్రహణమ్ । ఘ్రాణస్య విషయో గంధ గ్రహణ మితి ॥

తా : చెవులకు శబ్దమును వినుట, చర్మమునకు స్పర్శమును గ్రహించుట, కన్నులకు రూపమును చూచుట, నాలుకకు రుచిని గ్రహించుట, ముక్కునకు గంధము వాసనను పీల్చుచుట కార్యములు.

మూ : వాక్పాణి పాద పాయూపస్థానీతి పంచ కర్మేంద్రియాణి ।

తా : వాక్కు (మాట్లాడునింద్రియము), పాణి (చేతులు), పాదములు (కాళ్ళు), పాయువు (గుదము), ఉపస్థము (జననేంద్రియము) నను నైదును గర్మేంద్రియములు.

మూ : వాచో దేవతా వహ్నిః । హస్తయో రింద్రః । పాదయో ర్విష్ణు ః । పాయో ర్మృత్యుః । ఉపస్థస్య ప్రజాపతిః । ఇతి కర్మేంద్రియ దేవతాః॥

తా : వాక్కున కగ్ని, చేతుల కింద్రుఁడు, పాదములకు విష్ణువు, గుదమునకు మృత్యువు, జననేంద్రియమునకుఁబ్రహ్మ యధిష్టానదేవతలు.

మూ : వాచో విషయో భాషణమ్ । పాణ్యో ర్విషయో వస్తుగ్రహణమ్ ।

పాదయో ర్విషయో గమనమ్ । పాయో ర్విషయో మలత్యాగః ।

ఉపస్థస్య విషయ ఆనంద ఇతి ॥

తా : వాక్కునకు మాట్లాడుట, చేతులకు వస్తువులను గ్రహించుట, పాదములకు నడచుట, పాయువునకు మలమును విసర్జించుట, యుపస్థమునకు సంభోగానందము ననుభవించుట కార్యములు.

మూ : ప్రశ్న : కారణ శరీరం కిమ్ ?

తా : కారణ శరీర మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - అనిర్వాచ్యానా ద్యవిద్యారూపం శరీర ద్వయస్య

కారణమాత్రం సత్ స్వరూపాజ్ఞానం నిర్వికల్పక రూపం

యదస్తి తత్ కారణ శరీరమ్ ।

తా : నిర్వచించుటకు వీలుకానిది, యనాది యైన యవిద్యకు (అజ్ఞానమునకు) కారణమైనది, స్థూల సూక్ష్మ శరీరములకుఁ గారణమైనది, స్వరూప జ్ఞానము లేనిది, నిర్వికల్పక రూపమైనది కారణ శరీరము.

మూ : ప్రశ్న - అవస్థాత్రయం కిమ్ ?

తా : అవస్థాత్రయ మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - జాగ్రత్ స్వప్న సుషుప్త్యవస్థాః ।

తా : జాగ్రదవస్థ (మెలఁకువగానుండుట), స్వప్నావస్థ (కలలు గాంచుట), సుషుప్త్యవస్థ (నిద్రించుట) యను మూఁడవస్థలకు నవస్థాత్రయ మని పేరు.

మూ : ప్రశ్న । జాగ్రదవస్థా కా ?

తా : జాగ్రదవస్థ యనఁగా నేమి ?

మూ : ఉత్తరము - శ్రోత్రాది జ్ఞానేంద్రియైః శబ్దాది విషయైశ్చ

జ్ఞాయత ఇతి యత్ సా జాగ్రదవస్థా ।

తా : చెవులు - చర్మము - కన్నులు - నాలుక - ముక్కు నను నైదు జ్ఞానేంద్రియములచేతను, శబ్దము - స్పర్శము - రూపము - రసము - గంధము నను నైదు విషయములను దెలియఁజేయునది జాగ్రదవస్థ.

మూ : స్థూల శరీరాభిమాన్యాత్మా విశ్వ ఇత్యుచ్యతే ।

తా : స్థూల శరీరాభిమాని యగు నాత్మ విశ్వుఁడని చెప్పఁబడును.

మూ : ప్రశ్న - స్వప్నావస్థా కా ?

తా : స్వప్నావస్థ యనఁగా నేమి ?

మూ : ఉత్తరము - స్వప్నావస్థా కేతి చే జ్జాగ్ర దవస్థాయాం

యద్దృష్టం యచ్ఛ్రుతం తజ్జనిత వాసనయా నిద్రాసమయే

యత్ప్రపంచః ప్రతీయతే సా స్వప్నావస్థా ।

తా : జాగ్రదవస్థలోఁ జూడఁబడినది, వినఁబడినది యేది గలదో దాని వలన (బుట్టిన సంస్కారముచే నిద్రా సమయములో నే ప్రపంచము కనబడుచున్నదో దానికి స్వప్నావస్థ యని పేరు.

మూ : సూక్ష్మ శరీరాభిమా న్యాత్మా తైజస ఇత్యుచ్యతే ।

తా : సూక్ష్మ శరీరాభిమాని యగు నాత్మ తైజసుఁడని చెప్పఁబడును.

మూ : ప్రశ్న - తతః సుషుప్త్యవస్థ ?

తా : పిమ్మట సుషుప్త్యవస్థ యనఁగా నేమి ?

మూ : ఉత్తరము - అహం కిమపి న జానామి సుఖేన మయా

నిద్రానుభూయత ఇతి సుషుప్త్యవస్థా ।

తా : నా కేమియును దెలియదు. నేను సుఖముగా నిద్రించుచున్నా నను నది సుషుప్త్యవస్త (నిద్రావస్థ).

మూ : కారణ శరీరాభిమా న్యాత్మా ప్రాజ్ఞ ఇత్యుచ్యతే ।

తా : కారణ శరీరాభిమాని యగు నాత్మ ప్రాజ్ఞుఁడని చెప్పఁబడును.

మూ : ప్రశ్న : పంచకోశాః కే ?

తా : పంచకోశము లనఁగా నేవి ?

మూ : ఉత్తరము : అన్నమయః ప్రాణమయో మనోమయో

విజ్ఞానమయ ఆనందమయ శ్చేతి ।

1) అన్నమయము 2) ప్రాణమయము 3) మనోమయము

4) విజ్ఞానమయము 5) ఆనందమయము నను నవి పంచకోశములు.

మూ : ప్రశ్న - అన్నమయః క ః ?

తా : అన్నమయ కోశ మనఁగా నేది ?

మూ : ఉత్తరము - అన్నరసేనైవ భూత్వా న్నరసేనైవ వృద్ధిమ్

ప్రాప్యాన్న రూపపృథివ్యాం య ద్విలీయతే తదన్నమయః

కోశః స్థూల శరీరమ్ ।

తా : అన్నరసముచేఁ బుట్టి, యన్నరసముచే వృద్ధి చెంది, యన్నరూపపృథివి యందు విలీన మగునది యన్నమయ కోశము. ఇదియే స్థూల శరీరము.

మూ : ప్రశ్న - ప్రాణమయః క ః ?

తా : ప్రాణమయ కోశ మనఁగా నేది ?

మూ : ఉత్తరము - ప్రాణాద్యాః పంచవాయవో వాగాదీంద్రియ పంచకమ్ ప్రాణమయః కోశః ।

1) ప్రాణము 2) అపానము 3) వ్యానము 4) ఉదానము 5) సమానము నను పంచవాయువులతో 1) వాక్కు 2) పాణి 3) పాదము 4) పాయువు 5) ఉపస్థము నను పంచ కర్మేంద్రియములతోఁ గూడినది ప్రాణమయకోశము.

మూ : ప్రశ్న - మనోమయః కః ?

తా : మనోమయకోశ మనఁగా నేది ?

మూ : ఉత్తరము - మనశ్చ జ్ఞానేంద్రియ పంచకమ్ మిలిత్వా యో భవతి స మనోమయః కోశః ।

తా : పంచ జ్ఞానేంద్రియములతోఁ గూడిన మనస్సు మనోమయకోశము.

మూ : ప్రశ్న - విజ్ఞానమయః కః ?

తా : విజ్ఞానమయ కోశ మనఁగా నేది ?

మూ : ఉత్తరము -బుద్ధిః జ్ఞానేంద్రియ పంచకమ్ మిలిత్వా యో భవతి స విజ్ఞానమయః కోశః ।

తా : పంచ జ్ఞానేంద్రియములతోఁ గూడిన బుద్ధి విజ్ఞానమయ కోశము.

మూ : ప్రశ్న - ఆనందమయః కః ?

తా: ఆనందమయకోశ మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - ఏవమేవ కారణ శరీరభూత మవిద్యాస్థ మలిన సత్త్వం ప్రియాది వృత్తి సహితం సత్ ఆనందమయః కోశః ।

తా : ఈ విధముగా నవిద్యతో మలిన సత్త్వమై ప్రియాదివృత్తితోఁ గూడి యానందముతో నిండిన కారణ శరీర మానందమయ కోశము.

మూ : ఏతత్ కోశపంచకమ్ ।

తా : దీనికే కోశ పంచక మని పేరు.

మూ : మదీయం శరీరం, మదీయాః ప్రాణా మదీయమ్ మనశ్చ మదీయమ్ బుద్ధి ర్మదీయం జ్ఞాన మితి స్వేనైవ జ్ఞాయతే । తద్యథా మదీయత్వేన జ్ఞాతం కటక కుండల గృహాదికం స్వస్మాద్భిన్నమ్ మదీయత్వేన జ్ఞాత మాత్మా న భవతి ।

తా : ఈ శరీరము నాది, యీ ప్రాణములు నావి, యీ మనస్సు నాది, యీ బుద్ధి నాది, యీ జ్ఞానము నాది, యను ననుభవముతో శరీరాదులు తనకంటె భిన్నమైన వని తన చేతనే తెలియఁబడు చున్నవి. ఎట్లనఁగా నీ కంకణములు నావి, యీ కుండలములు నావి, యీ యిల్లు నాది యనుచోటఁ గంకణాదులు తనకంటె నెట్లు భిన్నమైనవో యట్లే శరీరాదులు కూడఁ దనకంటె భిన్నమైనవి. లోకములో సామాన్య జనుఁడు కూడ నీ దేహము నాది యని తలంచుచున్నాఁడు. కాని నేనే దేహమని భావించుట లేదు. కావున నీ పంచకోశములు నాత్మకావు.

ప్రశ్న : ఆత్మా తర్హి కః ?

తా : అయినచో నాత్మ యనఁగా నేది ?

మూ : ఉత్తరము - సచ్చిదానంద స్వరూపః ।

తా : సచ్చిదానంద స్వరూపమే యాత్మ.

మూ : ప్రశ్న - సత్ కిమ్ ?

తా : సత్తనఁగా నేమి ?

మూ : ఉత్తరము - కాలత్రయే పి తిష్ఠతీతి సత్ ।

భూత (జరిగినది) భవిష్యద్ (జరుగఁబోవునది) వర్తమాన (జరుగుచున్నది) ములను మూఁడు కాలములందు నేది యుండునో యది సత్తగును.

మూ : ప్రశ్న : చిత్ కిమ్ ?

తా : చిత్తనఁగా నేమి ?

మూ : ఉత్తరము - జ్ఞాన స్వరూపః ।

తా : జ్ఞాన స్వరూపమైనది చిత్తగును.

మూ: ప్రశ్న - ఆనందః కః ?

తా : ఆనంద మనఁగా నేమి ?

మూ : ఉత్తరము - సుఖస్వరూపః ।

తా : సుఖ స్వరూపమే యానందము.

మూ : ఏవం సచ్చిదానంద స్వరూపం స్వాత్మానం విజానీయాత్ ।

తా : ఇట్టి సచ్చిదానంద స్వరూప మైన తన యాత్మను దెలిసికొనవలెను.

మూ : అథ చతుర్వింశతి తత్త్వోత్పత్తి ప్రకారం వక్ష్యామః ।

తా : ఇంక నిరువదినాలుగు తత్త్వముల పుట్టుకను గూర్చి చెప్పుచున్నాము.

మూ : బ్రహ్మాశ్రయా సత్త్వరజస్తమో గుణాత్మికా మాయా స్తి ।

తా : సత్త్వము - రజస్సు - తమస్సు నను మూఁడు గుణములతో బ్రహ్మము నాశ్రయించిన మాయ గలదు.

మూ : తత ఆకాశః సంభూతః ।

తా : ఆ మాయ నుండి యాకాశము పుట్టినది.

మూ : ఆకాశా ద్వాయుః ।

తా : ఆకాశము నుండి వాయువు (గాలి) పుట్టినది.

మూ : వాయో స్తేజః ।

తా : ఆ వాయువు నుండి తేజస్సు (అగ్ని) పుట్టినది.

మూ : తేజస ఆపః

తా : అగ్ని నుండి నీరు పుట్టినది.

మూ : అద్భ్యః పృథివీ ।

తా : నీటి నుండి భూమి పుట్టినది.

మూ : ఏతేషామ్ పంచ తత్త్వానామ్ మధ్య ఆకాశస్య సాత్త్వికాంశాత్ శ్రోత్రేంద్రియం సంభూతమ్ ।

తా : ఈ పంచభూతములలో నాకాశము యొక్క సాత్త్వికాంశమువలన శ్రోత్రేంద్రియము (చెవి) పుట్టినది.

మూ : వాయోః సాత్త్వికాంశాత్ త్వగింద్రియం సంభూతమ్ ।

తా : వాయువు యొక్క సాత్త్వికాంశము నుండి త్వగింద్రియము (చర్మము) పుట్టినది.

మూ : అగ్నేః సాత్త్వికాంశాత్ చక్షురింద్రియం సంభూతమ్ ।

తా : అగ్నియొక్క సాత్త్వికాంశము నుండి చక్షురింద్రియము (కన్ను)పుట్టినది.

మూ : జలస్య సాత్త్వికాంశా ద్రసనేంద్రియం సంభూతమ్ ।

తా : జలము యొక్క సాత్త్వికాంశము వలన రసనేంద్రియము (నాలుక) పుట్టినది.

మూ : పృథివ్యాః సాత్త్వికాంశాద్ ఘ్రాణేంద్రియం సంభూతమ్ ।

తా : భూమి యొక్క సాత్త్వికాంశము వలన ఘ్రాణేంద్రియము (ముక్కు) పుట్టినది.

మూ : ఏతేషామ్ పంచతత్త్వానాం సమష్ఠి సాత్త్వికాంశా న్మనో బుద్ధ్యహంకార చిత్తాంతః కరణాని సంభూతాని।

తా : ఈ పంచభూతముల సమష్టి సాత్త్వికాంశముల వలన 1) మనస్సు 2) బుద్ధి 3) అహంకారము 4) చిత్తములను నంతః కరణములేర్పడినవి.

మూ : సంకల్ప వికల్పాత్మకమ్ మనః ।

తా : సంకల్ప వికల్పములతోఁ గూడినది మనస్సు.

మూ : నిశ్చయాత్మికా బుద్ధిః ।

తా : నిశ్చయాత్మకమైనది బుద్ధి, సంశయమునకు హేతువు మన స్సనియు నిశ్చయమునకు హేతువు బుద్ధి యనియు గ్రహింపవలెను.

మూ : అహంకర్తాహంకారః ।

తా : నేనే కర్త ననెడి భావన యహంకారము.

మూ : చింతన కర్తృ చిత్తమ్ ।

తా : చింతన చేయునది చిత్తము. ఈ మనోబుద్ధ్యహంకార చిత్తముల కంతఃకరణ చతుష్టయ మని పేరు.

మూ : మనసో దేవతా చంద్రమాః । బుద్ధే ర్బ్రహ్మా । అహంకారస్య రుద్రః । చిత్తస్య వాసుదేవః ।

తా : మనస్సునకుఁ జంద్రుఁడు, బుద్ధికి బ్రహ్మ, యహంకారమునకు రుద్రుఁడు (శివుఁడు), చిత్తమునకు వాసుదేవుఁడు (విష్ణువు) నధి దేవతలు.

మూ : ఏతేషామ్ పంచతత్త్వానామ్ మధ్య ఆకాశస్య రాజసాంశాద్సస

వాగింద్రియం సంభూతమ్.

తా : ఈ పంచభూతములలో నాకాశము యొక్క రాజసాంశము వలన వాగింద్రియము పుట్టినది.

మూ : వాయో రాజసాంశాత్ పాణీంద్రియం సంభూతమ్ ।

తా : వాయువు యొక్క రాజసాంశము నుండి పాణీంద్రియము (చేయి) పుట్టినది.

మూ : వహ్నే రాజసాంశాత్ పాదేంద్రియం సంభూతమ్ ।

తా : అగ్నియొక్క రాజసాంశము నుండి పాదము (కాలు) పుట్టినది.

మూ : జలస్య రాజసాంశాద్ ఉపస్థేంద్రియం సంభూతమ్ ।

తా : నీటియొక్క రాజసాంశము వలన ఉపస్థేంద్రియము (జననేంద్రియము) పుట్టినది.

మూ : పృథివ్యా రాజసాంశాద్ గుదేంద్రియం సంభూతమ్ ।

తా :భూమియొక్క రాజసాంశము వలన గుదేంద్రియము (జననేంద్రియము) పుట్టినది.

మూ : ఏతేషాం సమష్టిరాజ సాంశాత్ పంచప్రాణాః

సంభూతాః ।

తా : ఈ పంచభూతముల సమష్టి రాజసాంశము వలనఁ

ప్రాణాపానవ్యానోదాన సమానము లను పంచప్రాణములు పుట్టినవి. నాభి నుండి నాసిక వఱకు సంచరించు వాయువు ప్రాణము. నాభి నుండి గుదము వఱకు సంచరించు వాయువపానము. దేహమునందంతట సంచరించు వాయువు వ్యానము. కంఠము నందలి వాయు వుదానము. నాభి మండల మునం దుండు వాయువు సమానము.

మూ : ఏతేషాం పంచతత్త్వానాం తామసాంశాత్ పంచీకృత పంచతత్త్వాని భవంతి

తా : ఈ పంచ భూతముల యొక్క తామసాంశము వలన ఁ బంచీకరణము చెందిన పంచ మహాభూతములు పుట్టుచున్నవి.

మూ : పంచీకరణం కథ మిత చేత్ ? ఏతేషామ్ పంచమహా భూతానాం తామసాంశస్వరూప మేక మేకమ్ భూతం ద్విధావిభజ్య, ఏక మేక మర్ధమ్ పృథక్ తూష్ణీంవ్యవస్థాప్య, అపర మపర మర్ధం చతుర్ధా విభజ్య స్వార్ధ మన్యే ష్వర్ధేషు స్వభాగ చతుష్టయ సంయోజనం కార్యమ్ । తథా పంచీకరణమ్ భవతి ॥

తా : పంచీకరణ మెట్లు జరుగుచున్న దన్నచోఁ జెప్పుచున్నాము. ఈ పంచమహాభూతముల యొక్క తామసాంశస్వరూపముల నొక్కటొక్కటిగా నున్న దానిని రెండుగా విభజించి, యొక్కొక్క మహాభూతమునందున్న సగభాగముల నట్లే యుంచి, మిగిలిన సగభాగములను నాల్గు నాల్గుగా విభజించి యా నాల్గింటిని దక్కిన మహాభూతముల సగభాగములతోఁ గలుప వలయును. అనఁగాఁ బ్రతిమహా భూతము నందలి సగభాగము ($\frac{1}{2}$) తక్కిన నాల్గు భూతముల యందలి $\frac{1}{8}$ వంతులతోఁ గలిసి పంచీకృత పంచ మహాభూతము లేర్పడుచున్నవి. దీనినే పంచీకరణ మందురు.

మూ : ఏతేభ్యః పంచీకృత పంచ మహాభూతేభ్యః స్థూల శరీరమ్ భవతి ।

తా : ఈ విధముగాఁ బంచీకరణము నొందిన పంచ మహాభూతముల వలన స్థూల శరీరము పుట్టుచున్నది.

మూ : ఏవమ్ పిండ బ్రహ్మాండయో రైక్యం సంభూతమ్ ।

ఈ విధముగాఁ బిండ - బ్రహ్మాండముల కైక్యము సిద్ధించుచున్నది.

పిండ మనఁగా జీవుని స్థూల శరీరము. సమష్టి స్థూల శరీరము లన్నియు గలిసి బ్రహ్మాండమగును.

మూ : స్థూల శరీరాభిమానీ జీవనామకమ్ బ్రహ్మప్రతిబింబమ్ భవతి । స ఏవ ప్రకృత్యా స్వస్మా దీశ్వరమ్ భిన్నత్వేన జానాతి ॥

తా : స్థూల శరీరాభిమానము గల యాత్మ జీవుఁడను పేరుతో నొప్పుచున్నది. ఆ జీవుఁడే ప్రకృతి బద్ధుఁడై తన కంటె నీశ్వరుఁడు భిన్నుఁడని తలంచుచున్నాఁడు. బింబ స్థానీయుఁడగు పరమాత్మకు జీవుడు ప్రతి బింబము వంటి వాడని భావము.

మూ : అవిద్యోపాధిః సన్నాత్మా జీవ ఇత్యుచ్యతే ।

తా : అ విద్య (అజ్ఞానము) యుపాధిగాగల యాత్మయే జీవుడని చెప్పబడుచున్నది.

మూ : మాయోపాధిః సన్నీశ్వర ఇత్యుచ్యతే ।

తా : మాయ యుపాధిగాగల యాత్మయే యీశ్వరుఁడని చెప్పబడుచున్నది. మాయచే నవచ్ఛిన్నమైన (ఆవరింపబడిన) చైతన్య మీశ్వరుడనియు, నవిద్యచే నవచ్ఛిన్నమైన (అజ్ఞానముచే నావరింపబడిన) చైతన్యము జీవుడనియు తెలుసుకొనవలెను.

మూ : ఏవ ముపాధి భేధా జ్జీవేశ్వర భేద దృష్టి ర్యావత్పర్యంతంతిష్ఠతి తావత్పర్యంతం జన్మమరణాది రూప సంసారో న నివర్తతే ।

తా : ఈ విధముగా నుపాధిభేదముచే జీవుడు నీశ్వరుడు వేరను భేద దృష్టి యెందాక నుండునో యంత వఱకు జన్మము మరణము మొదలగు రూపములో నున్న సంసారము తొలగదు.

మూ : తస్మాత్ కారణా న్న జీవేశ్వరయోః భేద బుద్ధిః స్వీకార్యా ।

తా : అందు వలన జీవుఁడు, నీశ్వరుఁడు భిన్ను లను భేదబుద్ధి స్వీకరింపదగదు. అనగా ద్వైత దృష్టియే సంసారహేతు వనియు నద్వైత దృష్టి వలన మోక్షము సిద్ధించు ననియు గ్రహింపవలెను.

మూ : నను సాహంకారస్య కించిజ్జ్ఞ స్య జీవస్య నిరహంకారస్య

సర్వజ్ఞ స్యేశ్వరస్య తత్త్వ మసీ తి మహావాక్యాత్ కథ మభేద బుద్ధిః స్యాత్? ఉభయో ర్విరుద్ధ ధర్మాక్రాంతత్వాది తి చేన్న ।

తా : ఓయీ ! తత్త్వమసి యను మహావాక్యము జీవేశ్వరు లభిన్ను లని ప్రతిపాదించుచున్నది. జీవుఁ డహంకారము కలవాఁడు. కించిజ్ఞుఁడు.ఈశ్వరుడన్నచో నహంకారము లేని వాఁడు. సర్వజ్ఞుఁడు ఇట్టి విరుద్ధ ధర్మములు గల జీవేశ్వరుల కైక్య మెట్లు పొసఁగును ? అన్నచో నది సరిగాదు.

మూ : స్థూల సూక్ష్మ శరీరాభిమానీ 'త్వం' పద వాచ్యార్థః । ఉపాధి నిర్ముక్తం సమాధి దశాసంపన్నం శుద్ధచైతన్యం 'త్వం' పద లక్ష్యార్థః ।

తా : స్థూల సూక్ష్మ శరీరాభిమానము గల జీవునకు, 'త్వం' పదము వాచ్యార్థ మగుచున్నది. ఉపాధి నుండి విడివడి సమాధి దశతో సంపన్నమై శుద్ధచైతన్య మైన

జీవునకు 'త్వం' పదము లక్ష్యార్థ మగుచున్నది.

మూ : ఏవం సర్వజ్ఞత్వాది విశిష్ట ఈశ్వర స్తత్పద వాచ్యార్థః ।

ఉపాధి శూన్యం శుద్ధ చైతన్యం తత్పద లక్ష్యార్థః ।

తా : ఈ విధముగానే సర్వజ్ఞత్వము మొదలగు ధర్మము లతో గూడిన యీశ్వరునకు దత్పదము వాచ్యార్థ మగుచున్నది. ఉపాధి లేని శుద్ధ చైతన్య స్వరూపుడైన ఈశ్వరునకుఁ దత్పదము లక్ష్యార్థ మగుచున్నది.

మూ : ఏవంచ జీవేశ్వరయోః చైతన్య రూపేణా భేదే బాధకా భావః ।

తా : ఇట్లు చైతన్య స్వరూపముచే జీవునకు, నీశ్వరునకు భేదము లేదనుటలో బాధ లేదు.

మూ : ఏవంచ వేదాంతవాక్యైః సద్గురూపదేశేన చ సర్వేష్వపి భూతేషు యేషాం బ్రహ్మ బుద్ధి రుత్పన్నా తే జీవన్ముక్తా ఇత్యర్థః ।

తా : ఈ విధముగా వేదాంత వాక్యముల చేతను సద్గురూపదేశము వలనను సర్వభూతములందు నెవరికి బ్రహ్మ బుద్ధి ఉత్పన్నమగునో వారే జీవన్ముక్తు లని యర్థము.

మూ : ప్రశ్న - నను జీవన్ముక్తః కః ?

తా : జీవన్ముక్తుఁ డనఁగా నెవఁడు ?

మూ : ఉత్తరము - యథా దేహోహం పురుషోహం బ్రాహ్మణోహం శూద్రోహ మస్మీతి దృఢనిశ్చయః తథానాహం బ్రాహ్మణో న శూద్రో న పురుషః కిం త్వసంగః సచ్చిదానంద స్వరూపః ప్రకాశరూపః సర్వాంతర్యామీ చిదాకాశరూపో స్మీతి దృఢనిశ్చయ రూపో పరోక్ష జ్ఞానవాన్ జీవన్ముక్తః ।

తా : ఎట్లు నేను దేహమును, నేను పురుషుఁడను, నేను బ్రాహ్మణుఁడను, నేను శూద్రుడను నను దృఢనిశ్చయము గల్గుచున్నదో యట్లే నేను బ్రాహ్మణుఁడను గాను, శూద్రుడను గాను, పురుషుడను గాను, నేను సంగములేని వాడను, సచ్చిదానంద స్వరూపుడను, ప్రకాశరూపుడను, సర్వాంతర్యామిని, చిదాకాశరూపుఁడనై యున్నా నను దృఢ నిశ్చయ రూపమైన యపరోక్ష జ్ఞాన మెవ్వని కుండునో యతఁడే జీవన్ముక్తుఁడు.

మూ : బ్రహ్మై వాహ మస్మీత్యపరోక్ష జ్ఞానేన నిఖిల కర్మ
బంధవినిర్ముక్తః స్యాత్ ।

తా : నేనే బ్రహ్మమై యున్నా ననెడి యపరోక్ష జ్ఞానముచే జీవన్ముక్తుడు సర్వకర్మ బంధములనుండి విముక్తుడగును.

మూ : కర్మాణి కతి విధాని సంతీతి చేత్ ? ఆగామి - సంచిత -
ప్రారబ్ధ భేదేన త్రివిధాని సంతి ।

తా : కర్మము లెన్ని విధము లన్నచో నవి 1) ఆగామి 2) సంచితము 3) ప్రారబ్ధము నని మూఁడు విధములుగా నున్నవి.

మూ : జ్ఞానోత్పత్త్యనంతరం జ్ఞానిదేహ కృతం పుణ్యపాపరూపం
కర్మ యదస్తి తదాగా మీత్యభిధీయతే ।

తా : జ్ఞానము గలిగిన పిమ్మట జ్ఞాని యొక్క దేహముచేఁ జేయఁబడిన పుణ్యపాపరూప మగు కర్మ మేది గలదో యది యాగామి యని చెప్పఁబడుచున్నది.

మూ : అనంతకోటి జన్మనాం బీజ భూతం సద్ యత్కర్మజాతం
పూర్వార్జితం తిష్ఠతి తత్ సంచితం జ్ఞేయమ్ ।

తా : అనంత కోట్యుత్తర జన్మములకు బీజ భూతమై పూర్వ జన్మములం దార్జింపఁబడిన కర్మము సంచిత మని తెలియవలెను.

మూ : ప్రారబ్ధం కర్మ కిమితి చేత్ ? ఇదం శరీర ముత్పాద్యేహలోక

ఏవ సుఖదుఃఖాది ప్రదం యత్కర్మ తత్ ప్రారబ్ధమ్ భోగేన నష్టమ్ భవతీతి ।

తా : ప్రారబ్ధకర్మ మనగా నేమి ? ఈ దేహమును బుట్టించి యీ లోకమందే సుఖదుఃఖాదులను గలుగజేయుచు ననుభవించుట వలన నశించునది ప్రారబ్ధ కర్మము.

మూ : ప్రారబ్ధ కర్మణామ్ భోగా దేవ క్షయ ఇతి ।

తా : ప్రారబ్ధ కర్మము లనుభవించుట వల్లనే క్షయ మగును.

మూ : సంచితం కర్మ బ్రహ్మైవాహ మితి నిశ్చయాత్మక జ్ఞానేన నశ్యతి ।

తా : సంచిత కర్మము నేనే బ్రహ్మ మను నిశ్చయాత్మక జ్ఞానముచే నశించును.

మూ : ఆగామి కర్మాపి జ్ఞానేన నశ్యతి ।

తా : ఆగామి కర్మము కూడ జ్ఞానము చేత నశించును.

మూ : కించ యే జ్ఞానినం స్తువంతి భజం త్యర్చయంతి తాన్

ప్రతి జ్ఞానికృత మాగామి పుణ్యం గచ్ఛతి ।

తా : మఱియు బ్రహ్మజ్ఞాని నెవరు స్తుతింతురో, యెవరు భజింతురో, యెవరు పూజింతురో వారి కాజ్ఞాని చేసిన యాగామి పుణ్యము వచ్చును.

మూ : యే జ్ఞానినం నిందంతి ద్విషంతి దుఃఖ ప్రదానం కుర్వంతి తాన్ ప్రతి జ్ఞాని కృతం సర్వ మాగామి క్రియమాణం యదవాచ్యం కర్మ పాపాత్మకం తద్గచ్ఛతి ।

తా : ఎవరు జ్ఞానిని నిందింతురో, యెవరు ద్వేషింతురో, యెవరు దుఃఖపెట్టుదురో వారికా జ్ఞాని చేసిన చేయుచున్న చెప్పరాని పాపకర్మము లన్నియుఁ జేరును.

ఇక్కడ నొక్క విషయమును గమనింపవలెను. బ్రహ్మ జ్ఞాని యుద్దేశ పూర్వకముగా నేపుణ్య పాపకర్మములను నాచరింపఁడు గావున వానికా ఫలితములంటవు. మఱేమనఁగా నట్టి బ్రహ్మ జ్ఞానిని ద్వేషించు వారి కతఁడు చేసిన పాపము, పూజించు వారి కతఁడు చేసిన పుణ్యము లభించు నని భావము.

మూ : తథా చాత్మవిత్ సంసారం తీర్త్వా బ్రహ్మానంద మిహైవ ప్రాప్నోతి ।

తా : ఈ విధముగా నాత్మవేత్త సంసారమును దాఁటి యీ లోకము నందే బ్రహ్మానందము నొందును.

మూ : తరతి శోక మాత్మవి దితి శ్రుతే ః ।

తా : ఆత్మవేత్త శోకమును దరించుచున్నాడని వేద ముపదేశించుచున్నది.

శ్లో॥ తనుం త్యజతు వా కాశ్యాం శ్వపచస్య గృహేథవా ।

జ్ఞాన సంప్రాప్తి సమయే ముక్తో సౌ విగతాశయః ॥

ఇతి స్మృతేశ్చ ॥

తా : ఆత్మ జ్ఞానము ప్రాప్తించిన సమయమందే జీవన్ముక్తుఁడగు వాడు తన దేహమును గాశిలో విడిచినను, చండాలునింటిలో విడిచినను విగతాశయుడు (ఏ యాశయములు లేనివాఁడు) గావున నిత్యముక్తుడగు చున్నాఁడని ధర్మ శాస్త్రములు వక్కాణించుచున్నవి.

ఇది శ్రీమచ్ఛంకరాచార్య విరచితమగు తత్త్వబోధ యను వేదాంతప్రకరణ ముగిసినది.

శ్రీ మత్పరమేశ్వరార్పణ మస్తు.

వాక్యవృత్తిః

సర్గస్థితి ప్రలయహేతు మచిన్త్యశక్తిం
విశ్వేశ్వరం విదితవిశ్వ మనన్త మూర్తిమ్,
నిర్ముక్తబన్ధన మపారసుఖామ్బు రాశిం
శ్రీవల్లభం విమలబోధఘనం నమామి.

సృష్టి, స్థితి, లయములకు కారణము, సర్వ వ్యాపి, సర్వజ్ఞుడు, బహు రూపి, ముక్తుడు, అపార సుఖాంబు రాశి, లక్ష్మీవల్లభుడు, దివ్య చైతన్యుడు అయిన విష్ణుమూర్తికి నా నమస్సులు.

యస్యప్రసాదా దహమేవ విష్ణు
ర్మయ్యేవ సర్వం పరికల్పితం చ,
ఇత్థం విజానామి సదాత్మరూపం
తస్యాంఘ్రిపద్మం ప్రణతోఽ స్మి నిత్యమ్.

ఎవని కృపాకటాక్షమువలన - 'నేనే ఈ సర్వము అయిన ఆత్మను, నా లోనే ఈ సమస్త జగత్తు అధ్యాసగా వుంద'ని తెలునుకోగలు చున్నానో అట్టి గురు పాదపద్మములకు నిత్యము నా నమస్సులు.

తాపత్రయార్కసన్తప్తః కశ్చి దుద్విగ్న మానసః,
శమాదిసాధనైర్యుక్తః సద్గురు పరిపృచ్ఛతి.

శిష్యుడు తాపత్రయముతో, ఉద్విగ్నుడై, శమదమాది షట్కసంపన్నుడై సద్గురుని సమీపించి ఈ విధముగా ప్రశ్నించెను -

అనాయాసేన యేనాస్మా న్ముచ్యేయం భవబంధనాత్,
తన్మే సంక్షిప్య భగవన్! కేవలం కృపయా వద.

హే భగవన్ ! నేను ఈ భవబంధమునుండి సులభముగా విడివడు ఉపాయము సూక్ష్మముగా నీ కృపతో అనుగ్రహింపుము అని కోరెను.

గురురువాచ :
సాధ్వీ తే వచనవ్యక్తిః ప్రతిభాతి వదామి తే,
ఇదం తదితి విస్పష్టం సావధానమానాః శృణు.

తత్త్వమాస్యాదివాక్యోత్థం యజ్జీవ పరమాత్మనోః.
తాదత్మ్యవిషయం జ్ఞానం తదిదం ముక్తిసాధనమ్.

గురువు: నీవు ప్రశ్నించే తీరు శాస్త్రవిధిననుసరించివున్నది. కనుక నీ వడిగిన విషయములకు అతి సులభము బోధపడు విధముగా చెప్పచున్నాను. శ్రద్ధతో వినుము. "తత్త్వమసి" వాక్యము వలన ఉత్పన్న మైన ఏ జీవబ్రహ్మైక్య జ్ఞానము కలదో అది యే ముక్తి సాధనము.

శిష్య ఉవాచ :
కో జీవః కః పరశ్చాత్మా తాదాత్మ్యం వా కథం తయోః
తత్త్వ మస్యాదివాక్యం వా కథం తత్ ప్రతిపాదయేత్.

శిష్యడు: జీవుడనగా యెవరు? పరమాత్మయెవరు? ఈ ఉభయులకు ఐక్యమేవిధముగా సంభవము? తత్త్వమసి - మహా వాక్యములు ఈ ఐక్యమునే విధముగా ప్రతిపాదించుచున్నవి?

గురురువాచ :
అత్ర బ్రూమః సమాధానం కోఽన్యో జీవస్త్వమేవ హి,
యస్త్వం పృచ్ఛసి మాం కోఽహం బ్రహ్మైవాసి న సంశయః

గురువు: జీవుడు మరెవరో కాదు నీవే! నేను ఎవడను? అని నన్ను ప్రశ్నిస్తున్న నీవే బ్రహ్మవు. ఇందులో సంశయములేదు.

శిష్య ఉవాచ :
పదార్థమేవ జానామి వాద్యాపి భగవన్ స్ఫుటమ్,
అహం బ్రహ్మేతి వాక్యార్థం ప్రతిపద్యే కథం వద.

శిష్యుడు: హే భగవాన్! నాకింతవరుకు తత్, త్వం పదముల సరి యైన అవగాహన కలగలేదు. ఇక అహం బ్రహ్మ అస్మి వంటి మహా వాక్యములు ఎలా గ్రహించగలను.

గురురువాచ :
సత్యమాహ భవానత్ర విగానం నైవ విద్యతే,
హేతుః పదార్థబోధో హి వాక్యార్థావగతే రిహ.

గురువు: నీవు సరిగా పలికావు. పదములు గ్రహించిన క్షణమే వాక్యార్థము బోదపడుతుందను విషయములో యెట్టి బేదాభిప్రాయము లేదు.

అన్తఃకరణ తద్వృత్తిసాక్షీ చైతన్యవిగ్రహః
ఆనన్దరూపః సత్యః సన్ కిం నాత్మనం ప్రపద్యసే.

అంతఃకరణకు దానివృత్తులకు సాక్షివగుచు, జ్ఞానమూర్తివియును, ఆనందరూపుడవు, సత్యస్వభావుడవు అగుచు ఆత్మనే తెలిసికొన జాలకున్నావేమి?

సత్యానన్దస్వరూపం ధీసాక్షిణం బోధవిగ్రహమ్,
చిన్తయాత్మతయా నిత్యం త్యక్త్వా దేహాదిగాం ధియమ్.

నీవు దేహాత్మ బుద్ధిని త్యజించి సచ్చిదానందమును, బుద్ధికి సాక్షి, జ్ఞానవిగ్రహమును అగు దానిని నిత్యము నీ ఆత్మగా

భావించి ధ్యానింపుము.

రూపాదిమాన్ యతః పిణ్డ స్తతో నాత్మా ఘటాదివత్,
వియదాదిమహాభుత వికారత్వాచ్ఛ కుమ్భవత్.

శరీరము ఆత్మ కాదు: రూపము దాని వికారదోషము. కుండ రూప
ము మట్టి స్వరూపము అయినట్లు శరీరము ఆకాశాది పంచభూత
ముల కార్యమై యున్నది.

శిష్య ఉవాచ ః
అనాత్మా యది పిణ్డోఽ యు ముక్త హేతుబలాన్మతః,
కరామలకవత్ సాక్షా దాత్మానం ప్రతిపాదయ.

శిష్యుడు: శరీరము అనాత్మయైన - అరచేతిలో ఉసిరికాయవలె ఇక
ఆత్మ ఏదియో సాక్షాత్తుగా ప్రతిపాదించుము.

గురురువాచ ః
ఘటద్రష్టా ఘటాద్భిన్నః సర్వథా న ఘటో యథా,
దేహోద్రష్టా తథా దేహో నాహమిత్యవధారయ.

గురువు: కుండచూచువాడు కుండకన్నా వేరైనట్లు దేహద్రష్టకూడ
దేహము కాదు. కనుక శరీరమునకు సాక్షినగు నేను శరీరమును
గాను - అని గ్రహింపుము.

ఏవ మిన్ద్రియదృగ్ నాహ మిన్ద్రియాణీతి నిశ్చిను,
మనోబుద్ధి స్తథా ప్రాణో నాహ మిత్యవధారయ.

ఈ రీతిగనే ఇంద్రియద్రష్టనగు నేను ఇంద్రియములకంటే భిన్నమని తెలిసికొనుము. అదేమాదిరిగా మనోబుద్ధి ప్రాణములకూడా నేను కాదు.

సంఘాతోఽపి తథా నాహ మితి దృశ్యవిలక్షణమ్,
ద్రష్టార మనుమానేన నిపుణం సంప్రధారయ.

నేను శరీరేంద్రియ మనోబుద్ధ్యాది సంఘాతమును కాను అని గ్రహింపుము. ఈ విధముముగా దృశ్యముకన్నా విలక్షణమగు ద్రష్టను, ఈ విషయము అనుమాన ప్రమాణముతో నిర్ధారించు కొనుము.

దేహేంద్రియాదయో భావా హానాదివ్యాపృతిక్షమాః,
యస్య సన్నిధిమాత్రేణ సోఽహమిత్యవధారయ.

దేని సాన్నిధ్యమువలన దేహేంద్రాదులు జన్మరాహిత్యము యోగ్యత పొందుచున్నవో అట్టి ఆత్మయే నేను అని తెలిసికొనుము.

అన్నాపన్న వికారః సన్న యస్కాన్తవదేవ యః
బుద్ధ్యాదీంశ్చాలయేత్ ప్రత్యక్ సోఽహమిత్యవధారయ.

అయస్కాంతము ఏ మార్పుచెందకనే లోహాదుల నాకర్షించు మాదిరిగా, స్వయముగా ఆత్మ ఏ వికారములు పొందక బుద్ధ్యాదులను నడుపుచున్నదో, అదియే నేను అని గ్రహింపుము.

అజడాత్మవదాభాన్తి యత్సాన్నిధ్యాజ్జడా అపి,
దేహేంద్రియమనఃప్రాణాః సోఽహమిత్యవధారయ.

దేని సాన్నిధ్యమువలన జడములగు దేహము, ఇంద్రియములు మనస
్సు ప్రాణములు చైతన్యవంతములగా భాసిస్తున్నాయో అదియే నేను.

అగమ న్మే మనోన్యత్ర సామృతం చ స్థిరీకృతమ్,
ఏవం యో వేత్తి ధీవృత్తిం సోఽహమిత్యవధారయ.

నా మనస్సు నిలకడలేక ఎక్కడికో వెళ్ళినది. ఇప్పుడు స్థిరమైనది అని బుద్ధివృత్తి ఎవరు గ్రహించుగలగుచున్నారో సాక్షాత్తు వాడే నేను అని గ్రహింపుము

స్వప్న జగరితే సుప్తిం భావాభావౌ ధియాం తథా.
యో వేత్త్యవిక్రియః సాక్షాత్ సోఽహమిత్యవధారయ.

జాగ్రత్, స్వప్న, సుషుప్తి అను అవస్తాత్రయమును, బుద్ధి యొక్క నిశ్చల తను, చంచలత్వమును ఎవరు నిలకడగా గ్రహించగలుగుతున్నాడో వాడే నేను.

ఘటావభాసకో దీపో ఘటాదన్యో యథేష్యతే,
దేహావభాసకో దేహీ తథాహం బోధవిగ్రహః.

కుండను ప్రకాశింపచేయు కుండలోని - దీపపము కుండకన్నా వేరై నది. అదే మాదిరిగా ఈ శరీరమును ప్రకాశింపచేయు దేహి అగు నేను, దేహము కన్నా భిన్నమైన వాడిని.

పుత్రవిత్తాదయో భావా యస్య శేషతయా ప్రియాః
ద్రష్టా సర్వప్రియతమః సోఽహమిత్యవధారయ.

పుత్రులు, విత్తము మొదలైన వస్తుజాలము దేని అంగము అగుట వలన ప్రియకరమగుచున్నవో, ఆ సర్వ ప్రియతమమును, సాక్షి యును అగు ఆత్మను నేనే.

పరప్రేమాస్పదతయో మా న భూవ మహం సదా.
భూయాస మితి యో ద్రష్టా సోऽహమిత్యవధారయ.

నేను సత్యము, నిత్యుడను, అవినాశిని అను భావము ఏ ద్రష్ట పొందు చున్నాడో అతడే నేను.

యః సాక్షిలక్షణో బోధ స్త్వంపదార్థః స ఉచ్యతే,
సాక్షిత్వమపి బోద్ధృత్వ మవికారితయాత్మనః

సాక్షి స్వరూపమని దేనిని వేదములు బోధించుచున్నవో దానినే త్వం పదార్థ మందురు. మార్పులేనిది గాన ఆత్మ సాక్షియును, జాతయును.

దేహేంద్రియ మనః ప్రాణాహంకృతిభ్యో విలక్షణః
ప్రోఝితా శేష షడ్ భావవికార స్తంపదాభిదః.

శరీరేంద్రియ మనః ప్రాణాహంకారముల కంటె వేరైనదియును, షడ్విధ భావవికార రహితమును అగునదియే త్వంపద లక్ష్యార్థము.

త్వమర్థ మేవం నిశ్చిత్య తదర్థం చిన్తయేత్ పునః,
అతద్ వ్యావృత్తిరూపేణ సాక్షద్విధిముఖేన చ.

ఈ విధముగ త్వం పదార్థము నిశ్చయించుకొని, ఆ అర్థమును మరల మరల చింతించవలెను. నిషేధముఖమునను, విధిముఖమునను తత్ పదార్థమును ధ్యానింపవలెను.

నిరస్తా శేషసంసార దోషోస్థూలాదిలక్షణః,
అదృశ్యత్వాదిగుణకః పరాకృత తమోమలః.

నిరస్తాతిశయానన్దః సత్యః ప్రజ్ఞానవిగ్రహః,
సత్తా స్వలక్షణః పూర్ణః పరమాత్మేతి గీయతే.

సంసారదోషరహితము, అస్థూలాది లక్షణమును, అదృశ్యత్వాది గుణ కమును, అజ్ఞానమాలిన్య రహితమును, ఆనందపరమావధియును, సత్య స్వరూపమును, ప్రజ్ఞానమూర్తియును, సల్లక్షణమును పూర్ణ మును అగు నదియే తత్ పదార్థము - పరమాత్మ అని ఉపనిష త్తులు ఘోషించుచున్నవి.

సర్వజ్ఞత్వం పరేశత్వం తథా సంపూర్ణ శక్తితా,
వేదైః సమర్థ్యతే యస్య తద్ బ్రహ్మేత్యవధారయ.

సర్వజ్ఞుడని, పరేశుడని, సంపూర్ణశక్తిమంతుడని వేదములెవని సూచించుచున్నవో అదియే బ్రహ్మము.

యజ్జ్ఞానాత్ సర్వవిజ్ఞానం శ్రుతిషు ప్రతిపాదితమ్,
మృదాద్యనేక దృష్టాన్తైస్తద్ బ్రహ్మేత్యవధారయ.

ఉపపనిషత్తులలో మృత్తిక మైదలైన ఉదాహరణలతో దేనిని తెలిసి కొనిన సర్వము తెలియునో అదియే బ్రహ్మము.

యదానన్త్యం ప్రతిజ్ఞాయ శ్రుతిస్తత్ సిద్ధయే జగౌ,
తత్కార్యత్వం ప్రపంచస్య తద్ బ్రహ్మేత్యవధారయ.

శ్రుతులు ఎవని అనంతత్వమును చాటుతు, జగత్ - ప్రపంచ ములు ఎవనికార్యముగ వర్ణించుచున్నవో, అదియే బ్రహ్మము.

విజిజ్ఞాసతయా యచ్చ వేదా న్తేషు ముముక్షుభిః,
సమర్థ్యతే తియత్నేన తద్ బ్రహ్మేత్యవధారయ.

ముముక్షుజిజ్ఞాస్యముగ సర్వవేదాంతములు దేనిని సమర్థించు చున్నవో, అదియే బ్రహ్మము.

జీవాత్మనా ప్రవేశశ్చ నియన్తృత్వంచ తాన్ ప్రతి,
శ్రూయతే యస్య వేదేషు తద్ బ్రహ్మేత్యవధారయ.

కర్మఫలదాతయనియు, జీవాత్మరూపమున శరీరమున ప్రవేశించుట యును, అంతర్యామి రూపమున సర్వనియంత యగుట వర్ణించు చున్నవో, అదియే బ్రహ్మము.

కర్మణాం ఫలదాతృత్వం యస్యైవ శ్రూయతే శ్రుతౌ,
జీవానాం హేతుకర్తృత్వం తద్ బ్రహ్మేత్యవధారయ.

కర్మఫలదాత, జీవులను కర్మలయందు వినియోగించువాడని ఎవనిని శ్రుతి శ్రుతమగు చున్నదో, అదియే బ్రహ్మము.

తత్త్వం పదార్థౌ నిర్ణీతౌ వాక్యార్థ శ్చిన్త్య తే ధునా,
తాదత్మ్య మత్ర వాక్యార్థ స్తయోరేవపాదార్థయోః.

తత్, త్వం పదములను ప్రతిపాదించు వస్తువు నిర్ణయింపబడినది. ఇక వాక్యార్థము ఆ రెండుపదార్థముల ఐక్యమే వాక్యార్థము.

సంసర్గో వా విశిష్టో వా వాక్యార్థో నాత్ర సమ్మతః,
అఖణ్డైకరసత్వేన వాక్యార్థో విదుషాం మతః.

సంసర్గార్థము కాని, విశిష్టార్థము కాని వాక్యమునకు ఇచ్చట అన్వయ
ము కాదు. అఖండమును, ఏకరస స్వరూపమును అగు వస్తువును
వర్ణించుటయే వాక్య ప్రయోజనము.

ప్రత్యగ్ బోధో య ఆ భాతి సోఽద్వయానన్దలక్షణ.
అద్వయానన్దరూపశ్చ ప్రత్యగ్ బోధైక లక్షణః

బోధస్వరూపమగు ప్రత్యగాత్మ, అద్వితీయానందముస్వరూపమే
బ్రహ్మము.

ఇత్య మన్యోన్య తాదాత్మ్య ప్రతిపత్తిర్యదా భవేత్
అబ్రహ్మత్వం త్వమర్థస్య వ్యావర్తతే త్తదైవ హి.

ఈ విధముగ పరస్పరతాదాత్మ్య జ్ఞానము ప్రతిపాదింపబడునప్పడు,
త్వం పదార్థము యొక్క అబ్రహ్మత్వము వీగిపోవుచున్నది, నిషిద్ధమగు
చున్నది.

తదర్థస్య చ పారోక్ష్యం యద్యేవం కిం తతః శృణు,
పూర్ణానన్దైక రూపేణ ప్రత్యగ్ బోధోఽవతిష్ఠతే.

తత్ ప్రతిపాద్యవస్తువుయొక్క పరోక్షత్వముకూడా వ్యావృత్త్వమగు
చున్నది. పరస్పరతాదాత్మజ్ఞానమంకురించినప్పడు పూర్ణానంద
స్వరూపమున ప్రత్యగ్బోధ వెలయుచుండును.

తత్త్వమస్యాదివాక్యంచ తాదాత్మ్య ప్రతిపాదనే,
లక్ష్యౌ తత్త్వం పదార్థౌ ద్వా వుపాదాయ ప్రవర్తతే.

తత్త్వమస్యాది మహావాక్యములు ఉభయుల ఐక్యము ప్రతిపాదించు నప్పడు తత్, త్వం పదముల లక్ష్యార్థముననే ప్రవర్తిల్లును. లక్ష్యార్థము చైతన్యమే.

హిత్వా ద్వౌ శబలౌ వాచ్యౌ వాక్యం వాక్యార్థబోధనే,
యథా ప్రవర్తతేఽస్మాభిస్తథా వ్యాఖ్యాత మాదరాత్.

తత్త్వమస్యాది మహావాక్యములు నిజార్థమును ప్రతిపాదింపబోయి, సర్వజ్ఞత్వాది కించిజ్ఞత్వాదికమగు వాచ్యార్థమును పరిత్యజించి, ఏరీతిగ లక్ష్యార్థమున ప్రవర్తిల్లుచున్నవో మేము ఆదరముతో వివరించితిమి.

ఆలమ్బనతయా భాతి యోఽస్మత్ ప్రత్యయశబ్దయోః,
అన్తకరణ సమ్భిన్నబోధః స త్వంపదాభిధః.

ఏది అస్మత్ - ప్రత్యయముయొక్కయు, అస్మత్ శబ్దముయొక్క ఆలంబనత్వము అనగా విషయత్వరూపమున ప్రకాశమునందు చున్నదో, దేని బోధ అంతఃకరణముతో మిశ్రితమై కలుగుచున్నదో, అదియే త్వం పద - వాచ్యర్థము.

మాయోపాధి ర్జగద్యోనిః సర్వజ్ఞ త్వాదిలక్షణః,
పారోక్ష్యశబలః సత్యాద్యాత్మక స్తత్పదాభిధః.

మయయే ఉపాదిగా, తాను జగత్కారణమై, సర్వజ్ఞత్వాది లక్షణములతో శోభిల్లువాడు, పరోక్షత్వముతో మిళతమై సచ్చిదానందస్వరూపుడైన ఈశ్వరుడే త్వం పద - వాచ్యార్థము.

ప్రత్యక్ పరోక్షతైకస్య సద్వితీయత్వపూర్ణతా,
విరుధ్యతే యతస్త స్మాల్లక్షణా సంప్రవర్తతే.

ఒకే వస్తువున ప్రత్యక్ - త్వం, పరోక్షత్వముతో, సద్వితీయత, అఖండ త్వమును అను విరుద్ధధర్మములుండజాలవు గాన లక్షణయోనర్చబడు చున్నది.

మానాన్తరవిరోధే తు ముఖ్యార్థస్యాపరిగ్రహే,
ముఖ్యార్థేనావినాభూతే ప్రతీతి ర్లక్షణోచ్యతే.

ప్రమాణాంతరవిరోధమువలన ముఖ్యార్థము గ్రహించక, ముఖ్యార్థము నకు వ్యతిరేకమగు మరియొక అర్థము స్వీకరించుటే లక్షణ అన బడును.

తత్త్వమస్యాది వాక్యేషు లక్షణా భాగలక్షణా,
సోఽయ మిత్యాదివాక్యస్థ పదయోరివ నాపరా.

'సోయం దేవదత్తః - అతడే దేవదత్తుడు' - ఇత్యాది వాక్యములలోని పదములవలే, తత్త్వమస్యాది వాక్యమునకు జరుగు లక్షణ బాగలక్షణ యెగాని వేరుకాదు.

అహం బ్రహ్మేతి వాక్యార్థ బోధో యావద్దృఢీభవేత్,
శమాది సహిత స్తావ దభ్యసే చ్ఛ్రవణాదికమ్.

'అహం బ్రహ్మేస్మి - నేనే బ్రహ్మమను' అను వాక్యర్థబోధ దృడముకానం తవరకు, శమషట్కసంపపపత్తితో, శ్రవణ, మనన, నిధిధాసనములను జరుపవలెను.

శ్రుత్యాచార్యప్రసాదేన దృఢోబోధో యదా భవేత్.
నిరస్తా శేషసంసార నిదానః పురుషస్తదా.

శ్రుతి, గురువు - ఈ ఇరువురి అనుగ్రహమువలన దృఢజ్ఞానలబ్యము కాగ సంసారకారణమగు అవిద్య ఆ మూలాగ్రముగ ఆ పురుషుని నుండి తొలగిపోవును.

విశీర్ణ కార్యకరణో భూతసూక్ష్మై రనావృతః,
విముక్తకర్మనిగదః సత్య ఏవ విముచ్యతే.

కార్యకారణ రూపములగు శరీరేంద్రియములును, సూక్షభూతముల ఆవరణమును తోలగిపోగా, కర్మపాశము సడలిపోవును. అప్పడు ఆ సాధకుడు వెనువెంటనే పరమ పురుషార్థమగు ముక్తిని బొందును.

ప్రారబ్ధకర్మబోగేన జీవన్ముక్తో యదా భవేత్,
కించిత్కాల మనారబ్ధకర్మబన్ధస్య సంక్షయే.

నిరస్తాతిశయానన్దం వైష్ణవం పరమం పదమ్,
పునరావృత్తిరహితం కైవల్యం ప్రతిపద్యతే.

స్రంచితకర్మజాలము క్షీణించిపోవ, ప్రారబ్దకర్మబలమున జీవన్ముక్తి ప్రాప్తించి ఆనంద తారతమ్యమును పునరావృత్తిలేని ఏ విష్ణు పరమ పదము కలదో, ఆ కైవల్యము లభించును.
ఇతి శ్రీ శంకరభగవత్పూజ్యపాదవిరచిత వాక్యవృత్తిః.

శ్రీరామ.

వేదాన్తడిణ్డిమః

- వ్యాఖ్యానం : శ్రీ భాగవతుల శ్రీనివాసరావు

వేదాన్త డిణ్డిమా స్తత్త్వం ఏకముద్ఘోషయన్తి యత్ ।
ఆస్తాం పురస్తాత్ తత్తేజో దక్షిణామూర్తి సంజ్ఞితమ్ ॥ 1

వేదాంతములనగా, వేదముల చివరి భాగములు అనగా ఉపనిషత్తులు. కలగలసిన వేదరాశిని నాలుగు వేదములుగా ' వ్యాసము ' (విభజనము) చేసిన వేదవ్యాస మహర్షియే షడ్దర్శనములలో చివరిది అయిన ' ఉత్తర మీమాంసా (వేదాన్త) దర్శనము 'ను (బ్రహ్మ సూత్రములను) రచించుటనుబట్టియే వేదాంత శాస్త్రము యొక్కపారమ్యము తెలియుచున్నది. అయినను, అధికారి భేదమునుబట్టి ఆయా దర్శనముల ప్రయోజనము ఉండనే యున్నది.

'డిణ్డిమః' అనగా భేరీ, ఢంకా, ఢక్కా, మొ.నవి. వేదాన్తశాస్త్రము ఇతర శాస్త్రములనుద్దేశించి, భేరీ మ్రోగించినట్లుగా, ప్రతిజ్ఞాపూర్వకముగా, నిష్కర్షగా, నిశ్చయాత్మకముగా ప్రకటించు సిద్ధాంత వచనములకు ' వేదాన్తడిణ్డిమము' లని పేరు. నారాయణ ... వ్యాస - శుక - గౌడపాద - గోవింద - శంకరాచార్య - ఈ గురు శిష్య పరంపరలో సాక్షాత్ శంకరావతారులయిన జగద్గురు శ్రీఆది శంకరాచార్యులవారే, ఈ వేదాంత డిండిమఘోషను వినిపించుటకన్న ఔచిత్యమేమున్నది? వేదాన్తడిణ్డిమములు ఏ ఒకేఒక తత్త్వమును ఘోషిస్తున్నాయో, శ్రీదక్షిణామూర్తి అను పేర వ్యవహరింపబడునట్టి అట్టి తేజఃపుంజము మా ఎదురుగా ఉండుగాక !

ఆత్మానాత్మ పదార్థౌ ద్వౌ భోక్తృభోగ్యత్వ లక్షణౌ ।
బ్రహ్మైవాత్మా న దేహాదిః ఇతి వేదాన్తడిణ్డిమః. ॥ 2

ఈ జగత్తులో ఆత్మ, అనాత్మ అనే రెండు పదార్థాలు కనిపిస్తున్నాయి. విషయములను అనుభవించే (భోక్త) లక్షణము ఆత్మది; అనుభవింపబడే విషయములుగా ఉండే (భోగ్య) లక్షణము అనాత్మది. సర్వవ్యాపకము, చిద్రూపము (చైతన్యస్వరూపము) అయిన బ్రహ్మయే ఆత్మ; స్వతహాగా చైతన్యములేనట్టిన్నీ, ఆత్మవ్యాపితము లగుట వలననే చేతనములుగా భాసించునట్టిన్నీ, జడపదార్థములు ఐనట్టిన్నీ దేహ, ఇన్ద్రియ, ప్రాణ,మనో, బుద్ధి, అహంకారము మొ.నవి ఆత్మ కానేకావు. అని వేదాన్త డిణ్డిమము.

జ్ఞానాజ్ఞానే పదార్థౌ ద్వౌ ఆత్మనో ముక్తిబన్ధదౌ ।
జ్ఞానాన్ముక్తి ర్నిబన్ధో2న్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 3

ఈ జగత్తులో జ్ఞానము, అజ్ఞానము అనే రెండు పదార్థాలు కనిపిస్తున్నాయి. అవి దేహికి ముక్తిని, బంధాన్ని ఇచ్చేవి. అజ్ఞానము వలననే బంధము (జనన - మరణ; సుఖ - దుఃఖాది చక్రభ్రమణము) కలుగుతుంది; జ్ఞానము వలననే అట్టి బంధము నుండి ముక్తి (మోక్షము, అనగా అఖండ నిరంతర శాశ్వత ఆనందానుభూతి) కలుగుతుంది. అని వేదాన్త నిశ్చయము.

సుఖదుఃఖే పదార్థౌ ద్వౌ ప్రియావిప్రియకారకే ।
సుఖం బ్రహ్మ జగ ద్దుఃఖం ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 4

ఈ జగత్తులో సుఖము, దుఃఖము అనే రెండు పదార్థాలు కనిపిస్తున్నాయి. సుఖము ప్రియంగా, ఇష్టంగా ఉంటుంది: దుఃఖము అప్రియంగా, అయిష్టంగా ఉంటుంది. బ్రహ్మ సుఖస్వరూపమైనది; జగత్తు దుఃఖస్వరూపమైనది. అని వేదాంత ఘోషణము.

సమష్టి-వ్యష్టి రూపౌ ద్వౌ పదార్థౌ సర్వసమ్మతౌ ।
సమష్టి రీశ్వరో వ్యష్టిర్ జీవో వేదాన్త డిణ్డిమః. ॥ 5

ఈ జగత్తులో సమష్టి రూపము,వ్యష్టి రూపము అయిన రెండు పదార్థాలు కనిపిస్తున్నాయి. అవి అందరికీ అనుభవంలో ఉన్నవే. వృక్షం వ్యష్టి - వనం సమష్టి; గ్రామం వ్యష్టి - దేశం సమష్టి; ఘటాకాశం వ్యష్టి-మహాకాశం సమష్టి . అలాగే జీవుడు వ్యష్టి - ఈశ్వరుడు సమష్టి. అని వేదాంత ప్రవచనం.

జ్ఞానకర్మ పదార్థౌ ద్వౌ వస్తు కర్త్రాత్మ-తన్త్రకౌ ।
జ్ఞానాన్మోక్షో న కర్మభ్యః ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 6

ఈ జగత్తులో జ్ఞానము, కర్మము అనే రెండు పదార్థాలు కనిపిస్తున్నాయి. జ్ఞానము వస్తు తంత్రాత్మకం; కర్మము కర్తృతంత్రాత్మకం. అనగా, జ్ఞానము అనేది వస్తువుయొక్క స్వరూప స్వభావాలపై ఆధారపడి ఉంటుంది కాని కర్త (ద్రష్ట , జ్ఞాత) యొక్క స్వభావ, క్రియ లపై ఆధారపడి ఉండదు. దీనికి విరుద్ధంగా, కర్మ అనేది కర్త యొక్క స్వభావ, క్రియలపై ఆధారపడి ఉంటుంది కాని వస్తువుయొక్క స్వరూప స్వభావాలపై ఆధారపడి ఉండదు. ఉదా : బంగారపు వస్తువును చూసినపుడు - దాని ద్రవ్యం (బంగారం) యొక్క స్వరూప స్వభావాలను ఉన్నవి ఉన్నట్లుగా గుర్తించడం జ్ఞానము (వస్తుతంత్రం, వస్త్వధీనం) అవుతుంది; దాని యొక్క నామ, రూప, క్రియా, ప్రయోజనాలను గుర్తించి వ్యవహరిం

చడం, దానితో కోరుకున్న నగను తయారు చేయడమన్నది కర్మము (కర్తృత్తంత్రం, కర్త్ర ధీనం) అవుతుంది. బంధం అనేది అజ్ఞానం వల్లనే వచ్చింది కాబట్టి, మోక్షం అనేది జ్ఞానం వల్లనే కలుగుతుంది; కర్మల వల్ల కాదు. అని వేదాంత డిణ్డిమము.

శ్రోతవ్యా-శ్రావ్య రూపౌ ద్వౌ పదార్థౌ సుఖదుఃఖదౌ ।
శ్రోతవ్యం బ్రహ్మ నై వాన్యత్ ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 7

ఈ జగత్తులో శ్రోతవ్యం (వినదగినది, వినవలసినది), అశ్రావ్యం (వినదగనిది, వినకూడనిది)అనే రెండు పదార్థాలు కనిపిస్తున్నాయి. శ్రోతవ్యం సుఖాన్నిస్తుంది; అశ్రావ్యం దుఃఖాన్ని కలిగిస్తుంది. బ్రహ్మవిషయమే శ్రోతవ్యము (వినదగినది, వినవల సినది); జగద్విషయములు అశ్రావ్యములు (వినదగనివి, వినకూడనివి).
అని వేదాంత భేరి.

చిన్త్యా-చిన్త్యపదార్థౌ ద్వౌ విశ్రాన్తి - శ్రాన్తి దాయకౌ ।
చిన్త్యం బ్రహ్మ పరం నాన్యత్ ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 8

ఈ జగత్తులో చింత్యం (ఆలోచింపదగినది, ఆలోచింపవలసినది), అచింత్యం (ఆలోచింపదగనిది, ఆలోచింపకూడనిది) అనే రెండుపదార్థాలు కనిపిస్తున్నాయి. చింత్యము (ఆలోచింపదగినది, ఆలోచింపవలసినది) విశ్రాంతిని, శాంతిని కలిగి స్తుంది; అచింత్యం (ఆలోచింపదగనిది, ఆలోచింపకూడనిది) శ్రాంతిని, అశాంతిని కలిగిస్తుంది. బ్రహ్మవిషయమే చింత్యం (ఆలోచింపదగినది, ఆలోచింపవలసినది); జగద్విషయములు అచింత్యములు (ఆలోచింపదగనివి, ఆలోచింపకూడనివి).
అని వేదాంతభేరి.

ధ్యేయా-ధ్యేయ పదార్థౌ ద్వౌ ధీసమా ధ్యసమాధిదౌ ।
ధ్యాతవ్యం బ్రహ్మ నైవాన్యత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 9

ఈ జగత్తులో ధ్యేయము (ధ్యానింపదగినది, ధ్యానింపవలసినది), అధ్యేయము (ధ్యానింపదగనిది, ధ్యానింపకూడనిది) అనే రెండు పదార్థాలు కనిపిస్తున్నాయి. ధ్యేయవస్తువు బుద్ధికి సమాధినిష్ఠను కలిగిస్తుంది; అధ్యేయవస్తువులు సమాధినిష్ఠను కుదరనివ్వవు. బ్రహ్మవిషయమే ధ్యాతవ్యము (ధ్యానింపదగినది, ధ్యానింపవలసినది); జగద్విషయములు అధ్యాతవ్యములు (ధ్యానింపదగనివి, ధ్యానింపకూడనివి).
అని వేదాంత నిశ్చయము.

శ్రీరామ.

వేదాన్తడిణ్డిమః - 2వ భాగం

- వ్యాఖ్యానం : శ్రీ భాగవతుల శ్రీనివాసరావు

యోగినో భోగినో వాఽపి త్యాగినో రాగిణోఽపి చ ।
జ్ఞానాన్మోక్షో న సన్దేహః ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 10

ఆ భోగి, యోగి, రాగి, త్యాగి ఎవరికైనాసరే, జ్ఞానం వలననే మోక్షసిద్ధి. ఇందులో సందేహం లేదు. అని వేదాంత ఉద్ఘోష.

మనుజులలో అన్నిస్థాయిలవారూ ఉంటారు. బాహ్యజగత్తులోనున్న - శబ్దస్పర్శరూపరస గంధములనే పంచగుణములను తరతమభేదములతో కలిగియున్న - విషయ బాహుళ్య మును అనుభవించ వలెననే తపన కలవారు భోగులు. దీనికి విరుద్ధంగా, బాహ్యవిషయా లను ఉపేక్షించి, ఆంతరిక సాధనలతో ధ్యానసమాధులను అనుభవించవలెననే తపన కల వారు యోగులు. అనుకూల విషయములందు అనురాగము, ప్రతికూల విషయములందు ద్వేషము కలిగియుంటూ, సుఖసాధనములుగా భావింపబడే ధనాది వస్తుసంచయమునకై, కర్మలు చేయుటయందు ఆసక్తి కలవాడు 'రాగి' . దీనికి విరుద్ధంగా, విషయములందు ఉన్నది సుఖాభాసమేకాని సుఖము కాదనియు, నిజమైన శాశ్వత సుఖము ఆత్మయందే ఉన్నదనియు గ్రహించి, ఒక్కొక్క బరువును దించుకునే ప్రయత్నంగా, కనీస అవసరాలను మించిన ఆర్జన చేయకుండా, దానధర్మాదులు చేస్తూ, దురితక్షయకారక కర్మలుమాత్రం చేస్తూ, సర్వకర్మఫలాలనూ ఈశ్వరార్పణం చేసే దృక్పథం కలవారు 'త్యాగులు'.
ఎవరికైనా సరే, మోక్షం కావాలంటే, జ్ఞానమే మార్గం.

న వర్ణాశ్రమ సంకేతైః న కర్మోపాసనాదిభిః ।
బ్రహ్మజ్ఞానం వినా మోక్షః ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 11

బ్రహ్మజ్ఞానము లేనిదే - వర్ణాశ్రమ ఉచితములైన బాహ్య చిహ్నముల ధారణ వలనగానీ, బాహ్య ఆచారములవలనగానీ; లేక కర్మ - భక్తి - ఉపాసనాది ఆంతరిక సాధనలవల్ల గానీ మోక్షం లభించదు. అని వేదాంత ఘోషణము. మరి ఇవి అన్నీ అనవసరమేనా అంటే - ఈ యితర సాధనలు అన్నీ, బ్రహ్మజ్ఞానమునకే దారి తీసేటట్లుగా ఉండాలి కాని, రాగ ద్వేషాలు, త్రిగుణాలు, అహంకారం బలపడేటట్లు ఉండకూడదు. మాంసవిక్రయమే స్వ(కుల)వృత్తిగా గల ధర్మవ్యాధుడు - స్వధర్మనిర్వహణ వల్ల కలిగిన ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవంతో, జ్ఞానయుత నిరహంకార శాంతచిత్తంతో - తపోబ్రహ్మచర్యాది స్వధర్మం

పాటిస్తున్నప్పటికీ అహంకారం, కామక్రోధాదులు నశించని కౌశికునికి జ్ఞానోపదేశం చేయ గలిగాడు ! ఆయా వర్ణాశ్రమాలకు వ్యవస్థాపరంగా నిర్దేశింపబడిన ధర్మాలు వేరువేరైనా గాని, జ్ఞానానందానికి మాత్రం అందరూ అధికారులే ! ఈ జ్ఞానం వ్యాసప్రోక్తమైన అష్టాదశ పురాణాలద్వారా మానవమాత్రులందరికోసం వెదజల్లబడింది !
ఇదీ మన సంస్కారం యొక్క ఆదర్శం, ఔన్నత్యం !
వర్ణాశ్రమ వ్యవస్థ అనేది భారతీయ సనాతన జీవన విధానం యొక్క వైశిష్ట్యం.ఒక సమాజం ఒక వటవృక్షం వలె బలిష్ఠంగా, ఆరోగ్యంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతూ, దీర్ఘకాలంపాటు మనుగడ సాగించాలంటే, ఒక చక్కటి సామాజిక వ్యవస్థ అవసరం.
ఆ వ్యవస్థలో - అన్ని వర్గాల ప్రజలూ ఆత్మగౌరవంతో పుష్టిని, తుష్టిని పొందుతూ, పరస్పర సహకారంతో, శాంతి-సామరస్యాలతో, పర్వదిన ఉత్సవాలలో అందరూ ఆనందం పంచుకునేటట్లుగా ఉండాలి ! అనారోగ్యకరమైన, మితిమీరిన పోటీ ఉండకూడదు. ఎవరి జీవనశైలిని వారు ముందుగానే గ్రహించి, కొద్దికాలపు ప్రాథమిక విద్య అనంతరం, ఆయా నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకే విద్యాభ్యాసకాలంలో అధికభాగాన్ని వినియోగించేటట్లు ఉండాలి ! ఒక్కో తరం గడిచేకొద్దీ అనుభవం, పరిశోధన, నైపుణ్యాలు పెరుగుతూ ఉండాలి ! ఏ సమాజ సౌధానికైనా, మూల స్తంభాలు నాలుగు - 1. జ్ఞాన విజ్ఞా నాలు, 2. పాలన రక్షణలు, 3. వ్యవసాయ (ఉత్పత్తి) వాణిజ్యాలు, 4. పై మూడు రంగా లను దోహదపరచే సేవారంగం.

ఏకాలంలోనైనాగానీ, ఏపేరుతో పిలిచినాగానీ, ప్రతిసమాజంలోనూ ఈ నాలుగు రంగాలు (వర్గాలు) ఉంటూనే వస్తున్నాయి. అత్యంత సమర్థవంతంగా ఆదర్శసమాజ నిర్మాణ రచన గావించటానికి - రాజ్య అధికార విస్తరణాకాంక్ష లేని, మతసామ్రాజ్య విస్తరణాకాంక్ష లేని, అర్థకామములందు నిరీహులై, స్వార్థరహితులు లోకసంగ్రహదీక్షాపరులై, సర్వత్ర-సమద ర్శన- యోగులైన మన భారతీయ మహర్షులకంటె - యోగ్యులైన వారెవరు? వ్యక్తికి జన్మతః వచ్చే పరిమితులు ఏవి? - వ్యక్తియొక్క యోగ్యత, గుణగణాలు, స్వయంకృషివల్ల రాదగిన స్థాయిలు ఏవి? సుఖసాధనాలలో హెచ్చుతగ్గులు ఉన్నాగానీ,అందరూ సమానంగా ఆనందాన్ని అనుభవించగల జ్ఞాన-విజ్ఞానాలు అందించిన మన మహర్షులకంటె సామ్య వాదులు ఉంటారా?

వ్యక్తిస్వేచ్ఛ, సమాజశ్రేయస్సుల మధ్య దేనికి ఎంత ప్రాధాన్యం ఇవ్వాలి అనేది ఆయా సమాజలక్ష్యాలకు అవసరాలకు అనుగుణంగా ఆయా కాలాలలోని ఆయా సమాజనిర్మా తల దృక్పథాన్నిబట్టి ఉంటుంది. వేల సంవత్సరాలుగా, వ్యక్తియొక్క విశృంఖల స్వేచ్ఛకు కళ్ళెంవేస్తూ, వ్యక్తిపై సామాజిక కట్టుబాట్ల ఆధిపత్యాన్ని నిర్దేశించి, ఉత్తరోత్తరా బలపడు తూండే సమాజనిర్మాణం గావించిన మన మహర్షుల దూరదృష్టి వలననే, ఈనాటి భారత జాతి ప్రపంచానికే మార్గదర్శనం చేయగల జగద్గురు స్థానంలో సగర్వంగా నిలబడి ఉంది!

దీనికి భిన్నంగా, ‘ కళలు కళలకోసమే ! ’ అనీ; ‘ సమాజశ్రేయస్సు కన్నా వ్యక్తిస్వేచ్ఛాస్వాతంత్ర్యాలే ప్రధానం ’ అనీ; ‘ మత పెద్దలకు రాజకీయ శాసనాధికారం ఉండాలి ’ అనేటటువంటి వాదాలతో సమాజ నిర్మాణం గావించిన పాశ్చాత్య నాగరికతలు చాలావరకు కాలగర్భంలో కలిసిపోగా, మిగిలినవి అశాంతి అరాచకాలపాలై, దారీతెన్నూ తోచక, మార్గనిర్దేశనం కొరకై, మన భారతదేశం వైపు అర్రులు చాస్తున్నాయి ! అయితే వారిలోని స్వా(దుర)భిమానపూరితులైన అసూయాపూరితులైన మేథావులు మాత్రం, మన ఔన్నత్యాన్ని తగ్గించేందుకు మార్గంగా, మన గొప్పతనాలన్నిటినీ అల్పత్వాలుగా, ఒక ప్రణాళిక ప్రకారం ప్రచారం చేస్తూ వచ్చారు; వస్తూన్నారు ! మనలో చాలామంది - అమాయకంగానో, అవగాహన లేకనో, భౌతికమాత్ర దృష్టితోనో, ‘ క్రొత్త ఒక వింత; పాత ఒక రోత ’ అనే ఆకర్షణాపూరిత ధోరణితోనో, ఆధునిక విద్యావిధానంలోని లౌకికమాత్రవాదం ప్రభావం వల్లనో - వారి ప్రచారాన్ని నమ్మటం జరుగుతోంది. కొంతమంది వారు చూపేప్రలోభాలకు లోనై - బంగారాన్ని వదిలి కాకిబంగారాన్ని పుచ్చుకున్నట్లుగా - మతం మార్చుకుంటున్నారు. ఎంతటి దయనీయ పరిస్థితి ! ప్రభుత్వం యొక్క జాగరూకత, జాతీయ సంస్కృతీ పరిరక్షణ చర్యలు లేనిదే మనం ఏం చేయగలం? జనుల అవగాహనా స్థాయిని పెంచే కృషి తప్ప!

పరోక్షబ్రహ్మజ్ఞానం అపరోక్షబ్రహ్మజ్ఞానంగా (స్వానుభూతిగా) పరిపక్వం చెందటమే మోక్షం ! ఇది వేదాంత నిశ్చయం !

> అసత్య స్సర్వసంసారో రసాభాసాది దూషితః ।
> ఉపేక్ష్యో , బ్రహ్మ విజ్ఞేయం ఇతి వేదాన్తడిణ్డిమః. ॥ 12

చైతన్యరసమే సత్యమైనది, శాశ్వతమైనది. రసవిహీనమైనప్పటికీ రసవంతమువలె కనబడుచుండుటయే ‘ రసాభాస ’ ! ఈ సంసారము, జగత్తు అంతా జడమైనది, రసాభాసదోషము కలది, అసత్యమైనది; అందుచే ఉపేక్షింపబడ దగినదియేకాని, అపేక్షింపబడ (వెంటబడ) దగినదికాదు. బ్రహ్మ మాత్రమే విశ్వప్రయత్నంతో తెలియబడ దగినది. అని వేదాంత ఉపదేశము.

> వృథాక్రియ-వృథాలాపాన్ వృథావాదాన్ మనోరథాన్ ।
> త్య క్త్వైకం బ్రహ్మ విజ్ఞేయం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 13

వ్యర్థమైన పనులను, వ్యర్థమైన మాటలను, వ్యర్థమైన వాదోపవాదములను, వ్యర్థమైన కోరికలను వదలిపెట్టి,ఏకం అద్వితీయం అయిన బ్రహ్మయే తెలియబడ దగినది. అని వేదాంత ఆదేశము.

ప్రతి పనికి ప్రయోజనం, ఫలితం ఉండితీరుతుంది.ఏ పనులయొక్క ఫలితం అపసవ్యంగా ఉంటుందో, ఏ పనులయొక్క ఫలితం సవ్యంగా ఉన్నప్పటికీ లక్ష్యసాధనకు ఉపకరించదో, లేక తాత్కాలికంగా క్షణికంగా ఉంటుందో, అట్టివన్నీ వ్యర్థమైన పనులే ! వాటివల్ల అమూల్యమైన జీవితకాలం తరిగిపోతుందే గాని, అభ్యుదయం కలగదు !

ప్రసారసాధనాలు బహుసంఖ్యాకంగా నిరంతరాయంగా (24X7) పని చేస్తూండటంతో, వ్యాపార పోటీ మితిమీరి పోవడంతో, వార్తలకన్న ' వార్తా కథనాల 'ను అతిగా ప్రసారం చేయక తప్పటం లేదు. సంచలనాత్మకత, స్వీయ వ్యాపారాభివృద్ధులే ప్రధాన లక్ష్యాలు అయ్యాయి;సమాజహితం,సమాజం పై ప్రభావం వంటి అంశాలు అప్రధానం అయ్యాయి. అందువలన,వృథాలాపాలు, వృథావాదాలు పెచ్చరిల్లిపోతున్న ఈ రోజులలో, ఆచార్యుల వారి ఈ శ్లోక ఉపదేశం అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకుంది.

స్థితో బ్రహ్మాత్మనా జీవో బ్రహ్మ జీవాత్మనా స్థితమ్ ।
ఇతి సమ్పశ్యతాం ముక్తిః ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 14

జీవుడు బ్రహ్మాత్మకుడు అయిఉన్నాడు; బ్రహ్మం జీవరూపంగా ఉంటున్నది. ఈవిధంగా దర్శనం చేయగలవారికి ముక్తి లభిస్తుంది. అని వేదాంత సూక్తి.

జీవో బ్రహ్మాత్మనా జ్ఞేయో జ్ఞేయం జీవాత్మనా పరమ్ ।
ముక్తి స్తదైక్య విజ్ఞానాత్ ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 15

జీవుడిని బ్రహ్మాత్మకుడిగా తెలియాలి; పరము(బ్రహ్మము)ను జీవాత్మకంగా తెలియాలి. జీవబ్రహ్మల ఐక్యాన్ని తెలియటం ద్వారానే ముక్తి కలుగుతుంది. అని వేదాంత ఘోషణము.

ఘటాకాశమును జీవునిగాను,మహాకాశమును బ్రహ్మముగాను భావిస్తే - ఘటాకాశం మహాకాశం కంటె ఏవిధంగా భిన్నం (వేరు), అదే విధంగా జీవుడు కూడ బ్రహ్మకంటె వేరుకాడు; ఇద్దరూ ఒక్కటే అనే జ్ఞానంవల్లనే ముక్తి.

సర్వాత్మనా పరం బ్రహ్మ శ్రోతు రాత్మతయా స్థితమ్ ।
నాయాస స్తత్త్వవిజ్ఞప్తౌ ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 16

పరమైన బ్రహ్మము వేదాంత శ్రవణం చేయువాని నిజ(ఆత్మ)స్వరూపంగానే అన్నివిధముల ఉన్నది. అందుచే, తత్త్వజ్ఞానం పొందటంలో (నిజ తత్త్వమును ఇదీ అని గుర్తించటంలో) ఏవిధమైన ఆయాస - ప్రయాసలూ ఉండవు. అని వేదాంత అనునయము.

ఐహికం చాముష్మికం చ తాపాన్తం కర్మసఞ్చయమ్ ।
త్యక్త్వా , బ్రహ్మైవ విజ్ఞేయం ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 17

ఐహిక కర్మలు, ఆముష్మిక కర్మలు అన్నీకూడ తాపమే అంతముగా కలిగినట్టివి. అట్టి కర్మలను వదలిపెట్టి, బ్రహ్మమే తెలియబడ దగినది. అని వేదాంత నిశ్చయము.
అన్ని కర్మలకుకూడ భవిష్యత్తులో (అది ఈ జన్మలోనే కావచ్చు, ఉత్తర జన్మలలో కావచ్చు) ఫలితం ఉండియే తీరుతుంది. ఈ పనులను రెండు రకాలుగా విభజించవచ్చు - తనకోసం చేసుకునేవి, పరులకోసం చేసేవి. తనకోసం చేసుకునే కర్మలు రెండు రకాలు: మొదటివి యితరులమీద ప్రభావం చూపనివి. వీటివల్ల పుణ్యపాపాలు రావు; లౌకిక కర్మలయితే లౌకిక ఫలితాలను యిచ్చి ఊరుకుంటాయి; ఆముష్మిక ఆధ్యాత్మిక కర్మలయితే - మనోబుద్ధులకు సద్వాసనా సంస్కారం కలిగిస్తూ, దుర్వాసనా క్షయమును చేస్తూ, ఆత్మోన్నతికి దారితీస్తాయి. తనకోసం చేసుకునే కర్మల లోనే రెండవ రకంవి: ఇవి పరులమీద ప్రభావం చూపేటటువంటివి. పరులకు మేలు జరిగే పనులు పుణ్యాన్ని యిస్తాయి; పరులకు కష్టనష్టాలు కలిగే పనులు పాపాన్ని యిస్తాయి.అయితే, ప్రధానదృష్టి స్వార్థసాధనయే గనుక, ఈ పుణ్యపాపాల పరిమాణం తక్కువగానే ఉంటుంది. ఇక, స్వార్థప్రయోజనం ఏమాత్రం లేక, కేవలం పరులకోసమే చేసే పనులలో - పుణ్యపాపాలు అత్యధికంగా ఉంటాయి. 'పరోపకారః పుణ్యాయ, పాపాయ పరపీడనం ' అని వేదవ్యాసులు చెప్పనే చెప్పారు ! పుణ్యాలు లాభకరమేగదా ! మరి ఆచార్యులవారు ' అన్ని కర్మలూ తాపాంతములే ' అనడంలో ఔచిత్యం ఏమిటి? అంటే - పుణ్యకర్మల ఫలితం అయినా అనుభవించనిదే తీరదు గదా! అనుభవిస్తే తరిగిపోతుందిగదా! - బ్యాంకు ఖాతాలోని సొమ్ము ఖర్చు చేసినకొద్దీ హరించుకుపోయినట్లుగా! అసలు లేనివానికన్న బ్రతికి చెడినవాని బాధ అధికం! ' క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి ' అన్నట్లుగా, ' పునరపి జననం, పునరపి మరణం ...' అనే చక్రభ్రమణంలో చిక్కుకుంటాడు. సుఖదుఃఖాల ఆటుపోట్లు భరించాల్సి వస్తుంది. ఎవ్వరి జీవితం పరిశీలించినా - అనుభవించే సుఖశాంతులకన్న, అనుభవించలేకపోతున్న కోరికలు, తాపత్రయాలు, అశాంతుల పాలు ఎన్నో రెట్లు ఎక్కువ! అందుకే, వివేకవంతులు మోక్షాన్ని - అనగా దుఃఖస్పర్శలేని నిరంతర శాశ్వత సుఖాన్ని - అనగా జన్మరాహిత్యాన్ని తీవ్రంగా కోరుకుంటారు. వీరినే 'ముముక్షువులు ' అంటారు. వీరి ఏకైక కర్తవ్యం సద్గురువును ఆశ్రయించి బ్రహ్మాత్మైక్య జ్ఞానాన్ని పొందడమే !

అద్వైత ద్వైతవాదౌ ద్వౌ సూక్ష్మస్థూలదశాం గతౌ ।
అద్వైతవాదా న్మోక్ష స్స్యా దితి వేదాన్త డిణ్డిమః. ॥ 18

ఈ లోకంలో ద్వైతము, అద్వైతము అని రెండు వాదాలు ఉన్నాయి. ద్వైతము జాగ్రదవస్థ యందలి స్థూలప్రపంచంలోని అనుభవానుసారం బోధిస్తుంది. చూసే నేను, చూడబడే నీవు

వేరు వేరు అని చెబుతుంది. జీవుడువేరు, ఈశ్వరుడు వేరు అని చెబుతుంది. ఆరాధ్యుడైన భగవంతుడు,ఆరాధకుడైన భక్తుడు వేరుఅని చెబుతుంది.భక్తిసాధనలలో పండిన భక్తులకు వారివారి ఆరాధ్యదైవం యొక్క (శివ,కేశవాది)సారూప్య,సాలోక్య, సామీప్య మోక్షస్థాయిలలో అఖండానంద స్థితిని చెబుతుంది. అత్యధికసంఖ్యాక జనులకు అర్ధమయ్యేరీతిలో, సులభ సాధ్యమైన సాధనారీతులతో, ఉత్తరోత్తర ఆధ్యాత్మిక కక్ష్యలవైపు నడిపిస్తుంది ద్వైతబోధ!

ఇక అద్వైతమో - స్వప్న, సుషుప్త్యవస్థలయందలి సూక్ష్మ, కారణ ప్రపంచాలలోని అనుభవా నుసారం బోధిస్తుంది. ద్వైతపరిథిని దాటిన స్థాయిలోని - ఆ రెంటికీ మూలమైన - ఏకైక మూలతత్వాన్ని విచారిస్తుంది. పునరావృత్తి రహితము, ఉత్తమోత్తమ స్థితి యైన, కైవల్య మోక్షం యొక్క స్వరూప స్వభావాల్ని బోధిస్తుంది. ఆ స్థితి బ్రహ్మాత్మైక్యవిజ్ఞానం వల్లనే కలు గుతుంది అని చెబుతుంది.ఆ జ్ఞానసాధనకు అర్హతలను, మార్గాలను ఉపదేశిస్తుంది. అద్వైతము వలననే పునరావృత్తిరహిత కైవల్య మోక్షసిద్ధి. అని వేదాంత భేరి!

****

శ్రీరామ.

వేదాన్తడిణ్డిమః

- వ్యాఖ్యానం : శ్రీ భాగవతుల శ్రీనివాసరావు

కర్మిణో వినివర్తన్తే నివర్తన్తే ఉపాసకాః ।
జ్ఞానినో న నివర్తన్తే ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 19

కర్మిష్ఠులు తిరిగి వస్తారు (పునర్జన్మ పొందుతారు). ఉపాసకులూ తిరిగి వస్తారు. కాని జ్ఞానులకు మాత్రం పునర్జన్మ ఉండదు. అని వేదాంత ఘోషణము. చేసే ప్రతి కర్మకూ ఫలం ఉండితీరుతుంది. ఆ ఫలం అనుభవించటానికై దేహం ఉండితీరాలి. ఈదేహం పతనమయ్యే సమయానికి మిగిలిపోయిన కర్మఫలాలను అనుభవించటం కోసం మరలా దేహాన్ని ధరించక తప్పదు. అదే జన్మ పరంపర ! ఉపాసన కూడ మానసిక కర్మయే; అందుచే పునర్జన్మ ఉంటుంది. జ్ఞానులు చేసేవి కర్మాభాసములే కాని కర్మలు కావు గను కనూ, జ్ఞానాగ్ని సర్వకర్మలను భస్మీపటలము చేస్తుందనే గీతావచనానుసారంగానూ జ్ఞాను లకు పునర్జన్మ ఉండదని నిశ్చయము.

పరోక్షాసత్ఫలం కర్మ , జ్ఞానం ప్రత్యక్ష సత్ఫలమ్ ।
జ్ఞాన మేవాభ్యసే త్తస్మాత్ ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 20

కర్మలకు ఫలం భవిష్యత్తులో పరోక్షంగానూ, అశాశ్వతంగానూ వస్తుంది. ఆత్మ-జ్ఞానము నకు ఫలం వర్తమానంలోనే ప్రత్యక్షంగానూ, శాశ్వతంగానూ సిద్ధమయ్యే ఉంటుంది. అందుచే, (కర్మలను బాధ్యతా - నిర్వహణకు అవసరమైనంత వరకే పరిమితం చేసు కుంటూ), జ్ఞాన సాధనలనే అభ్యసించాలి. అని వేదాంత ఉపదేశం.

వృథాశ్రమో2యం విదుషాం వృథా2యం కర్మిణాం శ్రమః ।
యది న బ్రహ్మవిజ్ఞానం ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 21

బ్రహ్మవిజ్ఞానం కలగనిచో, కర్మనిష్ఠుల శ్రమ వృథా! విద్వాంసుల శ్రమ వృథా! అని వేదాంత ఉద్బోధనం. కర్మనిష్ఠులకూ జ్ఞానం ఉంటుంది; ఐతే అది ‘ ఏ కర్మలు ఎలా చేస్తే ఏయే ఫలాలు వస్తాయి ’ అనే జ్ఞానం. విద్వాంసులకూ జ్ఞానం ఉంటుంది; ఐతే అది ‘ ఆత్మేతర దృశ్య-విషయ విజ్ఞానం ’ మాత్రమే . కాని జగద్గురువులు ‘ జ్ఞానులు ’ అని వ్యవహరించే వారికి ఉండేది ‘ ఆత్మజ్ఞానం, బ్రహ్మజ్ఞానం, బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానం ’. ఇదియే సర్వశ్రేష్ఠ జ్ఞానం అని సకల భారతీయ ఆర్షవిజ్ఞాన సారాంశం !

అలం యాగై రలం యోగై రలం భుక్తై రలం ధనైః ।
పరస్మిన్ బ్రహ్మణి జ్ఞాతే ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 22

పరబ్రహ్మ-జ్ఞానమే గనుక కలిగినట్లైతే, ఇక యాగాలు, యోగాలు, భోగాలు, ధనములు 'ఇవన్నీ ఇక చాలు!' అనే పూర్ణ సంతృప్తి, ఆప్త-కామత్వం లభిస్తాయి ! ఇవన్నీ ఫలవంత ములైన కర్మలే గనుక, జ్ఞానగమ్య స్థితికి సాక్షాత్తుగా సహకారులు కావు. అని వేదాంత నిశ్చయము.

అలం వేదై రలం శాస్త్రై రలం స్మృతి పురాణకైః ।
పరమాత్మని విజ్ఞాతే ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 23

పరమాత్మ-విజ్ఞానమే గనుక కలిగితే, శ్రుతులు, స్మృతులు, పురాణాలు, శాస్త్రాలు ఇక చాలును. వాటివలన రాదగిన పరమఫలం అందినట్లే ! అని వేదాంత ఉపదేశము.

నర్చా న యజుషాఽర్థోఽస్తి న సామ్నాఽర్థో స్తి కశ్చన ।
జ్ఞాతే బ్రహ్మాత్మవిజ్ఞానే ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 24

' ఆత్మయే బ్రహ్మ ' అనే విజ్ఞానం కలిగితే, ఇక ఋక్-యజుస్-సామ వేదములచే పొందద గిన ప్రయోజనమేదీ లేదు. అని వేదాంత భేరి. సకల పరాపర విద్యలకు, ఆత్మానాత్మ విజ్ఞా నములకు వేదములే మూలములు. పరావిద్య ఐన ఆత్మజ్ఞానమును ఉపదేశించుటయే వేదముల పరమ లక్ష్యము !

కర్మాణి చిత్తశుద్ధ్యర్థం ఐకాగ్ర్యార్థ ముపాసనా ।
మోక్షార్థం బ్రహ్మవిజ్ఞానం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 25

చిత్తశుద్ధి కొరకు కర్మలను ఆచరించాలి; చిత్త ఏకాగ్రత కొరకు ఉపాసన చేయాలి; మోక్షం కొరకు బ్రహ్మజ్ఞానమును అనుభవంలోనికి తెచ్చుకోవాలి. అని వేదాంత నిర్దేశనము.

కర్మలు - ప్రయోజనాల దృష్ట్యా - మూడు రకాలు - నిత్యకర్మలు, నైమిత్తిక కర్మలు, కామ్య కర్మలు అని. అందులో నిత్య, నైమిత్తిక కర్మలు రెండూ శాస్త్ర, ఆచార విహిత ములు. కాబట్టి కర్తవ్యతా-బుద్ధితో, ఈశ్వరార్పణ-బుద్ధితో చేస్తే, అవి బంధకాలు కావు; పాపక్షయాన్ని చేస్తూ చిత్త కాలుష్యాన్ని తగ్గించి, చిత్తశుద్ధినే ఫలంగా ప్రసాదిస్తాయి. ఇక మూడవ రకమైన కామ్య కర్మలు - ఫలాపేక్షతో చేయబడేవి కాబట్టి, ఫలానుభవంతోనే నశిస్తాయి; అందువలన చిత్తశుద్ధికి ఉపయోగపడవు; పైగా ఆశించిన ఫలితాలు రాకపోతే దుఃఖాన్ని, ఆశించిన ఫలితాలు వస్తుంటే వ్యసనాన్ని (లంపటత్వాన్ని) ఇస్తాయి;

కాబట్టి అవాంఛనీయాలు. మాలిన్యం అంటుకున్న చిత్త-దర్పణంలో ఏవీ సరిగా కనుపించవు కనుక చిత్తశుద్ధికై ప్రయత్నం చాలా అవసరం. ఉపాసన అనేది మానసిక (అంతరంగ) సాధన. మనస్సు అనేది - పంచ జ్ఞానేంద్రియాలు, పంచ కర్మేంద్రియాల ద్వారా బాహ్య జగత్తులోని అనంత విషయాలమీదకు, ఆంతర జగత్తులో మనస్సులోనే నిక్షిప్తమై ఉన్న అనేకానేక జ్ఞాపకాలమీదకు - నిరంతరం ప్రసరిస్తూనే ఉంటుంది. ఈ చంచలత్వం వల్ల ఎదురుగా ఉండేవే సరిగా కనుపించవు; ఇక మనోబుద్ధులకు కూడ మూలంగా వెనుక ఉండే ఆత్మస్వరూపం అసలే గోచరించదు. అందుకని ఆధ్యాత్మిక సాధనలో మనోనిగ్రహం, చిత్త-ఏకాగ్రత చాలా ముఖ్యం. దానికి సహాయపడేవే ధ్యానాది యోగసాధనలతో కూడిన ఉపాసనలు.

సంచితాగామి కర్మాణి దహ్యన్తే జ్ఞాన-వహ్నినా ।
ప్రారబ్ధానుభవా న్మోక్షః ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 26

సంచిత కర్మలు, ఆగామి కర్మలు అనేవి జ్ఞానాగ్నిచేత నిఃశేషంగా దహించివేయబడతాయి. జ్ఞానులకైనా గాని ప్రారబ్ధ కర్మల ఫలం అనుభవించిన తరువాతే సంపూర్ణ మోక్షం! కర్మలు - ఫలానుభవ కాలాన్నిబట్టి - మూడు రకాలు. సంచిత కర్మలు, ప్రారబ్ధ కర్మలు, ఆగామి కర్మలు అని. ఇప్పటివరకూ చేసిన అన్ని కర్మల-నిధి సంచితకర్మలు. అందులోంచి కొన్ని కర్మలను మాత్రం ఎంచి - ఈ జన్మలో అనుభవం కోసం నిర్దేశించబడినవి - ప్రారబ్ధ కర్మలు. ఇక మిగిలినవన్నీ భవిష్యజ్జన్మలలో అనుభవం కోసం ఉంచబడినవి - ఆగామి కర్మలు. సంచిత, ఆగామి కర్మలు అనేవి ప్రాంగణం (గోడౌన్)లో నిలువచేయబడిన ప్రత్తి (దూది) రాశి వంటివి. కొండంత దూది రాశి కూడ ఒక్క నిప్పురవ్వ చేత దహించబడినట్లుగా, అపార సంచిత, ఆగామి కర్మ రాశి కూడ జ్ఞానాగ్ని కణం చేత క్షణంలో భస్మీపటలమవుతాయి ! ఈ జన్మలో అనుభవించడానికై, ఈ జన్మ ప్రారంభంలోనే నిర్దేశించబడిన ప్రారబ్ధ కర్మలు మాత్రం ధనుస్సు నుంచి వదిలివేయబడిన బాణం వంటివి. మధ్యలోఆపడం సాధ్యం కాదు. అందుకే జ్ఞానులకు కూడ కర్మానుభవం తప్పనట్లుగా కనుపిస్తుంది - జ్ఞానులు అజ్ఞానుల వలె కర్మఫలాలైన సుఖదుఃఖాలకు చలించనప్పటికీ కూడా ! పైగా, జ్ఞానులు కొన్ని కర్మలు క్రొత్తగా చేస్తున్నట్లుగా కనుపిస్తారు. కాని అవి - దేహమాత్ర ధారణ ప్రయోజనకరములుగానూ, స్వార్థరహితంగానూ, లోకసంగ్రహకరములుగానూ ఉంటాయి. కుమ్మరి, కుండను తయారు చేయడమనే ప్రయోజనం నెరవేరాక నిష్క్రమించినాగాని, కుమ్మరిచక్రం కొంతకాలంపాటు తిరుగుతూనే ఉన్నట్లుగా -'కులాల చక్రభ్రమణ న్యాయం'గా, జ్ఞాని యొక్క దేహేంద్రియాలు కూడ పూర్వాభ్యాస బలంచేత దేహపతన పర్యంతము కర్మలు చేస్తున్నట్లుగా గోచరించడానికి కారణం ఇదే !

జ్ఞానప్రాప్తి - అనగా అజ్ఞాన నివృత్తి - కలగడమే జీవన్ముక్త స్థితి ! ఆ తరువాత ప్రారబ్ధాను భవం పూర్తిఅవగానే, దేహపతనం కాగానే - ఎటువంటి కర్మలు, కర్మఫలానుభవాలు, పునర్జ న్మలు లేని విదేహ కైవల్య మోక్ష అఖండానంద స్థితి సిద్ధం !

న పుణ్యకర్మణా వృద్ధిః న హానిః పాపకర్మణా ।
నిత్యమేవాత్మ-నిష్ఠానాం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 27

ఆత్మనిష్ఠ కలిగిన జ్ఞానులకు - ఇహంలో గానీ పరంలో గానీ, పుణ్యకర్మల వలన లాభమూ లేదు; పాపకర్మల వలన నష్టమూ లేదు. అని వేదాంత నిశ్చయము.
'అహం కర్తా; అహం భోక్తా ' అనే అహంకారం, అజ్ఞానం గలవారికే ఈ లాభనష్టాలన్నీ.
'నాహం కర్తా; నాహం భోక్తా ' అనే విజ్ఞానం గలవారికి ' ఆత్మలాభం కంటే గొప్ప లాభం లేదు !' అనే అనుభవం సర్వదా ఉంటుంది ! అని వేదాంత ఉపదేశం .

బుద్ధిపూర్వాబుద్ధిపూర్వ - కృతానాం పాపకర్మణామ్ ।
ప్రాయశ్చిత్త మహో జ్ఞానం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 28

అనుద్దేశపూర్వకంగా గానీ, బుద్ధిపూర్వకంగా గానీ చేయబడిన పాపకర్మములకు కూడ, ఆహా ! జ్ఞానమే గదా ప్రాయశ్చిత్తం ! అని వేదాంత నిశ్చయం !

చేసిన పాపకర్మలకు పశ్చాత్తాపం చెంది, తిరిగి చేయకూడదనే దృఢనిశ్చయం కలిగినవారు కొన్ని ప్రాయశ్చిత్త కర్మల ద్వారా పాపకర్మ ఫలాలనుంచి విముక్తి పొందవచ్చు. కాని సంచిత, ఆగామి కర్మలు ఎంతలేసినవి ఎన్నెన్ని ఉన్నాయో తెలియదు గదా ! పైగా, అన్నిటికీ ప్రాయ శ్చిత్తాలు ఉండవు కూడా !
జ్ఞానం కలగనిదే కర్మలు, కర్మఫలాలు క్రొత్తవి ఆగవు; పాతవి నశించవు.
అందుకే చెప్పారు - జ్ఞానమే సర్వ ప్రాయశ్చిత్తకరమని !

వేదాంత డిణ్డిమః (29 - 41)

దృగ్ దృశ్యౌ తౌ పదార్థౌ ద్వౌ పరస్పర - విలక్షణౌ ।
దృగ్ బ్రహ్మ దృశ్యం మాయా స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 29

జిజ్ఞాసువులు అనుష్ఠించవలసిన సాధనలన్నిటిలోకీ అతి సహజమైనదీ అతి సులభమైనదీ అతి ముఖ్యమైనదీ--దృక్-దృశ్యవివేకం. దృక్కూ, దృశ్యమూ అనే పదార్థాలు రెండూ ఒకదాని కొకటి విలక్షణమైనవి. దృక్ బ్రహ్మ; దృశ్యం మాయ అని వేదాంత నిర్ధారణం !

దృశ్యం అనగా చూడబడేది, అంటే- ఏ ఇంద్రియం ద్వారానైనా గాని తెలియబడేది. దృక్ అనగా తెలుసుకునేది. ఏదో ఒక విషయం తీసుకుని, ' దానిని ఎవరు తెలుసుకుంటున్నారు? ఆ తెలు సుకునే వారిని ఎవరు తెలుసుకుంటున్నారు? ' అని విమర్శ చేసుకుంటూ పోతే - విషయం, ఇంద్రియం, మనస్సు, బుద్ధి వరకు వెళతాము. మరి ఆ బుద్ధిలోని నిశ్చయానిశ్చయాలు ఎవరికి తెలుస్తున్నాయి? అని విచారణ చేస్తే, - నాకే తెలుస్తున్నాయి; నా బుద్ధికి నేనే సాక్షిని. అట్టి నన్ను తెలుసుకునేవారు వేరే ఎవ్వరూ లేరు ! నాకు నేనే సాక్షిని.
ఆ నేనే ' దృక్ ' ; ఆ నేనే ' ఆత్మ ' !

బుద్ధిసాక్షికి పైన ఇంకో సాక్షి ఎవ్వరూ లేరు; ఈ బుద్ధిసాక్షి చూసేవాడే కాని, చూడబడేవాడు కాడు ! చూసేవాడు అవటం వల్ల, ఆత్మ (బుద్ధిసాక్షి) అసలు ఉన్నాడనే సంగతి ప్రత్యక్షంగా స్ఫురి స్తోంది; కాని చూడబడేవాడు కాకపోవడంవల్ల, ఎలాంటివాడు, ఎంతటివాడు అనేది నిర్ధారించ డానికి వీలే లేదు !

పరిమితులు నిర్ధారించడానికి వీలులేని విషయం అనంతం అయి తీరాలి! కాబట్టి ఒక బుద్ధికి సాక్షి అయిన ఆత్మ-చైతన్యం అనంతం అని తేలుతోంది. రెండు అనంతాలు స్వతంత్రంగా ఉండడం సాధ్యం కాదు. కనుక, వేరు వేరు జీవుల బుద్ధులకు కూడ సాక్షి అయిన ఆత్మచైతన్యం (దృక్కు) మాత్ర ఒక్కటే !

దృశ్యాలన్నిటికీ - దేశతః, కాలతః, వస్తుతః - పరిమితులు ఉంటాయి. కాబట్టి ఏ దృశ్యమూ అనం తం కానేరదు. ఒక అనంతంలో ఎన్ని సాంతములైనా(అంతవంతములైనా) ఇముడుతాయి గాని, అనంతం మాత్రం ఇంక దేనిలోనూ ఇమడలేదు. కాబట్టి దృక్ అనేది దృశ్యాలన్నిటిలోనూ సంపూ ర్ణంగా వ్యాపించగలదు; ఇంకా మిగిలి ఉండగలదు. కాని ఎన్ని దృశ్యాలైనాగాని (లేక అన్ని దృశ్యా లూ కలిసినాగాని) దృక్కు అంతటినీ సంపూర్ణంగా వ్యాపించలేవు.

కాబట్టి ఆ దృక్కే (ఆత్మే) బహ్మ! బ్రహ్మ అంటే అన్నిటికంటే గొప్పది, పెద్దది, సర్వజ్యేష్ఠం,సర్వశ్రేష్ఠం, సర్వాధారం అని !

అనంతంగానూ, సర్వవ్యాపిగాను, దృక్ గాను ఉన్న ఏకైక చైతన్యము (ఆత్మ) కు భిన్నంగా, స్వతంత్రంగా దృశ్యం గనుక ఉండేటట్లయితే, దృక్ అనంతం అని చెప్పటానికి వీలు లేదు. కాబట్టి అనంతమైన దృక్ లోనే అంతవంతమైన దృశ్యమైన సమస్త జగత్తు భాసిస్తోంది కాని నిజంగా, వస్తుతః (స్వతంత్రంగా, భిన్న వస్త్వాత్మకంగా) జగత్తు లేదు అని నిశ్చయంగా తేలుతోంది.

అందుకే దృశ్యమైన జగత్తంతా మాయ ! అని వేదాంత (ఉపనిషద్) వినిశ్చయం !

అవిద్యోపాధికో జీవో మాయోపాధిక ఈశ్వరః ।
మాయాఽవిద్యా-గుణాతీతః ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 30

అవిద్య (అజ్ఞానం) ఉపాధిగా, శరీరంగా కలవాడు జీవుడు; మాయ ఉపాధిగా కలవాడు ఈశ్వరుడు. జీవుడు అవిద్యకు వశుడై ఉంటాడు; ఈశ్వరుడు మాయను తన వశంలో (అధీనంలో) ఉంచుకుంటాడు. ఈశ్వరునికి అవిద్య, అజ్ఞానం ఉండవు. ఈశ్వరుడు త్రిగుణాలకు అతీతుడు. అని వేదాంత నిశ్చయము.

సాకారం చ నిరాకారం నిర్గుణం చ గుణాత్మకమ్ ।
తత్త్వం తత్పరమం బ్రహ్మ ఇతి వేదాన్త డిణ్డిమః. ॥ 31

ఆ పరబ్రహ్మ తత్త్వం నిరాకారమూ, సాకారమూ కూడాను; నిర్గుణమూ, సగుణమూ కూడాను ! అని వేదాంత వినిశ్చయం. ఒక అల (తరంగం) పుట్టటానికి ముందు నిస్తరంగమైన జలమే ఉంది; అల ఉపశమించిన తరువాత కూడ నిశ్చలమైన జలమే ఉంటుంది. ఒక శబ్దం పుట్టటానికి ముందు, ఆ శబ్దం లయించిన తరువాత కూడ నిశ్శబ్దమైన ఆకాశమే ఉంటుంది. అంటే తరంగాలన్నీ నిస్తరంగమైన జలమందే పుడుతున్నాయి, ఉంటున్నాయి, అందులోకే లయం చెందుతున్నాయి. అలాగే శబ్దాలన్నీ నిశ్శబ్దమైన ఆకాశంలోంచే పుడుతున్నాయి, అందులోనే ఉంటున్నాయి, అందులోకే లయం చెందుతున్నాయి.

అదే విధంగా సాకారాలు అన్నీ నిరాకారం అయిన పరబ్రహ్మతత్త్వమందే సృష్టి - స్థితి - లయాలు పొందుతున్నాయి;సగుణాలు అన్నీ నిర్గుణం అయిన పరబ్రహ్మతత్త్వమందే సృష్టి - స్థితి - లయాలు పొందుతున్నాయి. ((ప్రాసంగిక వ్యాఖ్య)) : - ఏ అలలో చూసినా అదే జలం; ఏ దేవుని(దేవత)లో చూసినా అదే పరబ్రహ్మ తత్త్వం ! ఈ ఎరుక ఉన్నది కాబట్టే మన మహర్షులు జనుల మానసిక స్థాయీ భేదాలకు తగినట్లుగా వివిధ దేవతా ఆరాధనా (ఉపాసనా, సాధనా) పద్ధతులను మనకు అందించారు ! ఇదే మన భారతీయ సనాతన ధర్మ సంస్కృతులవైశిష్ట్యం !

ఏ సాధన అయినాగానీ తరువాత స్థాయికి కావలసిన యోగ్యతను సంపాదించి పెడుతుంది సాధకునికి ! అన్నీ అందరికీ అవసరం లేదు. ఏది ఎవరికి తగినదో, అవసరమో అంతవరకూ చేస్తే చాలు. ఈ విషయంలోనే సద్గురువు యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉంది. అతి ఆకలితో బాధపడే వారికి (ఆకలి తగ్గటానికి) పనికివచ్చే మందును అగ్నిమాంద్యం (తక్కువ ఆకలి)తో బాధపడే వారు వేసుకుంటామంటే - బాధ, నష్టం ఎవరికి? పనికిరావు; వద్దు అని వారించిన వైద్యునికా? లేక, వద్దన్నా సేవించిన రోగికా?! అదే విధంగా, ఆయా సాధనలు వీరికి పనికి వస్తాయి, లాభకరం; వీరికి పనికిరావు, నష్టకరం అని నిర్దేశించిన మహర్షులు (సద్గురువులు) ఆధ్యాత్మిక వైద్యులు ! ' పొరుగింటి పుల్లకూర రుచి ' అన్న చందాన, ' వారికి చెప్పినవాటిని మనం ఎందుకు చేయకూడదు? వద్దనటానికి వారెవరు? ' అనుకుంటే నష్టం ఎవరికి?!

ధర్మసాంకర్యం చేయటం వల్ల చేసినవారికే నష్టం; మొత్తం సమాజానికే నష్టం. ఈ మధ్య కాలంలో వ్యక్తి స్వేచ్ఛ అపరిమితం అయ్యాక సమాజహితం పట్టించుకునేవారే కరువయ్యారు ! తెలియనివారికి తెలియజెప్పటం వరకే విజ్ఞుల బాధ్యత! ఆపైన దైవానుగ్రహం,(కలి) యుగధర్మం !

ద్విజత్వం విధ్యనుష్ఠానాత్ విప్రత్వం వేదపాఠతః ।
బ్రాహ్మణ్యం బ్రహ్మవిజ్ఞానాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 32

వేద విహితమైన తమతమ విధులను (కర్మలను) ఆచరించటం ద్వారా ద్విజత్వం వస్తుంది. ఆ వేద సాహిత్యాన్ని విధివిధానంగా, సస్వరంగా, గురుముఖతః నేర్చుకోవటం ద్వారా విప్రత్వం లభిస్తుంది. ఇక బ్రహ్మ-విజ్ఞానం వలన బ్రాహ్మణ్యం సిద్ధిస్తుంది. అని వేదాంత నిర్ణయం.
వ్యక్తి యొక్క శారీరక, మానసిక పరిపూర్ణత కొరకు; శాంతియుత సహజీవన పూర్వక సామాజిక అభ్యుదయం కొరకు; ప్రకృతి యొక్క సమతౌల్యం ద్వారా సస్యశ్యామలమైన సుభిక్షమైన జనజీవనం కొరకు, మరియు భావి తరాల యోగక్షేమాల కొరకు; ఆధ్యాత్మిక ప్రగతి కోసం ధర్మార్థకామమోక్షములనే నాలుగు పురుషార్థాల సాధన కొరకున్నూ - యజ్ఞాలతో సహా అనేక రకాల కర్మలను వారివారికి విధించాయి మన వేదాలు ! ఇవి ఆచరిస్తే ' ద్విజత్వం ' వస్తుందన్నారు. ' ద్వి - జ ' అంటే రెండవసారి జన్మించటం. మొదటి జన్మ అందరికీ సమానంగా మాతృగర్భం నుంచి వచ్చేదే. రెండవ జన్మ జ్ఞానపరమైన సంస్కారాల వలన ఏర్పడుతుంది - ఉదా : (అభౌతిక) విద్యాభ్యాసం, ఉపనయనం, ధార్మిక, ఆధ్యాత్మిక జ్ఞానార్జన సాధనలు మొ. వైదిక సంస్కారాలు కలవారిని ' ద్విజులు ' అని చెప్పవచ్చు. అన్ని పదాలకీ (వాటి అర్థం గ్రహించినప్పుడు) - విషయపరిజ్ఞానం కలిగించే శక్తి - ఉంటుంది. అలాగే ఆ పదాలను ఉచ్చరించేటపుడు కలిగే శబ్ద వల్ల ' ధ్వని తరంగ శక్తి ' కూడ ఉత్పన్నమవుతుంది. ఇతర భాషాసాహిత్యం లోని పదాలకు అర్థశక్తి మాత్రమే ప్రధానంగా ఉంటుంది. కాని సంస్కృత, (తద్భవ) భాషాసాహిత్యాలకు మాత్రం అర్థశక్తితో పాటుగా శబ్ద ధ్వని తరంగ శక్తి కూడ అధికంగా ఉంటుంది; అందువల్ల చదివేవారిలోనూ వినేవారిలోనూ కూడా - శాస్త్రీయ సంగీతం వలె - సత్ప్రయోజనకర నాడీ స్పందనలను కలిగించగలదు. ఇక వేదపాఠం విషయానికి వస్తే, అర్థ, ధ్వనిశక్తులతో పాటుగా, ప్రకృతి-దేవతా శక్తుల అనుగ్రహం సంపాదించగల మంత్రశక్తి కూడా అత్యధికంగా ఉంటుంది. ఈ శక్తులన్నీ సమాజహితం (పురోహితం) కొరకు సవ్యంగా, ప్రభావవంతంగా ఉపయోగపడాలంటే, ఆ యా బ్రహ్మచర్యాది నియమ నిష్ఠలతో, ఇతర ఆకర్షణలజోలికి పోకుండా, దీర్ఘకాలంపాటు, వైవిధ్యరహిత కఠోరపరిశ్రమ చేసి, వేదాధ్యయనం పూర్తి చేయాలి. జీవితాంతం అధ్యయనం చేస్తూనే ఉండాలి; లేకపోతే తప్పులు వస్తాయి, మర్చిపోతారు. వేదం నేర్చుకున్న వారికి, జీవిక కోసం ఇంకో విద్యగానీ, నైపుణ్యాలుగానీ నేర్చుకునే అవకాశమే ఉండదు. ఇంత చేస్తే వారికి ' విప్రులు ' అనే బిరుదు వస్తుంది !

సర్వ మానవులకూ బ్రహ్మజ్ఞానం పొందే అవసరం, అధికారం ఉన్నాయి అని వేదహృదయాన్ని ప్రకటిస్తూ, ఆ బ్రహ్మజ్ఞానప్రాప్తిని సుగమం చేస్తూ, వేదవేదాంత సారాన్ని పురాణాల రూపంలో అందించిన వేదవ్యాస మహర్షి ఋణం మానవజాతి తీర్చుకోగలదా! ఆ బ్రహ్మజ్ఞానం కలవారందరికీ ' జ్ఞాన బ్రాహ్మణ్యం ' సిద్ధిస్తుంది - అని శంకరాచార్యులవారి వేదాంత భేరీ ఘోషణం !
కాబట్టి జన్మ చేత బ్రాహ్మణులు కానివారు కూడ బ్రాహ్మణ్యం సాధించుకునేందుకు మార్గం ఉంది. అది - పురాణశ్రవణం ద్వారా సకల వేదశాస్త్ర సారభూత జ్ఞానమును సముపార్జించటమే.

జన్మతః బ్రాహ్మణులైనవారు కూడ - బ్రహ్మజ్ఞానం పొందేవరకు - సంపూర్ణ బ్రాహ్మణ్యం కలవారు కారు !

సర్వాత్మనా స్థితం బ్రహ్మ సర్వం బ్రహ్మాత్మనా స్థితమ్ ।
న కార్యం కారణా ద్భిన్నం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 33

బ్రహ్మ సర్వంగా భాసిస్తోంది; సర్వమూ బ్రహ్మాత్మకంగానే ఉన్నది. ఎప్పుడూ కూడ కార్యం కారణం కంటె భిన్నంగా ఉండదు. అని ఉపనిషద్ (వేదాంత) ఉద్ఘోషణం !

కార్యకారణ విచారణ : మట్టి కార్యం - కుండ, ముంత, మూకుడు మొ. కార్యములు. బంగారం కార్యం - రకరకాల నగలు కార్యాలు. సముద్ర జలం కార్యం - తరంగాలు, తుంపురులు, బుడ గలు, నురుగు, మొ. కార్యాలు. ఈ ఉదాహరణలనుబట్టి తేలేదేమంటే - కారణమనేది ముందు నుంచీ ఉంటుంది (పూర్వసిద్ధం).
కారణం ఏకం; కార్యాలు అనేకం. కారణం నిరాకారం, కార్యాలు వివిధాకారాలు.
ఆ కార్యాలు వివిధ నామ-రూపాలలో కనుపిస్తున్న సమయంలో కూడ, వాటినిండా ఉన్నది కార ణం తప్ప ఇంకేమీ లేదు. కార్యాల ఉత్పత్తికి ముందూ, వాటి లయం తరువాతా కూడా నిలిచి ఉండేది కారణమే ! పై సూత్రాలను అన్వయించి చూస్తే, దృక్ (బ్రహ్మ) అనేది - దృశ్యం (ఈ సర్వ జగత్తు) కు - పూర్వసిద్ధం, ఏకం, నిరాకారం, సర్వవ్యాపి, లయస్థానం. వీటినే వేదాంత పరిభాషలో - బ్రహ్మ (అంటే పరబ్రహ్మం, త్రిమూర్తులలో ఒకరైన చతుర్ముఖ బ్రహ్మ కాదు) ఈ జగత్తుకు అంతటికీ అధిష్ఠానం, అంతర్యామి, సాక్షి - అంటారు.

ఈ కార్యమైన సకల జగత్తుకూ బ్రహ్మయే ఆది (మూల) కారణం ! ఆ బ్రహ్మ స్వతఃసిద్ధం, అనాది; అందుచే బ్రహ్మకు వేరే కారణమే లేదు. అని వేదాంత నిశ్చయం .

సత్తా-స్ఫురణ-సౌఖ్యాని భాసన్తే సర్వవస్తుషు ।
తస్మా ద్బ్రహ్మమయం సర్వం - ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 34

సత్ - చిత్ - ఆనందములు సృష్టిలోని అన్నిటి యందును కనుపిస్తున్నాయి. అందుచే సర్వమూ బ్రహ్మమయమే. అని వేదాంత వినిశ్చయము.

ఒక బంగారపు ముద్దలో బంగారపు ధాతువుయొక్క స్వరూప లక్షణాలు మాత్రమే ఉంటాయి. కాని, అదే బంగారంతో తయారైన నగలలో మాత్రం - బంగారంయొక్క స్వరూప లక్షణాలతోబా టుగా, నామ రూపాలు అదనంగా ఉంటాయి. అదే విధంగా -

కారణమైన బహ్మ (దృక్ , ఆత్మ) యొక్క స్వరూప లక్షణాలు సత్ - చిత్ - ఆనందములు. కార్యమైన జగత్తులో సర్వే సర్వత్రా బాహ్యంగా (ప్రకటంగా) కనబడే నామము, రూపములతో బాటుగా ఆంతరికంగా సచ్చిదానంద లక్షణములు కూడ కనుపిస్తున్నాయి. అందుచే ఈ జగత్తు కు కారణం బ్రహ్మ అనీ, ఈ జగత్తంతా బ్రహ్మమయమనీ గ్రహించవచ్చు !
అవస్థా త్రితయం యస్య క్రీడా-భూమితయా స్థితమ్ ।

తదేవ బ్రహ్మ జానీయాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 35 ॥

జాగ్రత్ - స్వప్న - సుషుప్తులు అనే మూడు అవస్థలూ కూడా ఎవనికి ఆటస్థలంగా ఉంటు న్నాయో, అతడే బ్రహ్మ అని తెలియాలి. అని వేదాంత నిశ్చయము. మానవులందరికీ అనుది నమూ అనుభవంలోనికి వస్తూండేవి మూడే అవస్థలు. అవి జాగ్రదవస్థ, స్వప్నావస్థ, సుషుప్త్య వస్థలు. జాగ్రదవస్థలో - బుద్ధిసాక్షి యైన ఆత్మచైతన్యమే, బుద్ధి - మనస్సు - జ్ఞానేంద్రియాలద్వారా బయటికి ప్రసరిస్తూ, బాహ్య ప్రపంచంలోని శబ్ద-స్పర్శ-రూప-రస-గంధములనే ఐదు విషయాల ను గ్రహిస్తోంది. ' నేను ఆ శబ్దాన్ని విన్నాను; నేనే ఈ రూపాన్ని చూచాను ' అనే వ్యవహారం వల్ల - తెలియబడేవి (వేద్యములు) వేరు వేరుగా భిన్నంగా ఉంటున్నాయి గాని, వాటిని తెలుసుకు నేది (చిత్, సంవిత్, తత్త్వం) మాత్రం ఏకరూపంగా, అభిన్నంగానే ఉన్నది ! స్వప్నావస్థలో - ఇంద్రియాలన్నీ అంతఃకరణంలో (మనోబుద్ధులలో) లీనమై ఉంటాయి. కాబట్టి బుద్ధిసాక్షి యైన ఆత్మచైతన్యమే - బుద్ధి, మనస్సుల ద్వారానే (ఇంద్రియాల ప్రమేయం లేకుండానే) - ఆంతరిక ప్రపంచంలోని శబ్ద, స్పర్శాది విషయములను గ్రహిస్తోంది. స్వప్నంలోని దృశ్యాలు స్థిరం కావు; జాగ్రతలోని దృశ్యాలు సాపేక్షంగా స్థిరములు (దీర్ఘకాలికములు) . కంప్యూటరు పరిభాషలో చెప్పాలంటే - ఎప్పుడు లాగ్ ఇన్ అయినా వర్తించే ఫిక్సెడ్ సెట్టింగ్స్ లాంటిది జాగ్రదవస్థ; ఆ ఒక్క సెషన్ కు మాత్రమే వర్తించే సెట్టింగ్స్ లాంటిది స్వప్నావస్థ ! ' నిన్న అక్కడికి వెళ్ళి వచ్చాక నాకు ఈ కల వచ్చింది ' అనే వ్యవహారం వల్ల, జాగ్రత్సాక్షి ఎవడో, స్వప్నసాక్షి కూడా అతడే అని తేలుతోంది. .. సుషుప్త్యవస్థలో - మనోబుద్ధులు కూడా తమస్సు (అజ్ఞానం, అవిద్య) లోనికి లయమవుతాయి.అందుచే ఏ విషయాలూ తెలియబడవు. నిద్ర నుంచి జాగ్రత లోనికి మేల్కొన్న తరువాత మాత్రం ప్రతివారూ చెప్పేవి రెండే విషయాలు - ' నేను హాయిగా నిద్ర పోయాను; నాకు ఏమీ తెలియలేదు ' అని. ఆ దశలో ఆనందం, అజ్ఞానం రెండూ అనుభవంలోనికి వస్తు న్నాయి. కాబట్టి ఏమీ తెలియకుండా ఉన్న స్థితి అయిన సుషుప్తి అవస్థకు కూడా ఒక సాక్షి ఉన్నాడు ! నిన్నటి జాగ్రత్ , స్వప్నాలకు సాక్షి ఎవడో ఆ తరువాతి సుషుప్తికి, నేటి జాగ్రద్దశకు కూడా అతడే సాక్షి

ఈవిధంగా ఈ మూడు అవస్థలూ నిరంతరాయంగా మారుతున్నప్పటికీ; ఏ మార్పూ లేకుండా, అవస్థాత్రయ ప్రపంచ కల్పనలకు అధిష్ఠానంగానూ అంతర్యామిగానూ సాక్షిగానూ ఉంటూ, అనాదిగా, అనంతంగా, నిశ్చలంగా, నిర్వికారంగా, ఏకరూపంగా, స్వయంప్రకాశ స్వరూపం గానూ సచ్చిదానంద స్వరూపంగానూ వెలుగొందుతూండే చైతన్యం ఒకటి ఉన్నది ! అదే ఆత్మ ! అదే బ్రహ్మ !

యన్నాదౌ యచ్చ నాస్త్యన్తే యన్మధ్యే భాతమ ప్యసత్ ।
అతో మిథ్యా జగత్సర్వం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 36

ఏది సృష్టికి పూర్వం లేదో, ఏది లయానికి తరువాత లేదో, అది స్థితికాలంలో కనుపిస్తున్నప్పటికీ లేనట్టిదే ! ఇందువల్ల సకల జగత్తు మిథ్యయే (అసద్భాసమానమే) ! అని వేదాంత ఘోషణం ! ఏ వస్తువు కైనా నామరూపాలు ఉంటాయి. కుమ్మరివాడు మట్టి నుంచి కుండను తయారు చేసినపుడు ఆ వస్తువుకు ' కుండ ' అనే పేరు, వ్యవహారం వచ్చింది. అంతకు ముందు కుండ లేదు. అది పగిలిపోయిన తరువాతా కుండ లేదు. అప్పుడు దానిని ' కుండ ' అనలేము; ' పెంకు లు 'అంటాము. ' కుండ ' అనేది మొదటా చివరా లేదు కాబట్టి కుండ కనుపిస్తున్న స్థితిలో

కూడా, అది అసత్తే, లేనట్లే. అలాగే ఈ సకల జగత్తు కూడా సృష్టికి పూర్వమూ లేదు, లయానికి తరువాతా లేదు. కాబట్టి మధ్యలోనున్న స్థితి కాలంలో కూడా అది అసద్భాసమానమే, లేకనే ఉన్నట్లు కనుపించేదే ! అందుచే జగత్తు మిథ్యయే.

యదస్త్యాదౌ యదస్త్యన్తే యన్మధ్యే భాతి తత్సతమ్ ।
బ్రహ్మైవైక మిదం సత్యం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 37

ఏది సృష్టికి పూర్వమూ ఉన్నదో, ఏది లయం తరువాతా ఉన్నదో, ఏది మధ్య (స్థితి) కాలం లోనూ భాసిస్తూందో - అది సత్యమైనది. ఏకమైన ఈ బ్రహ్మమే సత్యం. అని వేదాంత భేరి. కుండ తయారవటానికి ముందు ' మట్టి ' ఉంది; కుండ నశించిన తరువాత కూడా ' మట్టి ' యే ఉంది. కుండ కనుపించే స్థితిలో కూడా - ఉన్నది ' మట్టి ' మాత్రమే; మట్టి తప్ప ఇంకేమీ లేదు. మట్టిలోనే కల్పించబడిన ఒకానొక రూపవిశేషం వలన ' కుండ ' అనే నామవిశేషం వ్యవహారం లోకి వచ్చింది. అంతే ! మూడు కాలాల్లో ఉన్నదీ మట్టియే. కాబట్టి మట్టియే సత్యం ! అలాగే ఈ జగత్తు యొక్క సృష్టికి పూర్వమూ బ్రహ్మే ఉన్నది; లయానికి తరువాతా బహ్మే ఉన్నది. కాబట్టి ఈ జగత్తు భాసిస్తున్న సమయంలో కూడా, అక్కడ ఉన్న బ్రహ్మమే జగత్తుగా కనుపి స్తోంది. జగత్తుకు వేరే అస్తిత్వం లేదు. త్రికాలముల యందు కూడా మార్పు లేకుండా ('త్రికాలా బాధ్యంగా') ఉన్నందువల్ల, ఏకైకమైన ఈ బ్రహ్మమే సత్యం.

పురుషార్థ త్రయావిష్టాః పురుషాః పశవో ధ్రువమ్ ।
మోక్షార్థీ పురుషః శ్రేష్ఠః ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 38

' పురుషార్థములు ' అనగా మానవుల చేత కోరబడ దగినవి, సాధించబడ దగినవి. భారతీయు లకు నాలుగు పురుషార్థాలున్నాయి. అవి - ధర్మార్థకామమోక్షములు. మొదటి మూడు పురుషా ర్థములయిన ధర్మం, అర్థం, కామం అనే మూడిటి చేతనే ఆవేశింపబడిన మనోబుద్ధులు గలవా రు నిశ్చయంగా పశువులే ! నాల్గవది అయిన మోక్ష పురుషార్థాన్ని కోరేవారు, సాధన చేసేవారే శ్రేష్ఠులు. అని వేదాంత భేరి. ఏ దేశంలో పుట్టిన వారైనా, ఏ మతంలో ఉన్న వారైనా సరే, పరలో కం ఉన్నదని విశ్వసించని వారికి ఆర్థకామాసక్తులు రెండే ఉంటాయి. సర్వమూలం కామాసక్తి. ఆ కోరికలు తీర్చుకోవటానికి అవసరమైన పరిస్థితులు, వస్తువులు, ధనం సమకూర్చుకోవటమే అర్థ పురుషార్థం. ధనార్జనయే జీవిత లక్ష్యంగా బ్రతికే వారికి అర్థమే ప్రప్రథమ పురుషార్థం; ఆ డబ్బుతో కోరికలు తీర్చుకోవటానికి ప్రయత్నించటమే రెండవది యైన కామ పురుషార్థం. పరలోకం ఉన్నదని విశ్వసించే వారు పునర్జన్మను కూడ విశ్వసిస్తారు; విశ్వసించాలి. సైంటిష్టు న్యూటన్ యొక్క మూడవ సూత్రం ' ప్రతి యాక్షన్ కూ సమానమైన రియాక్షన్ వ్యతిరేక దిశలో ఉండితీరుతుంది !' అనేది కేవలం భౌతికశాస్త్రానికే పరిమితమైన సూత్రం కాదు. సమస్త విశ్వ నిర్వహణ సూత్రమే భౌతిక శాస్త్రంలో కూడా అనువర్తిత మవుతున్న దానిని న్యూటన్ ఆవిష్కరిం చాడు ! భారతీయ సంస్కృతి లోని 'కర్మ సిద్ధాంతం' ప్రకారం ' ప్రతి కర్మకూ ఫలం (ఫలితం) ఉండి తీరుతుంది. ఆ కర్మ ఫలం అనుభవిస్తేనే గాని తీరదు. ఈ జన్మలో అనుభవానికి రాని కర్మ ఫలాలు నశించిపోవు (' రిటెన్ ఆఫ్ ' కావు). పరలోకంలోగాని, ఉత్తర జన్మలలో గాని అనుభవా నికి వచ్చి తీరుతాయి ! ఈ విషయం అర్థం చేసుకున్న వారికి - ఆచరించ దగిన సత్కర్మలు

ఏవి, వదిలివేయ దగిన దుష్కర్మలు ఏవి - అనే ఉపదేశాల సమాహారమే మూడవదియైన ధర్మ పురుషార్థం. మానవ సహజ ప్రవృత్తులను (' బేసిక్ ఇన్‌స్టింక్ట్సు' లను) దృష్టిలోనుంచుకుని, ఉన్నత కక్ష్యలలోని వారు ఆసక్తి చూపేది, ఆచరించేది కాబట్టి ధర్మాన్ని మూడవది అని చెప్పటం జరిగింది.

కాని మన మహర్షులు నాలుగు పురుషార్థాలలో ధర్మానికే అగ్రతాంబూలం ఇచ్చారు. ఎందు కంటే, అర్థకామాలు వ్యసనంగా మారి, వ్యక్తుల పతనానికి హేతువులు కాకుండా చూసేందుకు. వాటి ఆర్జన, వినియోగాల్లో సత్ ప్రమాణాలను ఉపదేశించటం ద్వారా - వ్యక్తికి, సమాజానికి విశ్వానికి శాంతి అభ్యుదయాలు కలిగించేందుకు - ధర్మమే పునాది ! అంతే కాకుండా, మోక్ష పురుషార్థ సాధనకు అవసరమైన యోగ్యతను కలిగించేది కూడా ధర్మమే ! సత్యం, అహింస మొ.. మానవ సామాన్య ధర్మాలను అన్ని మతాలూ చెబుతాయి. కాని సమాజంలో వ్యక్తి నిర్వహిం చవలసిన పాత్రను బట్టి, ఆ వ్యక్తి చేయవలసిన కర్మలను బట్టి, ఆతని గుణాలకు అనుగుణం గాను - విశేష ధర్మాలను కూడా విస్తారంగా చెప్పటం,
వేల సంవత్సరాలుగా అచరణలో పెట్టించటం, జగత్తంతటికీ గురు స్థానం వహించి, ఆధ్యాత్మిక శాంతికి మార్గ-దర్శనం చేస్తూండే స్థాయికి భారత జాతిని తీర్చి దిద్దటం, మన సనాతన ధర్మం యొక్క విశిష్టత !

ధర్మ పురుషార్థాన్ని సంపూర్ణంగా ఆచరించిన వారికి కూడా, పాపక్షయం కలిగినప్పటికీ, పుణ్య బాహుళ్యం వలన, ఆ పుణ్యఫలాలను అనుభవించటం కోసమైనా ఉత్తమ లోక ప్రాప్తి తప్పదు. ఉత్తమ భోగానుభవం వల్ల పుణ్యరాశి తరిగిపోగా, మరల ఈ లోకంలో జన్మించాల్సే వస్తుంది. జన్మ - మృత్యు - జరా - వ్యాధి మొ.. భయాలను, దుఃఖాలను భరించాల్సే వస్తుంది. ముందు వెనుకల దుఃఖం లేని సుఖం ఉండదు ! కాబట్టి సుఖం అల్పం; దుఃఖం అధికం. పైగా ధర్మార్థ కామాలు మూడూ ఆచరణ ప్రధానమైనవి; ప్రవృత్తి-మార్గం లోనివి. విచిత్రమేమంటే - కేవలం సుఖపరంపరనే అనుభవించే వారికి కూడా, శ్రాంతి (శ్రమ, అలసట) కలగటం, విశ్రాంతిని కోరుకోవటం చూస్తూనే ఉంటాం. ప్రవృత్తి మార్గంలో విశ్రాంతి, శాంతి లేవు ! అందుకనే ఆది శంకరులవారు, అర్థకామాలతో పాటుగా ధర్మాన్ని కూడా కలిపి, ఈ మూడు పురుషార్థాల వెంట పడే వారిని ' పశుసమాను ' లని గర్హించటం జరిగింది.

పైన చెప్పిన ధర్మ-అర్థ-కామములనే మూడు కక్ష్యల కన్న పై స్థాయి లోని వారు ఈ విషయాన్ని గహించటం వల్ల, ఇహలోక - పరలోక సుఖానుభవం పట్ల వైరాగ్యం చెంది, దుఃఖసంస్పర్శ లేని శాశ్వత అఖండ ఆనందానుభవం కొరకు, జన్మరాహిత్యం కొరకు, అనగా ఈ పునరావర్తనం (చక్రభ్రమణం) నుండి ముక్తి కొరకు ప్రయత్నిస్తారు. అట్టి వారికి మార్గదర్శనం చేసేదే మోక్ష పురుషార్థ ఉపదేశం ! ఈ మోక్ష పురుషార్థం జ్ఞాన-ప్రధాన మైనది, నివృత్తి-మార్గం లోనిది. కాబట్టి ఆత్యంతిక శాంతి ప్రదాయిని !
అందుకే మోక్షాన్ని తురీయ, చరమ పురుషార్థం అని అంటారు.
ఈ మోక్షస్థితినే కోరి, సాధన చేసే జనులు సర్వశ్రేష్ఠులు అనటంలో సందేహం ఏముంది !

ఘట-కుడ్యాదికం సర్వం మృత్తికా-మాత్రమేవ చ ।
తథా బ్రహ్మ జగత్సర్వం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 39

కుండ, ముంత, మూకుడు, గోడ మొ.. వాటన్నింటిలో కేవలం మట్టి తప్ప ఇంకేమీ లేదు. అలాగే సకల జగత్తు లోనూ కేవలం బహ్మపదార్థం తప్ప ఇంకేమీ లేదు. అని వేదాంత ఘోషణం !

'కార్యం కారణం కంటే భిన్నం కానేరదు ' అని న్యాయం. మృత్తికా-కార్యములైన కుండ మొ..నవి కారణమైన మట్టి కంటే భిన్నంగా లేవు. వాటిలో ఉన్నదంతా మట్టియే. వాటిలోంచి మట్టిని తీసి వేయగలిగితే మిగిలేదేమీ ఉండదు. ఆలాగే సువర్ణ-కార్యములైన ఆభరణాలు ఆన్నీ స్వర్ణమాత్ర ములే ! అలాగే తరంగాలన్నీ కూడా జలమాత్రములే ! అలాగే కార్యములైన దృశ్యాలన్నీ, మూల కారణమైన దృఙ్మాత్రములే ! ఎందుకంటే, దృశ్యాలన్నిటికీ పూర్వాపరములయందు, మధ్యకాల మందు కూడా దృక్కే ఉంటుంది కాబట్టి . అందుచే జగత్తు (దృశ్యం) అనేది బ్రహ్మ (దృక్) కంటే భిన్నంగా లేదు. జగత్తులో ఉన్నదంతా బ్రహ్మపదార్థమే. జగత్తులోంచి బ్రహ్మ పదార్థాన్ని వేరుచేయ గలిగితే మిగిలేదేమీ ఉండదు ! ఈ జగమంతా బ్రహ్మమయం !

షణ్ణిహత్య త్రయం హిత్వా ద్వయం భిత్వా,2ఖిలాతిగమ్ ।
ఏకం బుద్ధ్వా2శ్నుతే మోక్షం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 40

ఆరింటిని, మూడింటిని, రెండింటిని భేదించి (జయించి), అఖిలాన్నీ వ్యాపించి యున్న అతిక్ర మించి ఉన్న ఏకైక తత్త్వాన్ని ఆశ్రయిస్తే, మోక్షం సిద్ధిస్తుంది. అని వేదాంత దర్శనం ! కామక్రోధలోభమోహమదమాత్సర్యాలు అనే ఆరూ కలిపి ' అరిషడ్వర్గం ' అంటారు. ఇవి అంతః శత్రువులు; పతన హేతువులు. అభ్యుదయ నిఃశ్రేయసములు కోరేవారు వీటిని మొదట నియం త్రించాలి. కోపం వచ్చాక దానిని అదుపులో నుంచటానికై ప్రయత్నించటం వలన ఆరోగ్యభంగం తప్పదు. అంతకన్న, చీటికి మాటికి కోపం వచ్చే స్వభావమును మార్చుకునే సాధనే శ్రేష్ఠం. దీనికి శాస్త్ర, గురు వాక్యముల ద్వారా భక్తి, జ్ఞాన సముపార్జనమే మార్గం.

సత్త్వరజస్తమోగుణాలు మూడింటినీ కలిపి ' త్రిగుణాలు ' అంటారు. రజస్సు, తమస్సులు పతనహే తువులు. సత్త్వం అభ్యుదయ హేతువేగాని, మోక్షమార్గానికి అది కూడా ప్రతిబంధకమే. అందుకే గుణాతీత స్థితికై సాధన చేయటం శ్రేష్ఠం. భగవద్గీతలో ' గుణత్రయ విభాగ యోగం ' అధ్యా యంలో దీనిని గురించిన సంపూర్ణ ఉపదేశం ఉంది.

సుఖం - దుఃఖం, మానం - అవమానం, శీతం - ఉష్ణం, హేయం (వర్జించదగినది) - ఉపాదే యం (గ్రహించదగినది), నింద - స్తుతి, మొదలైనవన్నీ ' ద్వంద్వములు ' (జంటలు, రెండేసి ఉండేవి) అంటారు. పగలు - రాత్రిల మధ్య సంధ్యాకాలం ఎట్లా తటస్థంగా, సమతా స్థితిలో ఉంటుందో, అలాగే పై ద్వంద్వములకు మధ్యేమార్గంలో, అవిచలితులుగా ఉండగలగటం ఆధ్యాత్మిక సాధకులకు అత్యావశ్యకం !

ఏకైక తత్త్వం అయిన చైతన్యం యొక్క సచ్చిదానంద-స్వరూపజ్ఞానం పొందే సాధన అంతా జ్ఞానకాండ క్రిందికి వస్తుంది. పైన చెప్పిన జ్ఞాన ప్రతిబంధకాల నివృత్తి కొరకు, స్వరూప జ్ఞాన అనుభవం కొరకు, సద్గురువు యొక్క అనుగ్రహంతో సాధన చేస్తూంటే, కైవల్య మోక్షం సిద్ధి స్తుంది !

భిత్వా షట్, పఞ్చ భిత్వాఽథ భిత్వాఽథ చతుర స్త్రికమ్ ।
ద్వయం హత్వాఽఽశ్రయే దేకం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 41

ఆరింటిని, ఐదింటిని, నాలుగింటిని, మూడింటిని, రెండింటిని దాటి (జయించి), ఏకమునే ఆశ్రయించవలెను. అని వేదాంత భేరి ! అరి-షడ్వర్గం అనే ఆరింటిని జయించాలి.
పంచేంద్రియాలు, పంచకోశాలు, పంచభూతాలు మొ.. ఐదింటిని జయించాలి.
మనో-బుద్ధి-చిత్త-అహంకారాలనే నాలుగింటిని ‘ అంతఃకరణ చతుష్టయం ’ అంటారు.
వీటిని శాస్త్రీయమైన (స్వార్థ-రహితమైన, పర-హిత చింతకమైన) సన్మార్గంలో ప్రవర్తింప జేయాలి. త్రిగుణాలని, జాగ్రత్స్వప్నసుషుప్తులు అనే అవస్థా-త్రయాన్ని, స్థూలసూక్ష్మకారణ శరీరాలు అనే దేహ-త్రయాన్ని, మొ.. వాటిని (మూడింటిని) అధిగమించాలి.
నీది - నాది అనే భేదాన్ని, నేను - నాది అనే భావాన్ని, ఈశ్వరుడు వేరు - జీవుడు వేరు అనే భేద (ద్వైత) బుద్ధినీ, మొ.. వాటిని (రెండింటినీ) వదిలిపెట్టాలి.
‘ ఘటాకాశం - మఠాకాశం - మహాకాశం మూడూ వేరుకాదు; ఒక్కటే ’ అనే అద్వైత భావనతో - జీవచైతన్యం - ఈశ్వరచైతన్యం - బ్రహ్మచైతన్యం మూడూ వేరుకాదు; ఒక్కటే అనే ఏకత్వ జ్ఞానాన్నే ఆశ్రయించాలి. ఆ అద్వైత నిష్ఠనే సాధించాలి ! అని వేదాంత డిండిమ ఘోషణం !

వేదాంత డిణ్డిమః (42 - 49)

దేహో నాహ మహం దేహీ దేహ-సాక్షీతి నిశ్చయాత్ ।
జన్మ-మృత్యు ప్రహీణోऽసౌ ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 42

నేను దేహినే గాని దేహమును కాను. ఎందువల్లననగా, స్థూల సూక్ష్మ కారణ శరీరములనే దేహత్రయమునకు నేను సాక్షిగానున్న విషయం నాకే నిశ్చయంగా స్ఫురిస్తోంది కాబట్టి. ఇట్టి నిశ్చయం గలవాడు జనన - మరణరహితుడే ! - (జన్మ-మృత్యువులు దేహముయొక్క ధర్మములు గనుక) అని వేదాంత నిశ్చయం .

ప్రాణో నాహ మహం దేవః ప్రాణ-సాక్షీతి నిశ్చయాత్ ।
క్షుత్పిపాసోప-శాన్తి స్స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 43

నేను ప్రాణమును గాను; పంచ ప్రాణములకు, వాటి వ్యాపారములకు సాక్షిగా ప్రకాశి స్తున్నాను. ఇట్టి నిశ్చయము గలవానికి, ప్రాణ-ధర్మములైన ఆకలి-దప్పికలు శాంతించు ను. అని వేదాంత నిశ్చయం .

మనో నాహ మహం దేవః మన-స్సాక్షీతి నిశ్చయాత్ ।
శోక-మోహాపహాని స్స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః   ॥   44

నేను మనస్సును, చిత్తమును గాను; మనో-చిత్తములకు, వాటి వృత్తులకు సాక్షిగా ప్రకాశిస్తున్నాను. ఇట్టి నిశ్చయము గలవానికి, మనోధర్మములైన శోక-మోహములు నశించును. అని వేదాంత నిశ్చయం .

బుద్ధి ర్నాహ మహం దేవః బుద్ధి-సాక్షీతి నిశ్చయాత్ ।
సర్వానర్థ-నివృత్తి స్స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 45

నేను బుద్ధిని, అహంకారమును గాను; బుద్ధ్యహంకారములకు, వాటి వృత్తులకు సాక్షిగా ప్రకాశిస్తున్నాను. ఇట్టి నిశ్చయము గలవానికి, సర్వవిధముల అనర్థముల, బంధముల నుంచి విముక్తి. అని వేదాంత నిశ్చయం .

అన్నిటినీ తెలుసుకునే జ్ఞాన, చైతన్య (చిత్) స్వరూపుడనైన నేనే - బుద్ధికీ; బుద్ధి ద్వారా మనస్సుకీ; మనస్సుద్వారా ప్రాణ-దేహాలకూ కూడా సాక్షిగా ఉంటున్నాను.

నాజ్ఞానం స్యా మహం దేవో ఽజ్ఞాన-సాక్షీతి నిశ్చయాత్ ।
సర్వానర్థ-నివృత్తి స్స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 46

నేను అజ్ఞానమును గాను; అజ్ఞానమునకు కూడ సాక్షిగా ప్రకాశిస్తున్నాను. ఇట్టి నిశ్చయము గలవానికి, సర్వవిధముల అనర్థముల, బంధముల నుంచి విముక్తి. అని వేదాంత నిశ్చయం .

అజ్ఞానస్వరూపమైనట్టి, తమోరూపమైనట్టి, బుద్ధి కూడ పనిచేయనట్టి, ఏమీ తెలియని స్థితి అనుకునే నిద్రావస్థలోకూడ, నాకు రెండు విషయాలు తెలుస్తూనే ఉంటున్నాయి ! అవి యేమిటంటే - ఏమీ తెలియలేదనే అజ్ఞానం, హాయిగా ఉంది అనే ఆనందానుభూతి. కాబట్టి, జ్ఞాన దశలైన జాగ్రత్-స్వప్నావస్థలకే కాక, అజ్ఞాన దశయైన సుషుప్త్యవస్థకు కూడ నేను సాక్షినే !

అహం సాక్షీతి యో విద్యాత్ వినిశ్చైవ పునః పునః ।
స ఏవ ముక్తోఽసౌ విద్వాన్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 47

‘ నేను సాక్షిని ’ అనే నిశ్చయాన్ని, ఎవడైతే మాటిమాటికీ తెలుసుకుంటూ (గుర్తు చేసుకుంటూ) ఉంటాడో, అతడే విద్వాంసుడు; అతడే ముక్తుడు ! అని వేదాంత భేరి.

నాహం మాయా న తత్కార్యం న సాక్షీ పరమోఽస్మ్యహమ్ ।
నిస్సంశయజ్ఞానా న్ముక్తిః ఇతి వేదాన్త డిణ్డిమః.   ॥ 48

నేను మాయను గాను; మాయాకార్యమైన (మాయవలన గోచరించే) జీవ-జగత్తులను గాను; వాటికి సాక్షినీ గాను. నేను వీటన్నిటికీ అతీతుడనైన పరమాత్మను ! అనే సంశయరహిత జ్ఞానము వలననే మోక్షము. అని వేదాంత ఘోషణము.

నాహం సర్వ మహం సర్వం మమ సర్వ మితి స్ఫుటమ్ ।
జ్ఞాతే తత్త్వే కుతో దుఃఖం ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 49

ఈ సర్వమూ నేను కాను; నేనే ఈ సర్వస్వమూను; సర్వమూ నాదే ! అని స్పష్టముగా తత్త్వమును ఎరిగినవారికి దుఃఖం ఎక్కడిది ? ! అని వేదాంత నిశ్చయం.

పరస్పర విరుద్ధంగా కనిపించే ఈ విషయం భారతీయ తత్త్వశాస్త్రం (ఉపనిషత్తుల) యొక్క వైశిష్ట్యాన్ని తెలియజేస్తోంది ! ఉదా : సముద్రం తరంగాలు మాత్రమే కాదు; తరంగాలన్నీ సముద్రమే ! దృశ్యాలన్నీ దృక్ యందే కల్పితాలు; కాని దృక్ మాత్రం దృశ్యా

లన్నిటికంటె మించి ఉంటుంది. అలాగే ఈ కనిపించేది మాత్రమే నేను కాను; ఈ సర్వమూ నాలోనే అంతర్భాగం; అయితే ఈ సర్వం నిండా నిండియున్నదీ నేనే. నేను ఈ సర్వానికి మాత్రమే చెందినవాడను కాను; ఈ సర్వమూ నాదే, నాకు చెందినదే ! అనేదే వేదాంత సిద్ధాంతం !

***

వేదాంత డిణ్డిమః (50- 60)

వేదాన్త డిణ్డిమః (50 - 60)

దేహాది పఞ్చ కోశస్థా యా సత్తా ప్రతిభాసతే ।
సా సత్తా22త్మా న సన్దేహః ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 50

దేహము మొదలైన పంచకోశములలో భాసిస్తూన్న ఏ సత్తా (ఉనికి) అయితే ఉన్నదో, ఆ సత్తా ఆత్మయే. సందేహం లేదు. అని వేదాంత నిశ్చయము.

'కోశము' అంటే - ఒర, తిత్తి, సంచీ, కప్పి ఉంచేది (ఆవరణము), మొ.. మనలోనున్న ఆత్మచైత న్యం కూడ - అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములనే - అయిదు(పంచ) కోశములతో కప్పబడి ఉంది. అన్నమయ కోశము - స్థూలదేహాన్నీ, జాగ్రద వస్థనూ సూచిస్తుంది. ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ కోశములు మూడూ - సూక్ష్మ దేహాన్నీ, స్వప్నావస్థనూ సూచిస్తాయి. ఆనందమయ కోశము - కారణదేహాన్నీ, సుషుప్తి అవస్థను సూచిస్తుంది. వీటన్నిటినీ కలిపి ' పిండాండం ' అంటారు.

అసలు ఉన్నది ఆత్మ పదార్థమే . 'ఉండటం', 'ఉనికి' ('సత్', ' సత్తా ') అనే స్వభావం ఆత్మ స్వరూప-లక్షణమే.
ఈ లక్షణమే (ప్రకాశమే), ఆత్మను కప్పియున్న అన్ని కోశాలద్వారా సమస్తంలో(గా)నూ ప్రసరి స్తూండటం వలననే - 'మనస్సు ఉన్నది', 'ప్రాణం ఉన్నది', 'దేహం (ఇట్లా)ఉన్నది' మొదలైన - ' ఉండటం', అనబడే వ్యవహారం అంతా జరుగుతోంది ! కాబట్టి పిండాండం లోని ఈ 'సత్తా' ఆత్మయే !

దేహాది పఞ్చ కోశస్థా యా స్ఫూర్తి రనుభూయతే ।
సా స్ఫూర్తి రాత్మా నైవాన్యత్ ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 51

దేహము మొదలైన పంచకోశములలో ఏ స్ఫూర్తి, స్ఫురణ, (జ్ఞానం, చిత్) అనుభవానికి వస్తూ న్నదో, ఆ స్ఫూర్తియే ఆత్మ. వేరొకటి కాదు. అని వేదాంత నిశ్చయము.

దేహాది పఞ్చ కోశస్థా యా ప్రీతి రనుభూయతే ।
సా ప్రీతి రాత్మా కూటస్థః ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 52

దేహము మొదలైన పంచకోశములలో ఏ ప్రీతి, ప్రియం (సుఖం, ఆనందం) అనుభవానికి వస్తూన్నదో, ఆ ఆనందం - కూటస్థుడు, నిర్వికారుడు, సర్వాధిష్ఠానమూ అయిన - ఆత్మయే. . అని వేదాంత నిశ్చయము.

వ్యోమాది పఞ్చ భూతస్థా యా సత్తా భాసతే నృణామ్ ।
సా సత్తా పరమం బ్రహ్మ ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 53

ఆకాశాది పంచభూతములలో ఏ సత్తా(ఉనికి) నరులకు భాసిస్తూన్నదో, ఆ సత్తా పరబ్రహ్మమే. అని వేదాంత నిశ్చయము.

ఈ సృష్టిలోని సమస్తమూ కూడా - పృథివీ, జలం, తేజస్సు, వాయువు, ఆకాశములనే - పంచ భూతాత్మకం.
ఒక్కో భూతానికి ఒక్కో సహజ గుణం ఉంటుంది. ఆత్మ నిర్గుణం, గుణాతీతం. ఆత్మ నుండి మొద టగా వ్యక్తమైనది అకాశభూతం. ఆకాశం ఏక గుణకం (శబ్ద గుణకం); వాయువుకు శబ్దగుణం తోబాటుగా, తన ప్రత్యేక గుణమైన స్పర్శగుణం కూడా ఉంటుంది. అగ్నికి (తేజస్సుకు) పై రెండు గుణాలతోబాటుగా, తన ప్రత్యేక గుణమైన రూపగుణం కూడా ఉంటుంది. జలం అనే భూతానికి పై మూడుగుణాలతోబాటుగా, తన ప్రత్యేక గుణమైన రసగుణం కూడా ఉంటుంది. పృథ్వీ (భూ) భూతానికి పై నాలుగు గుణాలతోబాటుగా, తన ప్రత్యేక గుణమైన గంధగుణం కూడా ఉంటుంది.

పంచ భూతములయొక్క - శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములనే - ఈ అయిదు గుణములను గ్రహించే శక్తి గలవే మానవులలోనున్న ' శ్రోత్ర, త్వక్, చక్షు, జిహ్వా, ఘ్రాణము' (చెవి, చర్మం, కన్ను, నాలుక, ముక్కు)లనే అయిదు జ్ఞానేంద్రియాలు. భూతాలు (వస్తు-ద్రవ్యాలు) అయిదే; గుణాలూ అయిదే; వాటిని గ్రహించే (అనుభవించే) ఇంద్రియాలూ అయిదే ! పరమాత్ముని జగద్రచనా ప్రణాళిక ఎంత అద్భుతం! పంచభూతాలూ, వాటి పంచ గుణాలూ కలిపి 'బ్రహ్మాండం' అంటారు.

పరబ్రహ్మం(పరమాత్మ) నుంచి ఆకాశాది క్రమంలో పంచభూతాలు వ్యక్తమయ్యాయి. 'ఉండటం', ఉనికి, (సత్, సత్తా) అనే పరబ్రహ్మస్వరూప-లక్షణం పంచభూతాలలోనూ వ్యాప్తిచెంది,'వాయువు ఉన్నది,.. భూమి ఉన్నది' అనే వ్యవహారం అంతా జరుగుతోంది. కాబట్టి, బ్రహ్మాండంలోని ఆ సత్తా పరబ్రహ్మమే !

> వ్యోమాది పఞ్చ భూతస్థా యా చిదేకాऽనుభూయతే ।
> సా చిదేవ పరం బ్రహ్మ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 54

ఆకాశాది పంచభూతములలో ఏ జ్ఞానం అనుభూతమవుతోందో, ఆ జ్ఞానం(చిత్)యే పరబ్రహ్మ! అని వేదాంత నిశ్చయము.

> వ్యోమాది పఞ్చ భూతస్థా యా ప్రీతి రనుభూయతే ।
> సా ప్రీతి రేవ బ్రహ్మ స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 55

ఆకాశాది పంచభూతములలో ఏ ప్రీతి (ఆనందం) అనుభూతమవుతోందో, ఆ ప్రీతి (ఆనందం) యే పరబ్రహ్మ! అని వేదాంత నిశ్చయము.

> దేహాది కోశగా సత్తా యా సా వ్యోమాది భూతగా ।
> మానాభావా న్న తద్భేదః ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 56

దేహాది పంచకోశములలో(పిండాండంలో)నున్న సత్తా యేదో, ఆకాశాది పంచభూతములలో (బ్రహ్మాండంలో)నున్న సత్తా కూడా అదియే. ఆ 'సత్తా' కు మానం, కొలమానం ('ఇట్టిది, ఇంత టిది' అని నిర్ధారణ చేయగలిగేది) ఏదీ ఉండే అవకాశమే లేనందున, ఆ రెండింటి సత్తాలో భేదం ఏమీ లేదు ! అని వేదాంత నిశ్చయము.

దేహాది కోశగా స్ఫూర్తిః యా సా వ్యోమాది భూతగా ।
మానాభావా న్న తద్భేదః ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 57

దేహాది పంచకోశములలో (పిండాండంలో)నున్న స్ఫూర్తి (చిత్) యేదో, ఆకాశాది పంచభూత ములలో (బ్రహ్మాండంలో)నున్న స్ఫూర్తి (చిత్) కూడా అదియే. ఆ స్ఫూర్తి (చిత్) కు మానం, కొలమానం ('ఇట్టిది, ఇంతటిది' అని నిర్ధారణ చేయగలిగేది)ఏదీ ఉండే అవకాశమే లేనందున, ఆ రెండింటి స్ఫూర్తి (చిత్) లో భేదం ఏమీ లేదు ! అని వేదాంత నిశ్చయము.

దేహాది కోశగా ప్రీతిః యా సా వ్యోమాది భూతగా ।
మానాభావా న్న తద్భేదః ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 58

దేహాది పంచకోశము (పిండాండంలో)లలోనున్న ప్రీతి (ఆనందం) యేదో, ఆకాశాది పంచ భూతములలో (బ్రహ్మాండంలో)నున్న ప్రీతి (ఆనందం) కూడా అదియే. ఆ ప్రీతికి (ఆనందము నకు) మానం, కొలమానం ('ఇట్టిది, ఇంతటిది' అని నిర్ధారణ చేయగలిగేది) ఏదీ ఉండే అవకాశమే లేనందున, ఆ రెండింటి ప్రీతి (ఆనందం) లో భేదం ఏమీ లేదు ! అని వేదాంత నిశ్చయము.

సచ్చిదానన్ద రూపత్వాత్ బ్రహ్మైవాత్మా న సంశయః ।
ప్రమాణ-కోటి సంధానాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 59

'ప్రమాణము - కోటి'ల సంధానముద్వారా తెలియునదేమంటే, 'సచ్చిదానందరూపత్వం' బ్రహ్మకూ, ఆత్మకూ సమానంగానే ఉండటంవలన - 'బ్రహ్మయే ఆత్మ !' సందేహం లేదు' అని వేదాంత ఉద్ఘోషణం !

న నామరూపే నియతే సర్వత్ర వ్యభిచారతః ।
అనామరూపం సర్వం స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 60

నామరూపములు నియతముగా ఉండవు; ఎందుకనగా, నామము, రూపము అనేవి ఎల్లెడల మార్పు చెందుతూనే ఉంటాయి. ఒక చోట ఉన్నట్లు ఇంకొక చోట ఉండవు; ఒక కాలంలో ఉన్నట్లు ఇంకొక కాలంలో ఉండవు; ఒక వస్తువుకు ఉన్నట్లు ఇంకొక వస్తువుకు ఉండవు - అనగా, దేశ, కాల, వస్తు భేదాన్ని బట్టి మారిపోతూ ఉంటాయి ! మార్పు చెందేదేదీ సత్యం కానేరదు !

సర్వదేశ,సర్వకాల, సర్వవస్తువులకూ అధిష్ఠానం (ఆధారం) గాను, అంతర్యామిగాను, సాక్షిగాను

ఉండేటటువంటి సర్వస్వరూపమైన ఆత్మ - నామరూపములు లేనిదే (నామరూపములకు అతీతమైనదే) అయి ఉండాలి ! అని వేదాంత భేరి !

***

వేదాంత డిణ్డిమః (61- 70)

వేదాన్త డిణ్డిమః (61 - 70)

న జీవబ్రహ్మణోర్భేదః సత్తా రూపేణ విద్యతే ।
సత్తా భేదే న మానం స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 61

సత్తా - భేదమును కొలుచుటకు మానం (కొలమానం) ఉండే వీలు లేదు గనుక - జీవ, బ్రహ్మలకు సత్తా (ఉనికి) రూపముచే భేదం లేదు. అని వేదాంత నిశ్చయం.

న జీవబ్రహ్మణోర్భేదః స్ఫూర్తి రూపేణ విద్యతే ।
స్ఫూర్తి భేదే న మానం స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 62

స్ఫూర్తి (జ్ఞానం, చిత్) యొక్క భేదమును కొలుచుటకు మానం (కొలమానం) ఉండే వీలు లేదు గనుక - జీవ, బ్రహ్మలకు స్ఫూర్తి (జ్ఞానం, చిత్) రూపముచే భేదం లేదు. అని వేదాంత నిశ్చయం.

న జీవబ్రహ్మణోర్భేదః ప్రియ రూపేణ విద్యతే ।
ప్రియ భేదే న మానం స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 63

ప్రియం (ప్రీతి, ఆనందం) యొక్క భేదమును కొలుచుటకు మానం (కొలమానం) ఉండే వీలు లేదు గనుక. జీవ, బ్రహ్మలకు ప్రియం (ప్రీతి, ఆనందం) రూపముచే భేదం లేదు. అని వేదాంత నిశ్చయం.

న జీవబ్రహ్మణోర్భేదః నామ్నా రూపేణ విద్యతే ।
నామ్నో రూపస్య మిథ్యాత్వాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 64

నామ, రూపములు మిథ్య (అసద్భాసమానములు, లేకనే ఉన్నట్లు కనుపించేవి) గనుక - జీవ, బ్రహ్మలకు నామముచే,రూపముచే భేదం లేదు. అని వేదాంత నిశ్చయం.

న జీవబ్రహ్మణోర్భేదః పిణ్డ - బ్రహ్మాణ్డ భేదతః ।
వ్యష్టే-స్సమష్టే రేకత్వాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 65

పిండాండం, బ్రహ్మాండం అనే తేడా వలన - జీవ, బ్రహ్మలకు భేదం లేదు. ఎందుకనగా, పిండాండం అనేది వ్యష్టి, మరియు బ్రహ్మాండం అనేది సమష్టి కాబట్టి; వ్యష్టి - సమష్టులు ఏకరూపములే కాబట్టి. అని వేదాంత నిశ్చయం.

బ్రహ్మ సత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నాపరః ।
జీవన్ముక్తస్తు తద్విద్వాన్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 66

బ్రహ్మయే సత్యమైనది; జగత్తు మిథ్యయే. జీవుడు బ్రహ్మయే; బ్రహ్మకన్న వేరు కాడు. ఇట్లు ఎరిగిన వాడే జీవన్ముక్తుడు. అని వేదాంత నిశ్చయం.

ప్రతివారికీ, పంచభూతాత్మకమైన జగత్తు స్పష్టంగా గోచరిస్తూనే ఉంటుంది. ఈ జగత్తులోని విషయాలను (పంచ గుణాలను) ' నేను అనుభవిస్తున్నాను ' అనే స్పృహ కూడా ఉంటుంది. ఈ ' నేను ' నే ' జీవుడు' అని వ్యవహరిస్తారు. ఈ జగత్తు, జీవుడు ప్రత్యక్షంగా అనుభవంలోనికి వస్తున్నాయి. కాని వీటికి సృష్టికర్త, నియామకుడు అయిన 'ఈశ్వరుడు' మాత్రం గోచరమవటం లేదు.

భారతీయ ఋషులు తత్త్వశాస్త్రంలో ఈశ్వర, జీవ, జగత్తుల గురించి చాలా లోతుగా విచారణ చేశారు. ఈ మూడూ వేరువేరా? స్వతంత్రములా? ఏదైనా ఒకటి మిగతా రెండిటికీ మూలమా? లేక, మూడింటికీ ఒకటే మూలం ఉన్నదా? ... మొ.

వేదాలకే శిరస్సులైన ఉపనిషత్తులలో (వేదాంతములలో) సిద్ధాంతీకరించిన పరమ సత్యాన్నే ఆదిశంకరాచార్యులవారు ఈ ఒక్క శ్లోకంలో ప్రకటించారు.

' సత్యం' అంటే త్రికాలాబాధ్యము, అనగా - భూత, భవిష్యత్, వర్తమానములనే మూడు కాలము లలోనూ ఎట్టి మార్పూ చెందనిది. నిర్గుణ పరబ్రహ్మమే సత్యమైన వస్తువు. ఆ బ్రహ్మమే సగుణంగా భావించినప్పుడు ' ఈశ్వరుడు ' అని వ్యవహరించబడుతుంది. జగత్తు మిథ్యయే; అనగా లేకనే ఉన్నట్లు భాసించేది. ఇక, జీవుడు జడ పదార్థం (వేద్యం) కాడు; చిద్రూపుడు(జ్ఞాన స్వరూపుడు); సచ్చిదానంద స్వరూపుడు. ఇవన్నీ పరబ్రహ్మం యొక్క లక్షణాలే. అందుకే, ' జీవుడు బ్రహ్మయే; వేరు కాడు ' అనే ఉద్ఘోషణం ! ఈ జ్ఞానం అనుభవంలోనికి రావటమే ' జీవన్ముక్తి ' !

> అనామరూపం సకలం సన్మయం చిన్మయం పరమ్ ।
> కుతో భేదః కుతో బన్ధః ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 67

నామరూపములు లేనిది సకలమూ కూడా - సదాత్మకము, చిదాత్మకము, పరము (అన్నిటికీ అతీతమైనది) ; అట్టి బ్రహ్మమునకు భేదమెక్కడిది? బంధమెక్కడిది? లేనేలేదు, అని వేదాంత నిశ్చయము.

> న తత్త్వా త్కథ్యతే లోకః నామాద్యైర్ వ్యభిచారతః ।
> వటుః కులట ఇత్యాద్యైః ఇతి వేదాన్త డిణ్డిమః   ॥   68

లోకము (జగత్తు) - ఆయా లక్షణముల కనుగుణంగా (వటువు, కులట మొ.) భిన్నభిన్న నామరూపములచే గుర్తించబడుతున్నది. అంతేగాని, తన నిజతత్త్వమైన సచ్చిదానందస్వరూ పముతో వ్యవహరింపబడుట లేదు. అని వేదాంత నిశ్చయము.

> నామ-రూపాత్మకం విశ్వం ఇన్ద్రజాలం విదు ర్బుధాః ।
> అనామత్వా దయుక్తత్వాత్ ఇతి వేదాన్త డిణ్డిమః   ॥ 69 ..

అనామత్వము వలన, అయుక్తత్వము వలన, నామరూపాత్మకమైన ఈ విశ్వమును పండితులు ఇంద్రజాలము వంటిదిగా ఎరుగుదురు. అని వేదాంత నిశ్చయము.

ఇంద్రజాలములో కనిపించే వస్తువులు ఏవీ నిజానికి లేవు; కాని ఉన్నట్లుగా కనిపిస్తాయి ! ఇంద్రజాలికుడు తన శక్తి చేత కలిగించిన మానసిక భ్రమయే దీనికి ఆధారం ! అలాగే పరబ్రహ్మముయొక్క మాయాశక్తి చేత కల్పించబడినదే ఈ జగత్తు !

అభేద దర్శనం మోక్షః సంసారో భేద దర్శనః ।
సర్వ వేదాన్త సిద్ధాన్తః ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 70 ॥

ఈ సంసారం (జగత్తు) భేదములు కనిపించేదిగానే ఉంటుంది. ఈ కనిపిస్తున్న భేదముల లోకూడా, అభేదమును (భిన్నత్వములో ఏకత్వమును) చూడగలగటమే మోక్షం (బంధ విముక్తి)! ఇదియే సర్వ వేదాంతముల సిద్ధాంతము. అని వేదాంత ఉద్ఘోషణము.

వేదాంత డిణ్డిమః (71- 79)

వేదాంత డిణ్డిమః (71 - 79)

న మతాభినివేశిత్వాత్ న భాషా22వేశ మాత్రతః ।
ముక్తి ర్వినా22త్మ విజ్ఞానాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 71

ఆత్మవిజ్ఞానం లేనిదే - మతాభినివేశం ఉన్నాగానీ, భాషావేశం ఉన్నాగానీ, మోక్షం కలగదు.
అని వేదాంత నిశ్చయం.

మతంయొక్క మూల గ్రంథాలు ఏ భాషలోనున్నాయో, ఆ భాషలో పాండిత్యం (శబ్దార్థ-విజ్ఞానం) ఉన్నా సరిపోదు. మతప్రవక్తలయొక్క కర్తవ్యతా-బోధనలను ఆచరించినా సరిపోదు.ఆత్మవిజ్ఞానం (జీవబ్రహ్మైక్యం) తెలియబడే వరకు కృషి కొనసాగ వలసిందే ! లేకపోతే కృతకృత్యత (మోక్షం) లేదు.

న కామ్య ప్రతిషిద్ధాభిః క్రియాభి ర్మోక్షవాసనా ।
ఈశ్వరానుగ్రహా త్సా స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 72

కామ్యకర్మల వల్లగానీ, నిషిద్ధకర్మల వల్లగానీ, మోక్షం సంగతి దేముడెరుగు !, మోక్షవాసనకూడా కలగదు.వేదవిహితమైనట్టి - నిత్యకర్మలు, నైమిత్తిక కర్మల వలన చిత్తశుద్ధి; ఈశ్వర-ఉపాసనవల్ల చిత్త-ఏకాగ్రత - సాధించినవారికి ఈశ్వరానుగ్రహం కలుగుతుంది. ఈశ్వరానుగ్రహం వల్లనే మోక్షేచ్ఛ, మోక్షవాసన కలుగుతాయి ! శాస్త్రోపదేశం, గురుబోధలకు అనుగుణంగా చేసే సాధన వల్లనే మోక్షం సిద్ధిస్తుంది. అని వేదాంత నిశ్చయం.

అవిజ్ఞాతే జన్మ నష్టం విజ్ఞాతే జన్మ సార్థకమ్ ।
జ్ఞాతు రాత్మా న దూరే స్యాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 73

ఆత్మ తెలియబడకపోతే జన్మ వృథా! ఆత్మజ్ఞానం కలిగితేనే జన్మ సార్థకం! జ్ఞాతకు (తెలుసుకునేవా డికి, అనగా బుద్ధికి) ఆత్మ దూరంగా లేదు! బుద్ధి-సాక్షి రూపంలో అతి సన్నిహితంగానే ఉన్నది! అని వేదాంత నిశ్చయం.

దశమస్య పరిజ్ఞానే నాయాసో2స్తి యథా తథా ।
స్వస్య బ్రహ్మాత్మవిజ్ఞానే ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 74

దశముడిని (పదియవ వాడిని) తెలుసుకోగానే, ఆరాటం, ఆయాసం తొలగినట్లుగానే, నిజాత్మ - బ్రహ్మైక్యవిజ్ఞానం కలగగానే, అన్ని అశాంతులూ తొలగిపోతాయి. అని వేదాంత నిశ్చయం. ఒక గురువుగారి పదిమంది శిష్యులు ఒక పనిమీద నదిని దాటి అవతలి ఒడ్డు చేరుకున్నారు. అందరూ క్షేమంగా దాటారా లేదా అని సరిచూచుకోవటానికై, ఒక శిష్యుడు లెక్కపెట్టటం మొదలెట్టాడు.

తన ఎదురుగా ఉన్నవారిని లెక్కపెట్టి, 'తొమ్మిదిమందే దాటారు; పదియవవాడు నదిలో మునిగి పోయాడు' అని దుఃఖించసాగాడు ! మిగిలిన శిష్యులుకూడా ఆదే పద్ధతిలో లెక్కించారు, శోకించారు ! ఆ దారిన వెళుతున్న ఒక సాధువు వారి సమస్య తెలుసుకుని, వారిని అందరినీ వరుసలో నుంచోనమని, తాను లెక్కించాడు. పదిమందీ క్షేమంగా ఉన్నట్లు చూపించాడు ! వారి ప్రయత్నంలోని లోపాన్ని చూపాడు. వారంతా కూడా తమ కంటికి ఎదురుగా ఉన్నవారిని మాత్రమే లెక్కించారు; కాని అందరినీ లెక్కిస్తూన్న తనను లెక్కించడం (గుర్తించడం) మరచి పోయారు ! అందుకే శోకంలో మునిగిపోయారు !

అదేవిధంగా, ఆత్మను వదిలి ఇంకా ఎన్నిటిని తెలుసుకున్నా, శోక-మోహ నివారణ కలగదు !

ఉపేక్ష్యోపాధికాన్ దోషాన్ గృహ్యన్తే విషయా యథా ।
ఉపేక్ష్య దృశ్యం యద్బ్రహ్మ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 75

స్థూల ఉపాధికి సంబంధించిన దోషములను ఉపేక్షించి, విషయములు ఏవిధంగానయితే స్వీకరించ బడుతాయో, అదేవిధంగా, దృశ్యములలోనున్న దోషములను ఉపేక్షించి, బ్రహ్మము గ్రహించబడుతుంది. అని వేదాంత నిశ్చయం.

మామిడిపండులోనున్న - పులుపు రుచి, డాగులు, మచ్చలు, కొద్దిగా చెడిపోయిన భాగములు - వంటి దోషములను విసర్జించి, దానిలోపలి మధురరసాన్ని ఎలా గ్రోలుతామో, అలాగే, ప్రాపంచిక విషయములలోనున్న - దృశ్యత్వము, నామరూపములు, నశ్యత్వము, మొ. - దోషములను వదిలి, ఆ విషయములకుఃబాహ్యాభ్యంతరములలో అంతర్లీనంగా ఉన్న దృక్ (సచ్చిదానంద) స్వరూపమైన బ్రహ్మమును ఆత్మ-భావంతో గ్రహించగల సాధనను చేయవలెను.

సుఖమల్పం బహుక్లేశో విషయగ్రాహిణాం నృణామ్ ।
అనన్తం బ్రహ్మనిష్ఠానాం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 76

విషయసుఖములయందు ఆసక్తి, ప్రవృత్తి గలవారికి కష్టం, ఆయాసం అధికం; సుఖం మాత్రం అల్పం ! బ్రహ్మనిష్ఠులకు అనంతమైన ఆనందమే ఆనందం. అని వేదాంత నిశ్చయం.

అర్థమును (ధనమును, సంపదలను) ఆర్జించటంలో దుఃఖం; వ్యయం (ఖర్చు) చేసేటప్పుడూ దుఃఖమే; ఆర్జించిన వాటిని రక్షించుకోవటం (దాచియుంచటం)లో దుఃఖమే కాక భయం కూడాను; ఆ భయం బయటివారినుంచే కాక, ఆంతరంగికులనుంచీ కూడాను ! కామ సాధన విషయం కూడా అంతే ! ధర్మబద్ధమైన అర్థ, కామ సాధన వల్ల పై దోషాలు తగ్గే మాట నిజమే అయినా, వాటియొక్క అల్ప- పరిమాణత్వం, అల్ప-కాలికత్వములవల్ల, సుఖవియోగ సమయంలో దుఃఖమే కలుగుతుంది గదా !

ఇక జ్ఞానమార్గం విషయానికి వస్తే, బ్రహ్మజిజ్ఞాసువులకు (బ్రహ్మజ్ఞానం కావాలి అని కోరుకునే వారికి) ఉండవలసిన అర్హతలు ' సాధనచతుష్టయం ' - అనగా, నిత్యానిత్య వస్తువివేకం, ఇహ లోక పరలోకఫలభోగములయందు వైరాగ్యం, శమదమాది షట్కం, ముముక్ష (మోక్షేచ్ఛ) ! ఈ నాలుగు సాధనాలూ కలిగి, బంధమోక్షం కోసం, జీవన్ముక్తి కోసం ప్రయత్నించే వారికి

కూడా శాంతి పుష్కలంగా దొరుకుతుంది ! శాంతియే ఆనందం. అట్లాంటప్పుడు, జ్ఞానసిద్ధి కలిగి బ్రహ్మనిష్ఠులైనవారు - అఖండ, అనంత ఆనందస్వరూపులుగా వెలుగొందుతారు అనటంలో ఆశ్చర్య మేముంది?!

ధనైర్వా ధనదైః పుత్ర-దారా22గార సహోదరైః ।
ధ్రువం ప్రాణహరై ర్దుఃఖం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 77

ధనముల వల్లనూ, ధనం (అప్పు) యిచ్చినవారి వల్లనూ, పుత్రులు, భార్య / భర్త, కుటుంబం, గృహం, సహోదరులు మొ. వారి వల్లనూ ప్రాణభయం కూడా పొంచి ఉంటుంది. వీరివల్ల ధనాధికులకు భయ-దుఃఖములే గాని, సుఖ-శాంతులు నిశ్చయంగా ఉండవు. అలాగే వీరి వల్ల - నిర్ధనులకు భయం లేకపోవచ్చేమో గాని, శాంతి మాత్రం ఉండదు ! (వీరు అందరూ ధర్మనిష్ఠులైతే, ఆ పరిస్థితి వేరు !). అని వేదాంత నిశ్చయం.

సుప్తే రుత్థాయ సుప్త్యన్తం బ్రహ్మైక్యం ప్రవిచిన్త్యతామ్ ।
నాతిదూరే నృణాం మృత్యుః ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 78

మనుష్యులకు మృత్యువు దూరంలో లేదు. నిద్ర లేచినది మొదలు నిద్ర పోయే వరకు బ్రహ్మ - ఆత్మల ఐక్యమును ప్రయత్నపూర్వకముగా అనుసంధానము చేయుచుండ వలెను. అని వేదాంత నిశ్చయం.

పఞ్చానామపి కోశానాం మాయా22నర్థయోచితా ।
తత్సాక్షీ బ్రహ్మవిజ్ఞానం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 79 ...

ఆత్మను ఆవరించిన పంచకోశములు మాయాకార్యములే. ఆ మాయకుకూడా సాక్షిగానున్నది బ్రహ్మవిజ్ఞానమే ! అని వేదాంత భేరి !

వేదాంత డిణ్డిమః (80- 93)

వేదాన్త డిణ్డిమః (80 - 93)(సంపూర్ణం):

దశమత్వ పరిజ్ఞానే శావజ్ఞస్య యథా సుఖమ్ ।
తథా జీవస్య సమ్ప్రాప్తిః ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 80 ...

'నేనే దశముడిని (పదియవవాడిని)' అనే జ్ఞానం కలగటంవల్ల - (తనను తాను గుర్తించటం వల్ల), అంతవరకు ఉన్న మోహ-శోకములు తొలగిపోయి, ఏవిధంగానయితే సుఖం కలుగు తోందో, అదే విధంగా, జీవునికి కూడా - తాను కర్త భోక్త కాడనీ, సచ్చిదానంద స్వరూపుడనీ - ' చిదానందరూపః శివో2హం శివో2హమ్ ' - అనే జ్ఞానం కలగటంవల్ల, పరమపదప్రాప్తి నంద గలడు. అని వేదాంత నిశ్చయం.

నవభ్యో2స్తి పరం ప్రత్యక్ నవ వేద పరం పరమ్ ।
తద్విజ్ఞానాత్ భవే త్తుర్యా ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 81 ...

నవాభాసానవజ్ఞత్వాత్ నవోపాధీ న్నవాత్మనా ।
మిథ్యా జ్ఞాత్వా2వశిష్టే తు మౌనం వేదాన్త డిణ్డిమః ॥ 82 ...

('నవ' శబ్దానికి, ఈ శ్లోకములకు గల సముచిత అర్థమునకై పెద్దలు వ్రాసిన, చెప్పిన విషయ ములకై అన్వేషించవలసి ఉన్నది.)

పరమే బ్రహ్మణి స్వస్మిన్ ప్రవిలాప్యాఖిలం జగత్ ।
గాయన్ అద్వైత మాత్మానం ఆస్తే వేదాన్త డిణ్డిమః ॥ 83

పరబ్రహ్మమైన తనయందు సమస్త జగత్తును ప్రవిలాపం (లీనం) చేసి, తాను అద్వయుడనే స్ఫూర్తితో ఉండటమే కృతకృత్యత. అని వేదాంత నిశ్చయం.

ప్రతిలోమానులోమాభ్యాం విశ్వారోపాపవాదయోః ।
చిన్తనే శిష్యతే తత్త్వం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 84

అధ్యారోప, అపవాద ప్రక్రియలతో అనులోమ, ప్రతిలోమ సృష్టులను విచారించగా, మిగిలేది తత్త్వమే ! అని వేదాంత నిశ్చయం.

నిర్గుణ సచ్చిదానంద పరబ్రహ్మము నుండి మాయాశబల బ్రహ్మ, దానినుండి వరుసగా ఆకాశ ము, వాయువు, తేజస్సు (అగ్ని), జలము, పృథ్వీ భూతము, దానినుండి ఓషధులు, వానినుండి అన్నము, అన్నము నుండి జీవుడు (స్త్రీ-పురుషులు) కలిగారు ! పైవాటిలో ప్రతిదీ దాని ముందు దానికి కార్యమూ; దాని తరువాతి దానికి కారణమూ అవుతుంది.
ఉదా: వాయువు అనేది ఆకాశానికి కార్యమూ; తేజస్సుకు కారణమూ అవుతుంది.

ఇది అధ్యారోప ప్రక్రియ ద్వారా కార్య-కారణ పరంపరాగత సృష్టిక్రమ వర్ణనము. ఇక అపవాద ప్రక్రియ ద్వారా మోక్షక్రమం : పైవాటిలో చివరనుంచి ప్రతిదానినీ దానికి కారణభూతమైన వెనుకటి తత్త్వంలో ప్రవిలీనం చేసుకుంటూ వెళ్ళగా వెళ్ళగా చివరకు మిగిలేది పరబ్రహ్మమే !

> నామ-రూపాభిమానః స్యాత్ సంసారః సర్వదేహినామ్ ।
> సచ్చిదానన్దదృష్టిః స్యాత్ ముక్తి ర్వేదాన్త డిణ్డిమః ॥ 85

జగత్తు లోని ప్రతి వస్తువునందునూ, ఐదు అంశాలు ఉంటాయి - (బాహ్యంగా ఉండేవి) నామ, రూపాలు; (ఆంతరికంగా ఉండేవి) సత్, చిత్, ఆనందములు. నామరూపములయందు అభిమానం (అభినివేశం, సత్యత్వ దృష్టి) ఉండటమే సంసారము; ఆయా విషయముల యొక్క నామ రూపములపై దృష్టి పెట్టకుండా, వాటిలోని సచ్చిదానందములనే గ్రహించే సమరస దృష్టి అలవడటమే ముక్తి (మోక్షస్థితి) !

> సచ్చిదానన్ద-సత్యత్వే మిథ్యాత్వే నామరూపయోః ।
> విజ్ఞాతే కిమిదం జ్ఞేయం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 86

నామరూపములయొక్క మిథ్యాత్వాన్ని (అసద్భాసమానత్వాన్ని, లేకనే ఉన్నట్లు కనిపించడాన్ని) ; సచ్చిదానందములయొక్క సత్యత్వాన్ని(త్రికాలాబాధ్యత్వాన్ని, భూత-భవిష్యద్-వర్తమాన కాలాల్లోనూ ఎట్టి మార్పూ లేకుండా ఉండే తత్త్వాన్ని) ఎరిగినవారికి ఇంక తెలియదగినది యేమున్నది?!

> సాలమ్బనం నిరాలమ్బం సర్వాలమ్బావ-లమ్బితమ్ ।
> ఆలమ్బేనాఖిలాలమ్బం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 87

(సంపూర్ణ భావం ఇతరత్రా గ్రహించవలసి యున్నది.) ' సర్వ కారణ కారణం ' అన్నట్లుగానే, ఆత్మ - సకల ఆధార పరంపరకూ మూల-ఆధారం ! అన్ని ఆధారాలకూ తానే ఆధారం; కాని తనకు మాత్రం వేరే యే ఆధారమూ లేదు !

> న కుర్యా న్న విజానీయాత్ సర్వం బ్రహ్మే త్యనుస్మరన్ ।
> యథా సుఖం తథా తిష్ఠేత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 88

బ్రహ్మాత్మజ్ఞానమును పొందిన మహాత్ముడు ఏమీ చేయనక్కర లేదు; యేమీ తెలుసుకోనక్కర లేదు. 'అంతా బ్రహ్మమే ' అని అనుస్మరణ చేసుకుంటూ, తనకు ఎట్లా సుఖమనిపిస్తే అట్లా ఉండవచ్చు !

> స్వకర్మపాశ వశగః ప్రాజ్ఞో2న్యో వా జనో ధ్రువమ్ ।
> ప్రాజ్ఞ స్సుఖం నయే త్కాలం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 89

జ్ఞానికిగాని, అజ్ఞానికిగాని ప్రారబ్ధ కర్మ ఫలములు అనుభవంలోనికి వస్తాయి. అజ్ఞాని వాటివల్ల

సుఖదుఃఖాలకు లోనవుతాడు; జ్ఞాని మాత్రం అన్ని పరిస్థితులలోనూ ఆనందంగానే కాలం గడుపుతాడు !

న విద్వాన్ సంతపే చ్చిత్తం కరణాకరణే ధ్రువమ్ ।
సర్వ మాత్మేతి విజ్ఞానాత్ ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 90

' సర్వమూ ఆత్మయే' అనే విజ్ఞానం ఉండటం వలన, జ్ఞానియైనవాడు ఒక పనిని చేసినందుకు గాని, చేయనందుకుగాని తన మనసులో తాపం చెందనే చెందడు !

నైవాభాసం స్పృశే త్కర్మ మిథ్యోపాధి మపి స్వయమ్ ।
కుతో2ధిష్ఠాన మత్యచ్ఛం ఇతి వేదాన్త డిణ్డిమః ॥ 91

కర్మ, దాని ఫలములు మిథ్యోపాధికుడైన చిదాభాసునకే అంటవు.అతి స్వచ్ఛమూ, అధిష్ఠానమూ, సచ్చిదానంద స్వరూపమూ ఐన ఆత్మకు ఇంకేమి అంటుతాయి !అని వేదాంత నిశ్చయము. ఒక పాత్రలోని జలంలో సూర్యుని ప్రతిబింబం కనిపిస్తోందనుకుందాం. ఆ పాత్ర, దానిలోని నీరు పరిశుద్ధంగా ఉంటే, ప్రతిబింబం కూడా స్వచ్ఛంగా కనిపిస్తుంది. ఒకవేళ పాత్రగానీ, జలంగానీ మలినంగా ఉంటే, ప్రతిబింబం కూడా మలినంగానే కనిపిస్తుంది. విచారణ చేసిచూస్తే, నిజానికి ఆ మాలిన్యం ఆ ప్రతిబింబానికి అంటుకుందా? లేదుగదా ! పాత్ర, జలాలలోంచి ఆ మాలిన్యం తొలగిస్తే, సూర్యబింబం స్వచ్ఛంగానే కనిపిస్తుందిగదా ! మరి ప్రతిబింబాన్నే అంటలేని ఆ ఉపాధి గత మాలిన్యాలు ఆకాశంలోని సూర్యబింబాన్ని ఏం పంకిలపరచగలవు?! అదేవిధంగా, ఉపాధి గత (దేహగత, మనోగత) మాలిన్యాలు నిజానికి చిదాభాసునికే అంటవు; ఇంక సూర్యసదృశం గా స్వయంప్రకాశమైన నిత్యశుద్ధమైన ఆత్మచైతన్యాన్ని ఏ విధంగానూ వికారపరచలేవు !

అహో2స్మాక మలం మోహైః ఆత్మా బ్రహ్మేతి నిర్భయమ్ ।
శ్రుతి-భేరీ-రవో2ద్యాపి శ్రూయతే శ్రుతిరంజనః ॥ 92

ఆహో ! మోహములు ఇక చాలును. మన ఆత్మయే అభయస్వరూపమైన బ్రహ్మము !
అని వేదముల ఢంకా-రవము ఇప్పుడుకూడ కర్ణపేయముగా వినబడుచున్నది !

వేదాన్త-భేరీ ఝుంకారః ప్రతివాది-భయ్కంకరః ।
శ్రూయతాం బ్రాహ్మణైః శ్రీమ-ద్దక్షిణామూర్త్యనుగ్రహాత్ ॥ 93

ద్వైతాది వాదులు (అద్వైతసిద్ధాంత-ప్రతివాదులు) అందరికీ భయమును గొల్పగల వేదాంత-భేరీ ఝుంకారము - శ్రీ దక్షిణామూర్తి అనుగ్రహము వలన - బ్రాహ్మణులచే (బ్రహ్మ-జిజ్ఞాసకు అర్హు లు, అధికారులు ఐన సాధనచతుష్టయ-సంపత్తి గలవారిచే) వినబడెడును గాక !

ఇతి శ్రీ శంకర భగవత్పూజ్యపాద విరచిత వేదాన్త-డిణ్డిమః ।

ఇది శ్రీ ఆది శంకరాచార్యులవారిచే రచింపబడిన ' వేదాంత డిణ్డిమము' అను ప్రకరణ గ్రంథము సంపూర్ణము !

(విన్నపము : సద్గురువులు, బ్రహ్మీభూతులు బ్ర.శ్రీ ముదిగొండ వేంకటరామ శాస్త్రిగారి అనుగ్రహ ముతో ఏ కొంచెమో అబ్బిన అద్వైత వాసనతో - ఈ ప్రకరణ గ్రంథమును వివరించు ప్రయ త్నము చేయుటలో నా ఉద్దేశ్యము ఇదియే :
ఒక పర్వతారోహక బృందములోని సభ్యుడు - తనకన్న ఎత్తులోనున్నవారిని అనుసరిస్తూనే, తన వెనుకనున్న సభ్యులకు (ప్రాథమిక ఆసక్తి గలవారికి) తన అవకాశం మేరకు చేయి అందించ టం వంటిదే ఇదీను. దీనిని చదివిన జిజ్ఞాసువులలో - ఇంకా ఉన్నతస్థాయి సాధనలను చేపట్టేం దుకు - ఏ మాత్రం స్ఫూర్తిని కలిగించగలిగినా, నేను ధన్యుడినే !)

--------భాగవతుల శ్రీనివాస రావు